WWW.ninadam.co.in
తెలుగు దినపత్రిక

# నినాదం

TELANGANA
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, ఫిబ్రవరి 4, 2025 | సంపుటి - 21 | సంచిక 139 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## నేటినుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

- ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 తొలి సెషన్
- మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు మలివిడత
- భారీగా ఏర్పాట్లు చేసిన ఇంటర్ బోర్డు

రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నుంచి ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 22 వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి.

మే 2- నుంచి 5 వరకు

## ఈఏపీ సెట్

2లో..




తెలంగాణ ఈఏపీ సెట్ ఖరారైంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి వెల్లడించింది. ఫిబ్రవరి 22 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.

### కులగణనలో పాల్గొనని వాళ్లు

# వివరాలివ్వొచ్చు

## అన్ని వర్గాలకు ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- తప్పుడు వార్తల వ్యాప్తి చేయడం బలహీన వర్గాలపై దాడే
- వివరాలకు వచ్చిన అధికారులపై కుక్కలను వదిలారు
- బీసీ రిజర్వేషన్లపై ప్రతి పార్టీ తమ వైఖరి స్పష్టంచేయాలి
- ప్రతిపక్షాల అడ్డంకులను ఎదుర్కొంటాం
- బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్,ఫిబ్రవరి 3(నినాదం):

రాష్ట్రంలో 96శాతం సామాజిక, ఆర్థిక, కులగణన సర్వే చేశామని, సర్వేలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు ఫలాలు అందాలనే ఉన్నత లక్ష్యంతోనే కులగణన సర్వే చేశామని చెప్పారు. సర్వేకు వెళ్లిన అధికారులపైకి కుక్కలను వదిలారని, సర్వే సజావుగా సాగనీయకుండా అనేక అడ్డంకులు సృష్టించారని పొన్నం గుర్తు చేశారు.

2



## మఫ్టీలో వచ్చి పరుగులు పెట్టించి..

- మూగజీవాల అక్రమార్కులపై ఏఎస్పీ మెరుపు దాడి
- 11 మందిపై కేసు నమోదు

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి. ఫిబ్రవరి 03(నినాదం):

**మూగజీవాల మాఫియాకు కొమురం భీం ఆసిఫాబాద్ కొత్త ఏఎస్పీ ఖాకీ రుచి చూపించారు. బైక్ పై ఆయన ఆకస్మిక రాకను గ్రహించిన అక్రమార్కులు తమ కాళ్లకు బుద్ధిచెప్పారు. సదరు జీవాలను వదిలి ఎవరికివారు దొరికిన దారిని పట్టుకుని పారిపోయారు.**

**వివరాలిలా ఉన్నాయి..**

జిల్లాలోగల వాంకిడి మండలంలోని సరిహద్దు గ్రామాల్లో సోమవారం పశువుల అక్రమ అడ్డాలపై ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ బైక్ పై మఫ్టీలో వచ్చి విరుచుకుపడ్డారు. వాంకిడి సరిహద్దులోని గోయగాం, చిచ్ పల్లి గ్రామ శివారులో 100కు పైగా పశువులు అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఏఎస్పీ సివిల్ డ్రస్ లో వచ్చి అక్రమ అడ్డాలపై దాడులు చేశారు. అప్పటికే ఆయన వస్తున్నట్లు సమాచారం అందుకున్న అక్రమార్కులు కట్టి పెట్టిన పశువులను సమీపంలోని పంటపొలాల్లోకి వదిలేశారు. సిబ్బంది తో కలిసి ఏఎస్పీ మూడు చోట్ల దాడి చేసి సుమారు 100 పశువులను స్వాధీనం చేసుకున్నారు. గాయపడిన పశువులకు స్థానిక పశువైద్య సిబ్బందితో వైద్యం చేయించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మూగజీవాలను వాహనాల్లో కుక్కి అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

2లో

### మంచినీటి పేరుతో

## కాలుష్యనీటి సరఫరా

- పాడైన పైపులు..కలుషిత నీటితో జనం అవస్థలు
- అనేక రాష్ట్రాల్లో కలుషిత నీటినే సేవిస్తున్న ప్రజలు
- శాశ్వత చర్యలకు పూనుకోని రాష్ట్ర ప్రభుత్వాలు



దేశం మొత్తం మీద పైపుల ద్వారా వచ్చే నీళ్లు ఎందుకు తాగడానికి పనికి రావడం లేదు. కాఉలుష్యం వల్ల అడపాదడపా అనేక ఘటనలు చోటుచేసుకుంటున్నారు. మంచినీటి కాలుష్యం వల్ల ప్రజల ప్రాణాల మీదకు వస్తున్నాయి. అయినా తాత్కాలిక చర్యలే తప్ప శాశ్వత చర్యలకు కేంద్ర, రాష్ట్రాలు ఉపక్రమించడం లేదు. ఇది అన్ని రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్య.

4

### ట్రంప్ చర్యలతో

## నష్టమేమీ లేదు

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భరోసా

సుంకాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొరడా ఝుళిపిస్తున్నారు. ట్రంప్ చర్యలతో వచ్చే నష్టమేమీ లేదని, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భరోసాగా ఉన్నారు. ముందునుంచి హెచ్చరిస్తున్నట్టుగానే.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మెక్సికో, కెనడా, చైనా పైనా సుంకాల కొరడా ఝుళిపించారు.

4

### చైనా డీప్‌సీక్ దూకుడుకు

## చెక్ పెట్టే యత్నం

డీప్ రీసెర్చ్ పేరుతో కొత్త టూల్ ఆవిష్కరణ

కృత్రిమ మేధ రంగంలో పెను సంచలనం సృష్టించిన చైనా 'డీప్‌సీక్'.. దిగ్గజ ఏఐ సంస్థలకు సవాళ్లు విసురుతోంది. ఈనేపథ్యంలోనే అమెరికా టెక్ సంస్థ 'ఓపెన్ ఏఐ' కీలక ప్రకటన చేసింది. 'డీప్ రీసెర్చ్' పేరుతో కొత్త టూల్‌ను ఆవిష్కరించింది. మనిషి చాలా గంటల్లో చేసే పనిని ఈ కొత్త టూల్ పది నిమిషాల్లోనే చేసి పెడుతుందని కంపెనీ వెల్లడించింది.



### తెలంగాణలో కులగణన

## చేసి చూపాం

### దేశ వ్యాప్తంగా చేపట్టాల్సిన అవసరం ఉంది

మోడీ మేకిన్ ఇండియా అట్టర్ ఫ్లాప్

- నిరుద్యోగ సమస్యపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం
- అమెరికా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం అందని మోడీ
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో రాహుల్
- రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కిరణ్ రిజిజు

2



## దేశవ్యాప్తంగా ఒకే టోల్ విధానం

### పరిశీలనలో ఉందన్న మంత్రి నితిన్ గడ్కరీ

ఒకే రకమైన టోల్ విధానం అమల్లోకి తీసుకుని వచ్చే అవకాశం ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహన దారులందరికీ ఒకేరకమైన టోల్ విధానం అమలయ్యేలా 'ఏకరీతి టోల్ విధానం'పై కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు.

2

## రూపాయి మరింత పతనం

### డాలర్‌తో పోలిస్తే 87.29కి చేరిక

ట్రంప్ బెదరింపులతో కరెన్సీల్లో ఒడిదుడుకులు

రూపాయి విలువ మరింత దిగజారింది. రూపాయి డాలర్‌తో పోలిస్తే 87.29కి పతనమైంది. ఈ క్రమంలో అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పలుదేశాలపై సుంకాల విధింపు నిర్ణయాల కారణంగా కీలక పరిణామాలు చోటుచేసు కుంటున్నాయి.




### ఉప ఎన్నికలకు

# సిద్ధం కండి

- సుప్రీం గత తీర్పులే ఇందుకు నిదర్శనం

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు తప్పదు

- పార్టీ నేతలకు ఎక్స్ వేదికగా కెటిఆర్ పిలుపు
- కెటిఆర్ పిటిషన్‌ను 10వతేదీకి వాయిదా వేసిన సుప్రీం



**బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఉప ఎన్నికలకు సిద్దంగా ఉండాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పైనా వేటు పడుతుందన్నారు. అలాగే, ఫిరాయింపు దారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం అసాధ్యమన్నారు.**

2

హైదరాబాద్, (నినాదం):

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యే వ్యవహారంలో కేటీఆర్ వేసిన పిటిషన్ విచారణ సోమవారం నాటికి వాయిదా పడిరది. గతంలో ఇదే వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌లతో కలిపి విచారిస్తామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం వెల్లడించింది.



### డిప్యూటి సిఎం భట్టితో బిసి కమిషన్ సభ్యుల

## భేటీ

హైదరాబాద్, నినాదం:

డిప్యూటీ సిఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో బీసీ కమిషన్ సమావేశం అయ్యింది. ఉమ్మడి జిల్లాల పర్యటనలో పలు కులాల పేరు మార్పు అభ్యంతరాలు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ , బీసీ కమిషన్ సభ్యులు మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్ లో మల్లు భట్టి విక్రమార్క తో భేటీ అయ్యారు.

### నేడు అసెంబ్లీ

## ప్రత్యేక సమావేశం

- ఎస్సీవర్గీకరణ, బిసి రిజర్వేషన్లపై చర్చ
- ఉదయం కేబినేట్ భేటీలో బిసి నివేదికకు ఆమోదం
- అసెంబ్లీకి కెసిఆర్ రావాలన్న మంత్రి పొన్నం

2



ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణపై మంగళవారం జరిగే అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకోసం మంగళవారం అసెంబ్లీ ఒకరోజు సమావేశం కాబోతున్నది. సుప్రీం తీర్పునకు అనుగుణంగా చర్చించి ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

### రాజస్థాన్‌లో మతమార్పిడి

## నిరోధక చట్టం

### నేడు అసెంబ్లీ ముందుకు రానున్న బిల్లు

కఠిన చర్యలకు ఉపక్రమించిన బిజెపి ప్రభుత్వం

2

జయపుర, నినాదం:

బలవంతపు మత మార్పిడులను నిరోధించేందుకు రాజస్థాన్‌లోని భజన్ లాల్ శర్మ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. అందుకోసం బడ్జెట్ సమావేశాల వేదికగా రాజస్థాన్ చట్టవిరుద్ధ మత మార్పిడి నిషేధ బిల్లు 2024 (రాజస్థాన్ ప్రోహిబిషన్ ఆఫ్ అన్ లాఫుల్ కన్వర్షన్ ఆఫ్ రిలిజియన్ బిల్లు 2025)ను మంగళవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టనుంది. ఈ బిల్లుపై అసెంబ్లీలో చర్చించి ఆమోద ముద్ర వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

### ఫుడ్ సెక్యూరిటీకి

## గ్లోబల్ హబ్‌గా భారత్

2



- ఎమ్ఎస్ఎమ్ఈ పాలసీకి గేమ్‌ఛేంజర్‌గా మారుతోంది
- ఏఐ సాంకేతికతలో ముందు వరుసలో ఇండియా
- వికసిత భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్
- మీడియాతో సిఎం చంద్రబాబు వెల్లడి

ఫుడ్ సెక్యూరిటీకి గ్లోబల్ హబ్‌గా భారత్ మారబోతోందని ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ పాలసీకి గేమ్‌ఛేంజర్‌గా భారత్ మారనుందని పేర్కొన్నారు. భారత్ అభివృద్ధిని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏఐ సాంకేతికతలో భారత్ ముందు వరుసలో ఉందన్నారు.

# నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

**హైదరాబాద్, నినాదం:**

ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణపై మంగళవారం జరిగే అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకోసం మంగళవారం అసెంబ్లీ ఒకరోజు సమావేశం కాబోతున్నది. సుప్రీం తీర్పునకు అనుగుణంగా చర్చించి ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రత్యేక సమావేశానికి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విపక్ష నేత కెసిఆర్‌కు సూచించారు. ఆయన వస్తారా లేదా అన్నది అనుమానంగానే ఉంది. ఇకపోతే బిసి కమిషన్ నివేదికను ఉదయం జరిగే కేబినేట్ సమావేశంలో చర్చించి ఆమోదిస్తారు. అనంతరం అసెంబ్లీలో చర్చకు పెడతారని అంటున్నారు. ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీకి, ఏకసభ్య కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ మధ్య కీలక భేటీ కొనసాగింది. ఈ మీటింగ్ లో ఉత్తమ్ కుమార్ తో పాటు కమిటీ వైస్ ఛైర్మన్ దామోదర్ రాజనర్సింహ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాబినెట్ సబ్ కమిటీకి ఎస్సీ వర్గీకరణ నివేదికను ఏక సభ్య కమిషన్ అందజేసింది. ఆగస్టు 1వ తేదీ, 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.అయితే, తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు అధ్యయనం కోసం రాష్ట్ర సర్కార్ 2024 అక్టోబర్ 11న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమించింది. రెండు నెలల్లో అధ్యయనం చేసి తుది నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి ఇవ్వాలని సూచించింది. దీంతో అధ్యయనం పూర్తి చేసిన కమిషన్ ఈరోజు సబ్ కమిటీకి రిపోర్టును అందజేసింది. కేబినెట్ సబ్ కమిటీ తిరిగి మరోసారి సమావేశం అయ్యింది. సచివాలయంలో ఛైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భేటీలో మళ్లీ సమావేశం అయ్యారు. కాగా, మంగళవారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనేది వేచి చూడాల్సిందే. ఈ సమావేశాల్లోనే బిసి రిజర్వేషన్లు, కులగణనపై



సుదీర్ఘ చర్చ

జరుపబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉదయం జరిగే కేబినెట్‌లో ప్రభుత్వం నిర్ణయం ప్రకటిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, కులసర్వేకు సంబంధించి శాసనసభలో తీర్మానం చేసుకొని ప్రత్యేక కమిషన్ వేసుకున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ పక్రియ పూర్తి అయ్యిందన్నారు. అది కార్యరూపం దాల్చడానికి ఈ సమావేశం నిర్వహించామని మంత్రి తెలిపారు. వర్గీకరణపై సబ్ కమిటీ తీసుకున్న ప్రిగేసివ్ యాక్టివిటీస్‌పై చర్చించామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు, కులగణన నివేదికపై చర్చకు పెట్టి ప్రజాస్వామిక విధానం ద్వారా వాటిని ముందుకు తీసుకుపోవాలన్నదే తమ నాయకుడి ఉద్దేశ్యమని మంత్రి పొన్నం తెలిపారు. తమ పార్టీ లక్ష్యం దేశంలోనే ఒక చారిత్రాత్మక మార్పు



## మఫ్టీలో వచ్చి.. పరుగులు పెట్టించి..

కాగా ఈ కేసుతో సంబంధం ఉన్న 11 మందిపై కేసు నమోదు చేసామన్నారు. వాంకిడి మండలం మహాగావుకు చెందిన ఫేక్ సదుల్లా (60), రియాజ్, సాదిక్, షేక్ అజీమ్, సమీర్, షేక్ బకాస్, కలు, షేక్ జావీద్ ఖాన్, ఇమ్రాన్, షాదుల్ ఖాన్, అహ్మద్ ఖాన్ లపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మూగజీవాలను వాహనాల్లో కుక్కి అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# తెలంగాణలో కులగణన చేసి చూపాం

**న్యూఢిల్లీ, నినాదం:**

తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దేశంలో 90 శాతం జనాభా ఉన్న ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలకు హక్కులు దక్కడం లేదంటూ పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తెలంగాణ జనాభాలో 90 శాతం మంది ఓబీసీలు.. దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు ఉన్నారంటూ రాహుల్ గాంధీ వివరించారు. బీజేపీలో కూడా 50 శాతం మంది ఎంపీలు ఓబీసీ వర్గానికి చెందిన వాళ్లేనని, కానీ వాళ్లకు మాట్లాడే అధికారం లేదంటూ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టినప్పుడే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టంచేశారు. దీని కోసం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ప్రసంగంలో కొత్త విషయాలు లేవని.. నిరుద్యోగ సమస్యను నుంచి దేశం బయట పడలేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.



డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆహ్వానం పొందడానికి విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌ని అమెరికాకు పంపాల్సిన అవసరం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఎగతాళి చేస్తూ, ఆర్థిక విధానాలను తీవ్రంగా పరిగణించాల్సి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. 'మేము అమెరికాతో మాట్లాడినప్పుడు, మా ప్రధానమంత్రి ఆహ్వానం కోసం విదేశాంగ మంత్రిని మూడు–నాలుగు సార్లు పంపము ఎందుకంటే మాకు పొడక్షన్ సిస్టమ్ ఉంది, మనం ఈ సాంకేతిక పరిజ్ఞానాలపై పని చేస్తుంటే, అమెరికా అధ్యక్షుడు ఇక్కడికి వచ్చి ప్రధానమంత్రిని ఆహ్వానిస్తారు' అని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. దీనిపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. 'ప్రతిపక్ష నాయకుడు అంత తీవ్రమైన, ఆధారాలు లేని ప్రకటనలు చేయవద్దు. ఇది రెండు దేశాల సంబంధాలకు సంబంధించిన విషయం. ఆయన దగ్గర ఆధారాలు ఉంటే, విదేశాంగ మంత్రి ఏ ప్రయోజనాల కోసం అమెరికా వెళ్లారో చెప్పాలని సవాల్ చేశారు. రాహుల్ గాంధీ చైనా అంశాన్ని లేవనెత్తుతూ.. లడఖ్‌లో చైనా సైన్యం చొరబాటు గురించి ప్రధాని చేసిన వాదనలకి విరుద్ధంగా భారత సైన్యం వాదలు ఉన్నాయనడంపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు మాట్లాడే మాటలకు ఆధారాలు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు.

# రాజస్థాన్‌లో మతమార్పిడి నిరోధక చట్టం

**మొదటిపేజీ తరువాయి**

అయితే గతేడాది అంటే 2024, నవంబర్‌లో ఈ బిల్లు ముసాయిదాను భజన్ లాల్ శర్మ నేతృత్వంలోని కేబినెట్ ఆమోదించింది. మత మార్పిడి చేసుకోవాలని నిర్ణయించుకొన్న వారు.. దాదాపు రెండు నెలల ముందు జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ క్రమంలో తాము మత మార్పిడి చేసుకోవాలని తమ సొంతంగా నిర్ణయం తీసుకున్నామని జిల్లా ఉన్నతాధికారి ముందు ఒప్పుకోవాల్సి ఉంది. ఇందులో ఎవరి బలవంతం కానీ.. ఎవరి ప్రోద్బలం కానీ లేదని తెలిపాలి. అనంతరం మత మార్పిడికి అనుమతి లభిస్తోంది. అయితే రాష్ట్రంలో బలవంతపు మత మార్పిడులు చోటు చేసుకొంటున్నాయంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో వాటిని నిరోధించేందుకు రాజస్థాన్‌లోని బీజేపీ ప్రభుత్వం ఈ తరహా చర్యలకు చేపట్టనుంది. ఓ వేళ షెడ్యూల్ కులాలు, తెగలకు చెందిన వారితోపాటు మహిళలు, మైనర్లను బలవంతంగా మత మార్పిడులకు పాల్పడితే.. రెండు నుంచి 10 ఏళ్ల జైలు శిక్షతోపాటు రూ. 25 వేల వరకు జరిమానా సైతం విధించే విధంగా ఈ బిల్లును రూపొందించారు. ఈ బిల్లు ఆమోదం పొందితే.. బలవంతపు మతమార్పిడులకు అడ్డుపడే అవకాశాలు మెండుగా ఉన్నాయనే ఓ చర్చ అయితే రాష్ట్రంలో జోరందుకుంది. ఇక ఈ మత మార్పిడి నిరోధక బిల్లుపై రాజస్థాన మంత్రి కె.కె.బిష్ణోయ్ మాట్లాడుతూ.. లవ్ జిహాద్‌కు వ్యతిరేకంగా ఈ బిల్లును ప్రవేశపెడుతున్నా మన్నారు. తద్వారా అమాయక బాలికలను ప్రలోభపెట్టడాన్ని ఆపవచ్చని ఆయన పేర్కొన్నారు. గతేడాది రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ.. తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక ప్రకటన చేశారు. రాజస్థాన్ ప్రభుత్వం అక్రమ మతమార్పిడికి అడ్డుకట్ట వేసేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సీఎంవోలో జరిగిన కేబినెట్ భేటీలో ప్రేరేపరించడం లేదా మోసం చేసి మత మార్పిడులు జరిగే ప్రయత్నాలకు ఫుల్ స్టాప్ పెట్టేందుకు అసెంబ్లీలో రాజస్థాన్ చట్టవిరుద్ధ మత మార్పిడి నిషేధ బిల్లు 2024ను ప్రవేశ పెట్టాలని నిర్ణయించామన్నారు. ఒక వ్యక్తి చట్టవిరుద్ధ మత మార్పిడి కోసం వివాహం చేసుకోంటే.. అది చెల్లదని ప్రకటించే హక్కు కుటుంబ కోర్టుకు ఉంటుందని సీఎం వివరించారు.

# డిప్యూటి సిఎం భట్టితో బిసి కమిషన్ సభ్యుల భేటీ

ఇప్పటికే బీసీ కమిషన్ 10 ఉమ్మడి జిల్లాల పర్యటన తరువాత వచ్చిన విజ్ఞప్తుల మేరకు కొన్ని కులాల పేర్లు మార్పులు, అభ్యంతరాలు స్వీకరించిన తరువాత వచ్చిన అన్ని అంశాలను వివరించారు. బిసి కమీషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాలలక్ష్మీ రంగు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో చర్చించడం జరిగింది. వివిధ విజ్ఞప్తులను వాటి పర్యవసానాలను మంత్రితో కూలంకషంగా చర్చించడం జరిగింది. బిసి కమిషన్ కు మరిన్ని అధికారాలు కల్పిస్తూ చట్ట సవరణ చేయాల్సిన విషయమై సవివరంగా చర్చించారు.

# ఫుడ్ సెక్యూరిటీకి గ్లోబల్ హబ్‌గా భారత్



**న్యూఢిల్లీ, నినాదం:**

ఫుడ్ సెక్యూరిటీకి గ్లోబల్ హబ్‌గా భారత్ మారబోతోందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ పాలసీకి గేమ్‌ఛేంజర్‌గా భారత్ మారనుందని పేర్కొన్నారు. భారత్ అభివృద్ధిని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏఐ సాంకేతికతలో భారత్ ముందు వరుసలో ఉందన్నారు. బీజేపీ, ఎన్డీఏకు ఎందుకు ఓట్లు వేయాలో చెప్పడానికి ఢిల్లీ వచ్చానని అన్నారు. ఢిల్లీ చూసిన ప్పుడు అందరిలో ఒక అభిప్రాయం వస్తుందని.. ఢిల్లీలో వాతావరణ కాలుష్యం, రాజకీయం కాలుష్యం ఆరోగ్యానికి హానీకరమన్నారు. ఢిల్లీలో కలుషితమైన నీరు ఉందని.. యమున కలుషితం అయిపోయిందన్నారు. వికసిత భారత్ రియాలిటీ అని చెప్పుకొచ్చారు. వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ ఉందని అన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్ పేరు మారుమోగుతోందని తెలిపారు. భారత్‌లో భారీ పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు వస్తున్నారని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించబోతోందని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఏపీలో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు వ్యాపారవేత్తలుగా రాణిస్తున్నారని తెలిపారు. పవర్, ఇన్సూరెన్స్, మైనింగ్ సహా పలు రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చామని. పలు రంగాల్లో భారీ పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ఏపీలోనే తొలిసారి విద్యుత్ రంగం సంస్కరణలు తీసువచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ బడ్జెట్ సమ్మిళిత అభివృద్ధికి దోహదం చేస్తుందని.. అన్నదాత, యువత, మహిళలు ఈ బడ్జెట్ ద్వారా ఎక్కువ ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. వ్యవసాయ రంగంపై ఇప్పటికే దేశ జనాభా లో 50శాతం కంటే ఎక్కువ ఆధారపడి ఉన్నారన్నారు. దీనిపై ఫోకస్ పెంచడం ద్వారా భారత్ ఫుడ్ సప్లయ్ చైన్‌లో గ్లోబల్ లీడర్ అవుతుందన్నారు. ఈరోజుల్లో వర్క్ ఫ్రమ్ హోం సాధారణం అయిపోయిందని.. ఇంట్లో కూర్చుని మరోవైపు వ్యవసాయం పర్యవేక్షించుకుంటూ ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. ఈ బ్జడెట్ ద్వారా మరింత ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.



# ఉప ఎన్నికలకు సిద్ధం కండి

ఇక, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాలయాపన చేస్తున్నారని సుప్రీంకోర్టులో కేటీఆర్ జనవరి 29న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. అలాగే, ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై కూడా విచారణ కొనసాగుతుంది. ఈ క్రమంలో.. ఈ రెండు పిటిషన్లను కలిపి ఈ నెల 10వ తేదీన విచారిస్తామని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో పార్టీ మారిన వారిపై వేటు పడటం ఖాయమని, ఉప ఎన్నికలకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ పార్టీ మీద గెలిచిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకటరావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్ , అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, డాక్టర్ సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్‌లోకి పార్టీలో చేరారు. వీళ్లపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జతచేసింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను.. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు అనర్హత పిటిషన్‌తో కలిపి విచారిస్తామని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. పాత పిటిషన్‌తో కలిపి కేటీఆర్ పిటిషన్‌పై విచారణ చేస్తామని చెబుతూ తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంలో విచారణ జరుగగా.. సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడాన్ని తప్పుపట్టింది. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో గట్టిగా ప్రశ్నించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేదాకనా అని ప్రశ్నించింది. స్పీకర్‌కు ఎంత సమయం కావాలో మీరే కనుక్కుని చెప్పాలంటూ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఆదేశించింది. ఆపై తదుపరి విచారణను వాయిదా వేసింది.

## నేటినుంచి రాష్ట్రంలో ఇంటర్ ప్రాక్టికల్స్

**హైదరాబాద్, నినాదం:**

రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నుంచి ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 22 వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం మొదటి సారి సీసీ కెమెరాల నిఘాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 208 కేంద్రాలు ఏర్పాటు చేశారు. జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలను ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలోని కమాండ్ కంటోల్ కేంద్రానికి అనుసంధానం చేశారు. కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి ఉన్నతాధికారులు ప్రాక్టికల్ పరీక్షలను పర్యవేక్షించనున్నారు. రాష్ట్రంలో ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రాక్టికల్స్ చేయకుండానే ప్రాక్టికల్ పరీక్షలకు హాజరవు తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గ జూనియర్ కళాశాలల్లో ఎక్కువగా థియరీపైనే దృష్టి సారించి, ప్రాక్టికల్స్‌ను విస్మరించారన్న విమర్శలు ఉన్నాయి. కొన్ని కాలేజీల్లో అవసరమైనా సామాగ్రి లేకపోవడం, మరికొన్నింటిలో నేర్పించే సిబ్బంది లేకపోవడంతో విద్యార్థులు ప్రాక్టికల్స్‌కు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ప్రాక్టికల్స్‌లో ఫుల్ మార్కులు వేయించొచ్చులే అన్న ధీమా ప్రైవేట్ కళాశాలలు నామమాత్రంగానే ప్రయోగాలు నిర్వహించి, తమ విద్యార్థులకు ఫుల్ మార్కులు వేసుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో తొలిసారి రాష్ట్రంలో సిసి కెమెరాల నిఘాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. గతంలో మాదిరిగా ఈసారి కూడా విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షల్లో పూర్తి మార్కులు వస్తాయా..? లేదా..? అనేది చూడాలి. ఇంటర్ సైన్స్ గ్రూప్‌లకు చెందిన విద్యార్థుల ప్రాక్టికల్ మార్కులు కీలకం. ఇంటర్ ప్రాక్టికల్స్‌లో ఎంపిసి వారికి 60 మార్కులు, బైపిసి వారికి 120 మార్కులు ఉన్నాయి. అయితే విద్యార్థులు వందకు వంద మార్కులు వస్తే తప్ప సంతృప్తి చెందడం లేదు. ఈ నేపథ్యంలో విద్యార్థులు వందకు వంద మార్కులు రావడంలో ప్రాక్టికల్ మార్కులు కీలకంగా మారనున్నాయి.

## మే 2 నుంచి 5 వరకు తెలంగాణ ఈఏపీ సెట్

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ ఈఏపీ సెట్ ఖరారైంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి వెల్లడిరచింది. ఫిబ్రవరి 22 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి తెలిపింది. ఈఏపీ సెట్ పరీక్షలు జేఎన్‌టీయూ నిర్వహించ నుంది. తెలంగాణ పీజీ ఈసెట్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. మార్చి 12న నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. మార్చి 17 నుంచి 19 వరకు దరఖాస్తులు చేసుకొనేందుకు అవకాశం కల్పించారు. జూన్ 16 నుంచి 19 వరకు పరీక్షలు జరగనున్నాయి.

## కులగణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలివ్వొచ్చు

అప్పుడు సర్వేల్లో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇచ్చేందుకు అవకాశం ఇస్తున్నట్టు మంత్రి చెప్పారు. కులగణన సర్వేపై తప్పుడు వార్తలను వ్యాపింపజేయడం అంటే అది బలహీనవర్గాలపై దాడే అవుతుందని చెప్పారు. ప్రతిపక్షాల అడ్డంకులను ఎదుర్కొంటామని మంత్రి చెప్పారు. దీర్ఘకాలంగా పెండిరగ్ లో ఉన్న కులగణన సమస్యను పరిష్కరించామని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ప్రతి రాజకీయ పార్టీ స్టాండ్ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. సమగ్ర కులగణన సర్వే చేపట్టిన కేసీఆర్.. ఇప్పటి వరకు ఆ వివరాలను బయటపెట్టలేదని పొన్నం ప్రభాకర్ గుర్తుచేశార. పదేండ్ల పాటు సమాచారాన్ని దాచిన ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబంలో కవిత మాత్రమే వివరాలు ఇచ్చారని చెప్పారు. మిగతా ఎవరూ తమ వివరాలను సర్వే అధికారులకు వెల్లడిరచలేదని చెప్పారు.

## దేశవ్యాప్తంగా ఒకే టోల్ విధానం

న్యూఢిల్లీ, నినాదం:

ఒకే రకమైన టోల్ విధానం అమల్లోకి తసీఉకుని వచ్చే అవకాశం ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహన దారులందరికీ ఒకేరకమైన టోల్ విధానం అమలయ్యేలా 'ఏకరీతి టోల్ విధానం'పై కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఇది చెక్ పెట్టనుందని తెలిపారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడిరచారు. రోడ్లు ఆశించిన స్థాయిలో లేకపోవడం, అధిక టోల్ ఛార్జీలు విధిస్తుండడంపై వాహనదారుల్లో అసంతృప్తి గురించి ప్రస్తావించిన సందర్భంలో ఏకరీతిన టోల్ విధానం గురించి గడ్కరీ మాట్లాడారు. అయితే, దీనికి సంబంధించిన అదనపు వివరాలేవీ పంచుకోలేదు. ప్రస్తుతం మన రోడ్లు అమెరికా రహదారులతో సమానంగా ఉన్నాయని పేర్కొన్నారు. తొలుత గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ ఆధారంగా పనిచేసే టోల్ విధానాన్ని అమలుచేస్తామని చెప్పారు. సోషల్‌మీడియాలో రోడ్లపై వచ్చే ఫిర్యాదులను తీవ్రంగా పరిగణిస్తామని, సంబంధిత కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని గడ్కరీ హెచ్చరించారు. ప్రస్తుతం జాతీయ రహదారులపై 60 శాతం ట్రాఫిక్‌కు కార్లే కారణమని పేర్కొన్నారు. కానీ, వాటిద్వారా వస్తున్న ఆదాయం 20–26 శాతం మాత్రమే ఉంటోందని చెప్పారు. దీనికితోడు గత పదేళ్లలో కొత్తగా టోల్ ప్లాజాలు పెరగడంతో పాటు, ఛార్జీలు పెరగడం కూడా ప్రజల్లో అసంతృప్తికి కారణమని వివరించారు. 2023–24లో టోల్ రూపంలో రూ.64,809.86 కోట్లు వసూలైందని కేంద్రమంత్రి తెలిపారు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఈ మొత్తం 35 శాతం మేర పెరిగిందని చెప్పారు. 2020–21లో సగటున రోజుకు 37 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరిగిందని చెప్పారు. ఈ ఏడాది ఈ రికార్డును అధిగమిస్తామని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 7 వేల కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరిగిందని చెప్పారు.

## రూపాయి మరింత పతనం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి3(నినాదం):**

రూపాయి విలువ మరింత దిగజారింది. రూపాయి డాలర్‌తో పోలిస్తే 87.29కి పతనమైంది. ఈ క్రమంలో అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పలుదేశాలపై సుంకాల విధింపు నిర్ణయాల కారణంగా కీలక పరిణామాలు చోటుచేసు కుంటున్నాయి. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం ఆందోళనలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో ట్రంప్ అధిక సుంకాల విధింపులు, అమెరికా డాలర్‌కు ఉన్న అధిక డిమాండ్ వల్ల ఇది జరిగిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ సుంకాల బెదిరింపులు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల కరెన్సీలను ప్రభావితం చేశాయి. దీంతో డాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రూపాయి మరింత పతనమైంది. ముఖ్యంగా చమురు దిగుమతులు, డాలర్ క్రయవిక్రయాల నేపథ్యంలో అమెరికా డాలర్ సూచిక వృద్ధి చెందడం వల్ల భారత రూపాయి మరింత బలహీనంగా మారింది. రూపాయి విలువ 87.29 వద్ద ప్రారంభమైంది. ఇది శుక్రవారం ముగింపుతో పోలిస్తే 67 పైసలు తగ్గింది. ఇక డాలర్ విషయానికి వస్తే ఇండెక్స్ 109.77 వద్ద ట్రేడవుతోంది, ఇది గతంతో పోలిస్తే 1.30 శాతం పెరిగింది. ఈ పరిణామాలు యూరో, యెన్, ఇతర ఆసియా కరెన్సీలపై కూడా ప్రభావం చూపించాయి. యూరో 1.0224, జపాన్ యెన్ 155.54కి పడిపోయాయి. ఈ సమయంలో బ్రెంట్ క్రూడ్ చమురు ధరలు 0.71 శాతం పెరిగి 76.21కి చేరుకున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా చమురు మార్కెట్‌లో మరిన్ని మార్పులను సూచిస్తుంది. దీంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా, మెక్సికో, చైనాపై సుంకాలు విధించి, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాల్లో ఉద్రిక్తతను సృష్టించారని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో తమపై విధించిన సుంకాలకు ప్రతీకారంగా సమాధానమిచ్చే ప్రయత్నాలు చేశాయి.



## యమునా కాలుష్యం నివారణపై కానరాని చిత్తశుద్ధి!

ఢిల్లీ ఎన్నికల పుణ్యమా అని..యమునా కాలుష్యంపై మరోమారు పతాక శీర్షికలో వార్తలు చెలరేగాయి. ఈ విషయంలో ఇంతకాలం అటు ఢిల్లీ ప్రభుత్వం కానీ, ఇటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కానీ పట్టించు కోవడం లేదు. గంగా కాలుష్యం గురించి పదేళ్లుగా వల్లెవేస్తున్న మోడీ దానిని పునరుజ్జీవింపచేసే ప్రయత్నాలు పెద్దగా చేయడం లేదు. యమునా కాలుష్యానికి కారణం ఈ రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యం తప్ప మరోటి కాదు. కాలుష్యాన్ని తొలగించే ప్రయత్నాలు చేస్తామని ఇరు పార్టీలు ఎక్కడా ప్రకటించలేదు. ప్రజలపై చిత్తశుద్ధి లేదనడానికి వీరి ప్రచార తీరే నిదర్శనం. ప్రధానంగా బిజెపి గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉంది. ఆప్ కూడా పదేళ్లుగా ఢిల్లీలో అధికారంలో ఉంది. అయినా ఈ సమస్యను పదేళ్లలో గుర్తించి చర్యలకు ఉపక్రమించలేదు. ఎక్కడా వీరికి చిత్తశుద్ధి కానరాలేదు. నీటి కాలులష్యాన్ని రాజకీయ కోణంలో చూపించి, లబ్ది పొందాలన్న దుగ్ధ రెండు పార్టీలది. వీరికి చిత్తశుద్ధి లేదని చెప్పడానికి ఇంతకన్నా పెద్ద ఉదాహరణ అక్కర్లేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఈ క్రమంలో బిజెపిని దెబ్బతీసే ప్రయత్నంలో భాగంగా యమునా కాలుష్యంపై దుమారం రేపారు. అయితే దీనిపై చర్యలు తీసుకోవాల్సిన బిజెపి సహజంగానే ఎదురుదాడికి దిగింది. కేజ్రీవాల్ తీరును తప్పు పట్టింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పాగా వేసే ప్రయత్నంలో ఉన్న బిజెపి ఆప్ ను దెబ్బతీసేందుకు చేయని ప్రయత్నం లేదు. ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి పార్టీ మారేలా చేస్తున్నారు. అలాగే యమున విషయంలో కూడా సానుకూలంగా స్పందించి కాలుష్యరహిత యమునను చేద్దామన్న సంకల్పం ప్రకటించలేదు. ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి ఆమ్ఆద్మీ పార్టీ, బిజెపి, కాంగ్రెస్ పోటీపడుతున్నాయి. ముఖ్యంగా ఆమ్ఆద్మీ పార్టీకి ఈసారి గెలిచే అవకాశం లేకుండా బిజెపి సర్వశక్తులూ ఒడ్డుతోంది.ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, జెపి నడ్డాలు ప్రచారంలో దూకుడు పెంచారు. కేజ్రీవాల్‌పై విమర్శలు గుప్పించడంలో భాగంగా యమునా కాలుష్యంపై ఎదురుదాడికి తెగించారు. అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈసారి తమదే విజయమని ఢంకా బజాయిస్తున్నారు. మరోవైపు కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డా, యపి సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నారు.ఈ తరుణంలో యమునా నదిపై రగడ ఆమ్ఆద్మీ, బిజెపి పార్టీల మధ్య వ్యవహారం రచ్చగా మారింది. యమునానది కాలుష్యం కావడానికి హర్యానా ప్రభుత్వమే కారణమని కేజ్రీవాల్ ఆరోపించడం రాజకీయ దుమారం రేపింది. యమునను విషతుల్యం చేశారని ఆరోపించారు. తాను బతికి ఉన్నంతవరకు యమునా నది నీటిని ఢిల్లీ ప్రజలు తాగకుండా చేస్తానని కూడా కేజ్రీవాల్ ప్రకటించారు. ప్రధాని తాగే నీటిలో ఎవరైనా విషం కలుపుతారా అంటూ కేజ్రీవాల్ తీరుపై ప్రధాని మోడీ మండిపడ్డారు. మొత్తంగా ఇదో ఎన్నికల ప్రచారాశంగా మారింది. అంతేగానీ యమునా కాలుష్య నివారణకు సవాళ్లుగా మారివుంటే బాగుండేది. కానీ అలా చేసే దమ్ము,ధైర్యం వీరికి లేదు. అయితే యమున కాలుష్యంపై వచ్చి లేదా చేసిన ఆరోపణలపై మాత్రం హర్యానా ప్రభుత్వంతోపాటు కేంద్రఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఇది రెండు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడమవుతుందని, ఢిల్లీ జల్‌బోర్డు ఉద్యోగులు విషాన్ని ఎలా గుర్తిస్తున్నారో చెప్పాలని ఎన్నికల కమిషనర్ కోరారు. ఈ మేరకు కేజ్రీవాల్‌కు నోటీసులు పంపారు. యమునా నదిలో అమోనియా కలియడంవల్ల విషపూరితం కాకుండా నివారించ వలసిన బాధ్యత ఢిల్లీ ఆప్ ప్రభుత్వానిదేనని ఎన్నికల కమిషనర్ గుర్తుచేశారు. మరోవైపు హర్యానా సిఎం నయాబ్‌సింగ్ సైనీ యమునా నదిని తాగడం వైరల్ అయింది. ఆయన నీటిని తాగినట్టు నటించారే తప్ప అసలు తాగలేదని, నోట్లోని నీటిని వెంటనే ఉమ్మేశారని కేజ్రీవాల్ ఆరోపించారు. హర్యానా సిఎం నయాబ్ సింగ్ సైనీ యమునా నీటిని తాగి ఊసేసిన వీడియో క్లిప్‌ను కేజ్రీవాల్ పోస్టు చేశారు. అమోనియో కాలుష్యం కారణంగా యమునా నీరు ఢిల్లీ ప్రజలకు ప్రాణాంతకంగా మారిందన్న తనపై కేసు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని కేజ్రీవాల్ ధ్వజమెత్తారు. మొత్తంగా యమునానది కాలుష్య కాసారాంగా మారిందన్నది నిజం. అది తాగడానికి పనికి రానంతంగా తయారయ్యిందన్నది కూడా నిజం, ఈ విషయంలో ఇరు ప్రభుత్వాలు చేతగానితనాన్ని బయటపెట్టుకున్నాయి. ఏ పార్టీ అయినా, ప్రభుత్వమైనా, ప్రజల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేయాలి. సమస్య ఉత్పన్నం అయితే స్పందించి, పరిష్కార మార్గం చూపాలి. కానీ అలా జరగడం లేదన్నదే బాధ. తాగునీటి సమస్యను పరస్పరం భూతద్దంలో చూపించి ఓట్లవేట సాగించడం దుష్ట రాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. ఇప్పుడు ఢిల్లీలో జరుగుతున్న యమునా నది రగడ కూడా అంతే. ఎన్నికలు వచ్చేవరకు యమునా నది సమస్య ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టలేదు. సమస్య ఉందని తెలిసి కూడా పట్టించుకోలేదు. వాస్తవానికి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కేజ్రీవాల్ యమునా నదిని ప్రక్షాళనం చేస్తామని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఆ తరువాత ఈ సమస్యను విస్మరించారు. ఢిల్లీ ఒక్కటే కాదు...ప్రధాన నదులు కాలుష్యకాసారాలుగా మారాయి. అయినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఈ సమస్యలపై చిత్తశుద్ధి లేని ఈ పార్టీలకు గట్టిగా బద్ధి చెప్పాల్సి ఉంది. నదుల కాలుష్యానికి తీసుకుంటున్నచర్యలను కేంద్రం వివరించాలి. ఏ మేరకు ఎలాంటి ప్రయత్నాలు చేశారో చెప్పాలి. ఎంతకాలంలో నదుల కాలుష్యాన్ని అరికట్టగలరో ప్రజలకు హామీ ఇవ్వాలి. అప్పుడే ప్రజలు నమ్మతారు.

# మంచినీటి పేరుతో కాలుష్యనీటి సరఫరా

**పాడైన పైపులు..కలుషిత నీటితో జనం అవస్థలు**

**అనేక రాష్ట్రాల్లో కలుషిత నీటినే సేవిస్తున్న ప్రజలు**

**శాశ్వత చర్యలకు పూనుకోని రాష్ట్ర ప్రభుత్వాలు**

**దేశం మొత్తం మీద పైపుల ద్వారా వచ్చే నీళ్లు ఎందుకు తాగడానికి పనికి రావడం లేదు. కాఉలుష్యం వల్ల అడపాదడపా అనేక ఘటనలు చోటుచేసుకుంటున్నారు. మంచినీటి కాలుష్యం వల్ల ప్రజల ప్రాణాల మీదకు వస్తున్నాయి. అయినా తాత్కాలిక చర్యలే తప్ప శాశ్వత చర్యలకు కేంద్ర, రాష్ట్రాల్రు ఉపక్రమించడం లేదు. ఇది అన్ని రాష్ట్రాల్రు ఎదుర్కొంటున్న సమస్య.**

ఎన్ఎస్ఎస్ఒ డేటా ప్రకారం దేశంలో దాదాపు 95 శాతం కుటుంబాలు తాగునీటి సరఫరాకు అనుసంధానంగా ఉంటున్నాయి. పైపుల నీళ్లు, గొట్టపుబావులు, రక్షితబావులు, ప్యాకేజీ నీళ్లు, ఈ విధంగా అందుతున్నాయి. అయితే ఈ విధంగా సరఫరా అవుతున్న నీళ్లన్నీ సురక్షితం అని ఎవరూ నమ్మకంగా చెప్పలేకపోతున్నారు. ప్యాకేజీ డ్రికింగ్ వాటర్ సైతం సురక్షితంకాదని పరిశోధనలు చెబుతున్నాయి. ప్రపంచస్థాయి నీటి నాణ్యత సూచికలో మొత్తం 122 దేశాల్లో భారత్ 120వ స్థానంలో ఉందని నీతిఆయోగ్ 2018 లో వెలువరించిన తన 'కాంపోజిట్ వాటర్ మేనేజిమెంట్ ఇండెక్స్' లో వెల్లడిరచింది. దాదాపు 70శాతం నీళ్లు కాలుష్యపూరితంగా ప్రకటించింది. ప్రతి రోజూ నదులు, ఇతర నీటి వనరుల్లో 40 మిలియన్ లీటర్ల వ్యర్థ జలాలు కలుస్తున్నాయని అంచనా. చాలా స్వల్పస్థాయిలోనే నీటి ప్రక్షాళన జరుగుతోంది. ఆ నీరు కూడా పైపుల ద్వారా ప్రవహించి చివరకు కలుషితమవుతున్నాయి. దీనికి కారణం పాతపైపులు, మురికినీరు పారే సూయెజ్ లైన్ల అనుసరించి ఈ పైపు నీళ్లు పారుతుండడం కలుషితం కావడానికి దారితీస్తున్నాయి. ప్రతిరోజూ కొన్ని గంటల వరకే పైపుల ద్వారా నీరు సరఫరా అవుతుండగా, పైపులు లీకై చాలావరకు నీళ్లుమట్టిలో కలిసిపోతుండటం పరిపాటిగా జరుగుతోంది.

ప్రపంచ వ్యాప్తంగా 1.7 బిలియన్ మంది మలమూత్రాలమయమైన నీటినే తాగునీటిగా వినియోగిస్తున్నారని 2022 లో ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడిరచింది. నీటిసరఫరా చెప్పుకోతగినంతగా మెరుగుపడినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా సరఫరాలో లోటు కనిపిస్తోంది. హర్ ఘర్ జల్ అన్న నినాదం మేరకు కూడా ఇంటింటికీ మంచినీటి సరఫరా పూర్తిస్థాయిలో అందడం లేదు.

ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వాలు,పార్టీలు మంచినీటి సమస్యను తమ రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకుంటున్నాయి. మిషన్ భగీరథ ఓ పెద్ద మోసం అని కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ తీరుపై విమర్శలు గుప్పించింది. బిఆర్ఎస్ కూడా మిషన్ భగీరథతో సురక్షిత నీటిని తెలంగాణ వ్యాప్తంగా ఇచ్చామని బుకాయించింది. 2019లో ముంబైలో పైపుల ద్వారా సరఫరా అయ్యే నీళ్లు నూటికి నూరుపాళ్లు సురక్షిత



మని పాలకవర్గాలు ప్రకటించాయి. కానీ అంతకుముందు వానాకాలం వచ్చేసరికి ముంబై నగరమంతా నీటి సంబంధిత వ్యాధులతో జనం అల్లాడిపోయారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ గత అసెంబ్లీ ఎన్నికల ముందు మంచినీటి సమస్యను పరిష్కరించడమే తమ ప్రాధాన్యంగా ఓటర్లకు హామీఇచ్చారు. తాగునీటి సరఫరా తలసరి వాటా 9 లక్షల లీటర్ల నుంచి 10 లక్షల లీటర్ల వరకు పెంచుతామని హామీ ఇచ్చారు. వాడుక నీటిని రీసైకిల్ చేసి మళ్లీ వినియోగించేలా చేస్తామన్నారు. కానీ చెన్నై సబర్బన్ ప్రాంతం పల్లవరంలో తుపాన్ ప్రభావంతో భారీవర్షాలు కురిసి అక్కడి మంచినీటి వ్యవస్థ దెబ్బతింది. పైపుల ద్వారా వచ్చే కలుషిత నీరు తాగి ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో 34 మంది ఆస్పత్రి పాలయ్యారు. ఈ సంఘటనలను పరిశీలిస్తే మంచినీటి సమస్యను ఎన్నికల సమయంలో ప్రచార ఆయుధంగా రాజకీయ పార్టీలు, పాలకులు ఎలా ఉపయోగించుకుంటున్నారో స్పష్టమయ్యింది.

2023లో గ్రామీణ కుటుంబాల్లో కేవలం 40శాతం మాత్రమే తమ ప్రధాన నీటి వనరుగా పైపు నీళ్లను వాడుకున్నారు. అదే విధంగా అర్బన్ కుటుంబాలు 70 శాతం పైపు నీళ్లను వినియోగించారు. ఈ క్రమంలో మంచినీటిని ..మంచినీటిగా సరఫరా చేసే వ్యవస్థలను మెరుగుపర్చాలి. పకడ్బందీగా మంచినీటిని సరఫరా చేయాలి. అలా చేయడం ద్వారా ప్రజల ప్రాణాలకు, ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలి.

# సుంకాలపై కొరడా ఝుళిపిస్తున్న ట్రంప్

**సుంకాలపై కొరడా ఝుళిపిస్తున్న ట్రంప్ ఆ చర్యలతో వచ్చే నష్టమేమీ లేదు**

**ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భరోసా**

న్యూఢిల్లీ, నినాదం:



సుంకాలపై అమెనికా అధ్యక్షుడు ట్రంప్ కొరడా ఝళిపిస్తున్నారు. ట్రంప్ చర్యలతో వచ్చే నష్టమేమీ లేదని, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భరోసాగా ఉన్నారు. ముందునుంచి హెచ్చరిస్తున్నట్టుగానే.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మెక్సికో, కెనడా, చైనా పైనా సుంకాల కొరడా ఝళిపించారు. అలాగే ఇప్పటికే పలుమార్లు భారత్‌ను టారిఫ్ కింగ్ అని విమర్శించిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో భారత్ ఆందోళన చెందుతుందా..? అని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ కు ప్రశ్న ఎదురైంది. దీనికి ఆమె బదులిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'దీనిపై ఎలాంటి ఆందోళన చెందడం లేదు. భారత్ తయారీ కేంద్రంగా ఉండాలని మేం కోరుకుంటున్నాం. మా సేవల రంగంలో బలంగా ఉన్నాం. సాఫ్ట్‌వేర్, ఏఐ, స్టెమ్ ఆధారిత పరిశోధనల పరంగా భారత్ స్వదేశీ సామర్థ్యం కలిగిఉంది. మన బలాలేంటో మనకు తెలుసు. సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం ఉంది. భారత్‌లో అందుబాటులో లేని కొన్ని ఉత్పత్తులను మనం దిగుమతి చేసుకోవాలి. అలాంటి వాటిపై అధిక సుంకం విధించి, భారత్‌లోకి రాకుండా ఆపడం వల్ల ఏ ప్రయోజనం లేదు. ఉత్పత్తి, తయారీ, ఎంఎస్ఎంఈలకు సంబంధించి భారత్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉంది' అని మంత్రి వెల్లడిరచారు. ట్రంప్ వాణిజ్య యుద్ధ ప్రభావం భారత్‌పై ఎలా ఉండనుంది..? అనే ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు. 'ఆ టారిఫ్‌ల ప్రభావం పరోక్షంగా మనపైనా ఉండొచ్చు. అయితే అది ఏ స్థాయిలో ఉండనుందనేది ప్రస్తుతానికి అంచనా వేయలేం. మేం మాత్రం అత్యంత అప్రమత్తతతో పరిస్థితులను గమనిస్తున్నాం' అని తెలిపారు. దీర్ఘకాలిక మిత్రదేశాలైన కెనడా, మెక్సికోల నుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25? చొప్పున, చైనా నుంచి వచ్చే అన్ని ఉత్పత్తులపై 10? సుంకం విధిస్తూ తాజాగా కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. తాము చేసిన సాయానికి ప్రతిఫలం ఇదా అని కెనడా వాపోగా, తాజా పరిణామాల వేళ తాము తలవంచబోమని మెక్సికో తేల్చిచెప్పింది. ట్రంప్ చర్యలపై మండిపడిన చైనా.. డబ్ల్యూటీవోలో సవాలు చేస్తామని ప్రకటించింది. ఇతర దేశాలను సుంకాలతో ప్రతిసారీ బెదిరించకుండా, ఫెంటానిల్ లాంటి సమస్యలను సొంతంగా పరిష్కరించుకోవాలని అమెరికాకు చైనా హితవు పలికింది.

# పనామా కాలువను స్వాధీనం చేసుకుంటాం

**అమెరికా అధ్యక్షుడు ప్రకటన**

**కీలక పరిణామాలు ఉంటాయిన హెచ్చరికలు**

**వాషింగ్టన్, నినాదం:**

బాధ్యతలు చేపట్టకముందు నుంచే పొరుగుదేశాలపై హెచ్చరికలతో కయ్యానికి కాలుదువ్విన అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు అన్నంత పనీ చేసేలాగే కన్పిస్తున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనాలపై సుంకాలతో విరుచుకుపడిన ఆయన.. తాజాగా 'పనామా కాలువ 'పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కాలువను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఎప్పటినుంచో హెచ్చరిస్తున్న ట్రంప్ త్వరలోనే ఇందుకు సంబంధించి కీలక పరిణామాలు ఉంటాయన్నారు. బలవంతపు చర్యలు ఉండొచ్చనే సంకేతాలివ్వడం గమనార్హం. 'పనామా కాలువను చైనా పరోక్షంగా నిర్వహిస్తోంది. మేం దాన్ని చైనాకు ఇవ్వలేదు. కానీ, ఒప్పందాన్ని పనామా ఉల్లంఘిస్తోంది.

**అందుకే కాలువను తిరిగి తీసుకోవాలనుకుంటున్నాం.**

లేదా త్వరలోనే దీనికి సంబంధించి శక్తిమంతమైన చర్య ఉండబోతోంది' అని ట్రంప్ విలేకరుల సమావేశంలో వెల్లడిరచారు. అయితే, దీనికి బలగాల అవసరం ఉండకపోవచ్చని అన్నారు. ఇదిలాఉండగా.. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఆదివారం పనామా అధ్యక్షుడు జోస్‌రౌల్ ములినోతో భేటీ అయిన సంగతి తెలిసిందే. 'పనామా కాలువ విషయంలో చైనా జోక్యాన్ని, నియంత్రణను అడ్డుకోవాలి. లేదంటే వాషింగ్టన్ తగిన చర్యలు తీసుకుంటుంది' అని ములినోతో అగ్రరాజ్య విదేశాంగ మంత్రి గట్టిగా చెప్పారు. ఈ భేటీ అనంతరం పనామా అధ్యక్షుడు మాట్లాడుతూ.. 'అమెరికా దురాక్రమణకు మేం భయపడబోం' అని తెలిపారు. చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

**మరోవైపు చైనా బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్ట్ నుంచి తాము వైదొలుగుతున్నట్లు పనామా అధ్యక్షుడు ప్రకటించారు.**

ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ములినో నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌లో చేరేందుకు 2017లో చైనాతో చేసుకున్న ఒప్పందాన్ని తాము పునరుద్ధరించబోమని ఆయన వెల్లడిరచారు. పనామా కాలువను 1914లో అమెరికా నిర్మించింది. ఆ తర్వాత ఇరుదేశాల మధ్య జరిగిన ఒప్పందం మేరకు 1999 డిసెంబరులో దీన్ని పనామాకు ఇచ్చేసింది. అయితే, అమెరికా వాణిజ్య, నావికాదళ నౌకల నుంచి పనామా దేశం భారీగా ఫీజులు వసూలు చేస్తోందని.. వీటిని తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేశారు.

# పెద్దగట్టులో జాతర సందడి

**- దురాజ్‌పల్లి ఆలయానికి దేవెరపెట్ట రాక**

సూర్యాపేట : రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర అయిన సూర్యాపేట జిల్లాలోని శ్రీ లింగమంతులస్వామి (గొల్లగట్టు) దేవరపెట్టెను కేసారం నుండి ఆదివారం రాత్రి దురాజ్‌పల్లి ఆలయానికి తరలించారు. ఆదివారం సాయంత్రం కేసారం గ్రామంలో మెంతబోయిన, మున్న వంశస్థులు, బైకానులు దేవరపెట్టెలోని దేవతామూర్తులైన లింగమంతులస్వామి, గంగమ్మ, ఆకుమంచమ్మ, యలమంచమ్మ, చౌడమ్మల బొమ్మలను గుడ్డలతో తుడిచి పలుసు, కుంకుమతో బొట్టు పెట్టి బంతి పూలదండలతో అలంకరించారు. కుల పెద్దలు దూప, దీపారాధన చేసి కొబ్బరికాయలు కొట్టి పరమాన్నం నైవేద్యంగా పెట్టి, మొక్కి దేవరపెట్టెలోని ఓ లింగా?ఓ లింగా అంటూ కదిలించారు. ఆదివారం రాత్రి కేసారం గ్రామం నుండి ప్రారంభమైన దేవరపెట్టెలోని తరలింపు అర్ధరాత్రి వరకు దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి ఆలయానికి చేరుకుంది. దేవరపెట్టెలోని శనివారం మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం, చీకటాయపాలెం గ్రామం నుండి ఊరేగింపుగా కేసారానికి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పోలెబోయిన నరసయ్య యాదవ్, డైరెక్టర్లు మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన మల్లయ్య, కుల పెద్దలు మెంతబోయిన పెద్ద నాగయ్య, మెంతబోయిన వెంకన్న, మెంతబోయిన బుచ్చయ్య, మెంతబోయిన సందయ్య, మెంతబోయిన గంగయ్య, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# చైనా డీప్‌సీక్ దూకుడుకు చెక్ పెట్టే యత్నం

**డీప్ రీసెర్చ్ పేరుతో కొత్త టూల్ ఆవిష్కరరణ**

వాషింగ్టన్ : కృత్రిమ మేధ రంగంలో పెను సంచలనం సృష్టించిన చైనా 'డీప్‌సీక్'.. దిగ్గజ ఏఐ సంస్థలకు సవాళ్లు విసురుతోంది. ఈనేపథ్యంలోనే అమెరికా టెక్ సంస్థ 'ఓపెన్ ఏఐ ' కీలక ప్రకటన చేసింది. 'డీప్ రీసెర్చ్ ' పేరుతో కొత్త టూల్‌ను ఆవిష్కరించింది. మనిషి చాలా గంటల్లో చేసే పనిని ఈ కొత్త టూల్ పది నిమిషాల్లోనే చేసి పెడుతుందని కంపెనీ వెల్లడిరచింది. 'ఓపెన్ ఏఐ తదుపరి ఏజెంట్ డీప్ రీసెర్చ్ స్వతంత్రంగా పని చేయగలదు. మీరు ప్రాంప్ట్ ఇస్తే.. చాట్‌జీపీటీనే వందలాది ఆన్‌లైన్ సోర్సులను విశ్లేషించి.. రీసెర్చ్ అనలిస్ట్ స్థాయిలో సమగ్ర నివేదిక రూపొందిస్తుంది' అని కంపెనీ ఓ ప్రకటనలో వెల్లడిరచింది. టోక్యోలో ఉన్నతస్థాయి సమావేశానికి ముందు కంపెనీ ఈ టూల్‌ను ఆవిష్కరించింది.ఓపెన్‌ఏఐ చీఫ్ శామ్ ఆల్ట్‌మన్ ప్రస్తుతం టోక్యోలో ఉన్నారు. జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా, టెక్ ఇన్వెస్ట్‌మెంట్ దిగ్గజం సాఫ్ట్‌బ్యాంక్ గ్రూప్ అధినేత మసయోషి సన్‌తో ఆయన చర్చలు జరపనున్నారు. ఓపెన్‌ఏఐ, సాఫ్ట్‌బ్యాంక్, ఒరాకిల్ కలిసి 'స్టార్‌గేట్' పేరుతో సంయుక్త ప్రాజెక్టును ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ సంస్థ కృత్రిమ మేధలో 500 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనుందని ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడిరచారు. ఇదిలాఉండగా.. చైనా కు చెందిన 'డీప్‌సీక్ ' ఇటీవల అమెరికా టెక్ స్టాక్స్‌ను కుదిపేసిన సంగతి తెలిసిందే. హాంగ్జౌకు చెందిన ఈ ఏఐ రీసెర్చ్ సంస్థ.. కొన్ని రోజుల కిందట ఆర్1 పేరిట ఏఐ మోడల్‌ను ఆవిష్కరించింది. ఇది పూర్తిగా ఉచితం. ఓపెన్‌ఏఐ, క్లాడ్ సోనెట్ వంటి సంస్థలు ఇందుకోసం సబ్‌స్క్రిప్షన్ రూపంలో కొంత మొత్తాన్ని వసూలుచేస్తున్నాయి. ఈనేపథ్యంలో పూర్తి అడ్వాన్స్ ఏఐ మోడల్‌ను ఇలా పూర్తిగా ఉచితంగా అందిస్తుండడంతో డీప్‌సీక్ పేరు నెట్టింట మార్మోగింది. అంతేకాదు.. టెస్ట్ ఏఐ మోడళ్ల తయారీ కోసం ఓపెన్‌ఏఐ, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు బిలియన్ల కొద్దీ డాలర్లు వెచ్చిస్తున్న వేళ.. డీప్‌సీక్ మాత్రం కేవలం 6 మిలియన్ డాలర్లతో లేటెస్ట్ ఏఐ మోడల్‌ను రూపొందించడం గమనార్హం.

## పదిన నామినేషన్ వేయనున్న పీడీఎఫ్ అభ్యర్థి

**గుంటూరు, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) :** కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎంఎల్సీ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావు ఈనెల 10వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఫిబ్రవరి 27న జరగనున్న ఎంఎల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా లక్ష్మణరావు పోటీ చేస్తున్నారు. గుంటూరులోని శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో 10వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు సభ నిర్వహించి అక్కడి నుండి భారీ ప్రదర్శనగా జిల్లా కలెక్టరేట్ కు వెళ్లి అక్కడ నామినేషన్ను దాఖలు చేయనున్నారు.

## జనసేన కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ

**- భూకబ్జాలపై ఫిర్యాదుల వెల్లువ**

**గుంటూరు, ఫిబ్రవరి3(నినాదం న్యూస్) :** మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడానికి జనవాణి కార్యక్రమం నిర్వహించారు.. భూ కబ్జాలు, ఆక్రమణలపై జనవాణికి ఫిర్యాదులు వెల్లువలా వచ్చినట్టు జనసేన ప్రకటించింది.. అయితే, వైసీపీ నేతల దందాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నట్టు చెబుతున్నారు.. మరీ ముఖ్యంగా రాయలసీమ జిల్లాల నుంచి భూబాధితులు క్యూ కడుతున్నారని జనసేన తెలిపింది.. ఈరోజు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక జనసేన జనవాణి కార్యక్రమం నిర్వహిస్తోంది.. భూ ఆక్రమణలు, రికార్డుల తారుమారుపై కూడా ఫిర్యాదు అందాయి.. భూ సమస్యలపై ఫిర్యాదులు వెల్లువలా వచ్చి పడుతున్నట్లు వెల్లడించారు.. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని వెంపాపాలెంలో తమకు వారసత్వంగా వచ్చిన ఐదు ఎకరాల భూమిలో దూదల వెంకయ్య అనే వ్యక్తి వైసీపీ నేతల అండతో రికార్డులు తారుమారు చేసి ఆక్రమించారని.. మా భూమిని ఏ+-లాట్మెంట్ మార్చేసి దొంగ దాక్యుమెంట్లతో 60 మందికి విక్రయించారని చంద్రకళ అనే మహిళ ఫిర్యాదు చేసింది.. ఇక, కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం రామాపురం గ్రామానికి చెందిన సామెల్ తన తండ్రికి బ్రిటీష్ వారు ఇనాంగా ఇచ్చిన 12 ఎకరాల భూమిని గత ప్రభుత్వ హయాంలో హస్సేన్ రెడ్డి, టంగుటూరు రామిరెడ్డిలతో పాటు మరో నలుగురు కలిసి ఆక్రమించారంటూ జనవాణిని ఆశ్రయించారు.. ఇలా భూ ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదులు జనవాణికి వచ్చాయి..

## కూటమి అభ్యర్థుల ఘన విజయం

**- పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలుపు**

**గుంటూరు, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) :** గుంటూరు నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు భారీ విజయాన్ని సాధించారు. పోటీ చేసిన ఆరుగురు అభ్యర్థులు కూడా గెలుపొందారు. దీంతో ఈ ఎన్నికలు స్థానిక పాలకత్వంలో మార్పు తీసుకొస్తాయని చెబుతున్నారు. గుంటూరు నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అదరగొట్టారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీకి చెందిన మొత్తం ఆరుగురు అభ్యర్థులు పోటీ చేసి, అందరూ విజయం సాధించారు. గుంటూరు నగరంలో టీడీపీ అభ్యర్థులతోపాటు కూటమి అభ్యర్థులు కూడా పుంజుకున్నారని తెలుస్తోంది.

**ఈ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల వివరాలు..**

ఈరంటి వర ప్రసాద్ – టీడీపీ, కొమ్మినేని కోటేశ్వరరావు – టీడీపీ

నూకవరపు బాలాజీ – టీడీపీ, ముప్పవరపు భారతి – టీడీపీ

షేక్ మీరావలి – టీడీపీ, దాసరి లక్ష్మి దుర్గ – జనసేన

**గెలిచిన వారికి..**

దీంతో ఈసారి గుంటూరు నగరంలో ఎంచుకున్న ఆరుగురు అభ్యర్థుల విజయం ఈ పార్టీల పట్ల మరింత ఆదరణ వచ్చిందని చెప్పవచ్చు. టీడీపీ అభ్యర్థుల విజయాలు పార్టీలో మరింత ఉత్సాహాన్ని పెంచాయి. ఈ అభ్యర్థుల విజయంతో గుంటూరు నగరంలో టీడీపీ రాజకీయ ప్రస్థానం మరింత బలపడినట్లయింది. టీడీపీకి చెందిన ఈ అభ్యర్థులు తమ పోటీలో ఇతర పార్టీ అభ్యర్థులను బీట్ చేసి గెలుపొందారు. ఈ విజయం నేపథ్యంలో ఇతర టీడీపీ నేతలు గెలిచిన వారిని ప్రశంసిస్తున్నారు. ఫోన్లు చేయడంతోపాటు సోషల్ మీడియా వేదికగా ట్వీట్లు చేసి మెచ్చుకుంటున్నారు.

**జనసేన అభ్యర్థి గెలుపు..** జనసేన పార్టీకి చెందిన దాసరి లక్ష్మి దుర్గ ఈ ఎన్నికలో విజయం సాధించి, పార్టీకి గుంటూరు నగరంలో మరింత ఉత్సాహాన్ని కలిగించారు. ఆమె గెలుపు, జనసేన పార్టీకి మరింత గౌరవం తెచ్చినట్లు చర్చలు జరుగుతున్నాయి. దీంతోపాటు జనసేన పార్టీ కార్యకర్తలు కూడా ఈ విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**గెలిచిన అభ్యర్థులు ఏమన్నారంటే..**

ఈ విజయం గుంటూరు నగర పాలక సంస్థలో ఆర్థిక అభివృద్ధి, స్థానిక సమస్యలపై మరింత శ్రద్ధ పెట్టే విధానంలో మార్పులు తెచ్చే అవకాశం ఉంటుంది. అలాగే ఇది స్థానిక నాయకత్వంలో పార్టీలు నిర్వహించే కార్యాలయాలు, ప్రణాళికలకు సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉంటుంది. ఈ సందర్భంగా ఈ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత గుంటూరు నగర పాలక సంస్థలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని గెలిచిన అభ్యర్థులు చెబుతున్నారు.

## పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు

### వైసీపీ మాజీ మంత్రిపై కేసు నమోదు..



**నెల్లూరు, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) :** వైసీపీ మాజీ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డిపై కేసు నమోదు అయ్యింది. కాకాణిపై నెల్లూరు జిల్లా కావలి వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల బోగోలు మండలం కోళ్లదిన్నెలో టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అయితే ఇరువర్గాల వారు తీవ్రంగా గాయపడడంతో వారిని కావలి ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. వైసీపీ మాజీ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి కేసు నమోదు అయ్యింది. కాకాణిపై నెల్లూరు జిల్లా కావలి వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల బోగోలు మండలం కోళ్లదిన్నెలో టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో ఇరువర్గాల వారూ గాయపడడంతో వారిని కావలి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఆవరణలోనే వైసీపీ మూకలు కత్తులతో రెచ్చిపోయారు. దీంతో వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య ఆస్పత్రిలో మరోసారి తీవ్ర ఘర్షణ తలెత్తింది. అయితే వైసీపీ నేతలను పరామర్శించేందుకు ఆస్పత్రి వద్దకు కాకాణి గోవర్దన్ రెడ్డి చేరుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు, టీడీపీ నేతలపై మాజీ మంత్రి కాకాణి అనుచిత వ్యాఖ్యలు చేశారు. టీడీపీ శ్రేణులు తమ కార్యకర్తలపై దాడులు చేస్తుంటే పోలీసులు సహకరిస్తున్నారని కాకాణి ఆరోపించారు. రాబోయేది వైసీపీ ప్రభుత్వమే అని, పోలీసు అధికారులు సప్తసముద్రాల అవతల ఉన్నా తీసుకొచ్చి బట్టలూడదీస్తామంటూ తీవ్ర పదజాలంతో కాకాణి వ్యాఖ్యలు చేశారు. అలాగే టీడీపీ వారినీ వదిలేది లేదంటూ బహిరంగంగా బెదిరింపులకు దిగారు. దీనిపై టీడీపీ నేత వంటేరు ప్రసన్న వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కాకాణిపై 224, 351/2, 352, 353/2 సెక్షన్ల కింది కేసులు నమోదు చేశారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి రాజకీయ కుట్రలకు షాక్ తగిలినట్లు అయ్యిందని కావలి టీడీపీ నేతలు అనుకుంటున్నారు. కాగా, మహిళపై అత్యాచారం కేసులోనూ పోలీసులపై మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఓ విద్యుత్ లైన్‌మెన్ చనిపోతే అతని భార్యకు ఆ ఉద్యోగం ఇప్పిస్తానంటూ కాకాణి అనుచరుడు వెంకట శేషయ్య ఆమెపై పలుమార్లు లైంగిక దాడులకు దిగాడు. ఉద్యోగం వచ్చిన తర్వాతా మహిళను వేధిస్తుండడంతో తట్టుకోలేక ఆమె పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు కాకాణి అనుచరుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఈ వ్యవహారంలోనూ పోలీసు, రెవెన్యూ అధికారులను కాకాణి భయభ్రాంతులకు గురిచేశారు. అధికారంలోకి వచ్చాక అంతు చూస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. ఓ పార్టీకి కొమ్ముకాస్తున్నారంటూ సీఐ సుబ్బారావు, ఆర్ఐ రవిని బెదిరించారు. తాము తిరిగి అధికారంలోకి వస్తే ఖాకీ దుస్తులు ఊడదీస్తామని హెచ్చరించారు. సీఐ, ఆర్ఐ శాశ్వతంగా ఉగ్యోగం చేయకుండా చర్యలు తీసుకుంటామని బెదిరింపులకు దిగారు. కాకాణి తీరు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

# చంద్రబాబుతో నటుడు సోనూసూద్ భేటీ

- ట్రస్ట్ తరపున నాలుగు అంబులెన్సుల అప్పగింత
- సూద్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు



**అమరావతి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) :** సీఎం చంద్రబాబును నటుడు, 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూసూద్ సోమవారం అమరావతిలోని సచివాలయంలో కలిశారు. ఏపీ ప్రభుత్వానికి సోనూసూద్ ఫౌండేషన్ నాలుగు అంబులెన్స్‌లను అందించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును కలిసిన సోనూసూద్.. ఫౌండేషన్ అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించారు. అనంతరం నాలుగు అంబులెన్స్‌లను సీఎం ప్రారంభించారు. మర్యాద పూర్వకంగా తనను కలవడానికి వచ్చిన సోనూసూద్‌ను ఈ సందర్భంగా చంద్రబాబు అభినందించారు. ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వాహనాలు అందించినందుకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కరోనా సమయంలో ఆయన చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. సీఎం చంద్రబాబుతో భేటీ అనంతరం సోనూసూద్ మీడియాలో మాట్లాడారు. 'ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ ఫెసిలిటీ అభివృద్ధి చేయడంలో మా వంతు కృషి చేస్తున్నా. చాలా మంది అంబులెన్స్‌లు కావాలని అడిగారు. అందుకే ఎమర్జెన్సీ లైఫ్ సేవింగ్ కోసం వాటిని అందిస్తున్నా. ఏపీ ప్రజలు నా హృదయానికి చాలా దగ్గరగా ఉంటారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఏపీ నా రెండో ఇల్లు లాంటిది. ఇక్కడి ప్రజలు నన్ను ఉన్నతస్థాయిలో నిలబెట్టారు. నా భార్య ఏపీకి చెందిన మహిళే. ఎవ్వరికీ ఏ అవసరం వచ్చినా ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉంటా. ప్రతి ఒక్కరూ గొప్పవారు అయ్యాక సమాజానికి సేవ చేయాలి. నటులు సైతం సినిమాల్లో నేమ్, ఫేమ్ సంపాదించాక తిరిగి సొసైటీకి ఎంతో కొంత ఇవ్వాలి. కొవిడ్ సమయం నుంచీ నేను చంద్రబాబుతో టచ్‌లో ఉన్నానని అన్నారు. మొదటిసారిగా ఏపీకే అంబులెన్స్‌లు ఇచ్చా. నా ఫౌండేషన్ ప్రతి సామాన్యుడి కోసం పని చేస్తోంది. నేనూ సామాన్యుడిగానే ఉండాలని అనుకుంటా. ప్రజలకు సేవ చేయడానికే రాజకీయ నాయకులు ఉన్నారు. సీఎంకు ఇప్పుడే నాలుగు అత్యాధునిక అంబులెన్స్‌లు ఇచ్చా. అందులో టాప్ ఫెసిలిటీలు ఉన్నాయి. మేము ఇచ్చే వాహనాలను నడపేందుకు డ్రైవర్లు కావాలి, మెయిన్‌టనెన్స్ చేయాలి. ఆ సపోర్ట్ ఏపీ ప్రభుత్వం నుంచి వస్తోంది. రాష్ట్రంలో వాటి అవసరం ఎవ్వరికి ఉన్నా వాడుకోవచ్చు. సీఎం చాలా బాగా రిసీవ్ చేసుకున్నారు. ఇది చాలా మందిని ఇన్‌స్పైర్ చేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నన్ను ఏపీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండమంటే నేను రెడీ. తెలుగులో సినిమాలు చేయలేకపోవడానికి ఫతే సినిమా నిర్మాణంలో బిజీగా ఉండడమే కారణం. ఈ సినిమాకు సిరీస్ కూడా ఎ÷-లాన్ చేస్తున్నానని' చెప్పారు.

# ఇంజనీరింగ్ కాలేజీల్లో నాణ్యత పెంచండి

- గత పాలకుల కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యం
- యాజమాన్యాలకు మంత్రి లోకేశ్ సూచన



**అమరావతి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) :**రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో నాణ్యత పెంచడంపై యాజమాన్యాలు దృష్టి సారించాలని మంత్రి లోకేశ్ సూచించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యమైనందున... ప్రాథమిక స్థాయి నుంచే పరివర్తనకు కృషి చేస్తున్నామన్నారు. గత పదేళ్లుగా సంస్కరణలు లేని ఇంటర్ విద్యలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టామని చెప్పారు. అన్ని విద్యాసంస్థల్లో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో పెరగాల్సి ఉందన్నారు. విద్యావ్యవస్థలో నైతిక విలువలతో కూడిన సంస్కరణలు తేవాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆర్టీఎఫ్ స్కాలర్‌షిప్‌లకు సంబంధించి తొలి విడతలో రూ.788 కోట్లకు గాను, ఇప్పటికే రూ.571.96 కోట్లు విడుదల చేశామని.. రెండు, మూడు రోజుల్లో మిగిలిన రూ.216.04 కోట్లు కూడా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవని.. చర్చలు, సంప్రదింపుల ద్వారానే విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ (ఔజీసజీ ఒనీ।బఠ) స్పష్టం చేశారు. సంస్కరణలు అమలు చేసే క్రమంలో ఏవైనా తప్పులు దొర్లితే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఉండవల్లిలోని నివాసంలో ఇంజినీరింగ్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు లోకేశ్‌తో సమావేశమయ్యారు. కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పర్చూరి అశోక్ బాబు, వేపాడ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్లేస్‌మెంట్స్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వానికి తెలపాలని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించి ఇంజినీరింగ్ విద్య నాణ్యత పెంచేందుకు అందరి అభిప్రాయాలు తీసుకుంటామన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును ఎప్పటికప్పుడు క్యాలెండర్ ప్రకారం విడుదల చేయాలని అసోసియేషన్ ప్రతినిధులు మంత్రిని కోరారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫీజులను సవరించాలని విజ్ఞప్తి చేశారు.

# హెల్మెట్‌కి సెల్యూట్.. ప్రాణాలు కాపాడడం అదుర్స్



**విజయవాడ, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) :** ఓ యువకుడి ప్రాణాన్ని తాను పెట్టుకొన్న హెల్మెటే కాపాడింది. హెల్మెట్ కారణంగా.. తాను ప్రాణాపాయం నుంచి తృటిలో తప్పించుకున్నానంటూ.. అతడు చేసిన ఓ వీడియో.. సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఇది వైరల్‌గా మారింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. మధుసూధనరావు అనే వ్యక్తి ఇటీవల ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన శ్రీదుర్గమల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో దుర్గమ్మను దర్శించుకున్నారు. అనంతరం బైక్‌పై ఇబ్రహీంపట్నం వైపు బైక్‌పై బయలుదేరాడు. మార్గ మధ్యలో అతడు ప్రయాణిస్తున్న బైక్‌ను టిప్పర్ ఢీ కొట్టింది. అయితే హెల్మెట్ ధరించడం వల్ల అతడికి ఎటువంటి గాయాలు కాలేదు. ఇక ఇదే రహదారిపై వెళ్తున్న వాహనదారులు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం ఈ ప్రమాద ఘటనపై వారు ఆరా తీశారు. ఆ క్రమంలో టిప్పర్ ఢీ కొట్టినా మధుసూధనరావుకు ఎటువంటి గాయాలు కాలేదు. హెల్మెట్ ధరించడం వల్ల.. ప్రాణాలకు ఎటువంటి అపాయం ఉండదని.. ఓ వేళ అనుకోని ప్రమాదం జరిగినా.. ప్రాణాలతో సురక్షితంగా బతికి బయట పడవచ్చని భవానీ పురం సీఐ ఉమామహేశ్వరరావు తెలిపారు. అందులోభాగంగా మధుసుధనరావుతో సీఐ ఓ వీడియో చేయించారు. అనంతరం ఆ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అయితే ఈ వీడియోను విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు వీక్షించారు. అనంతరం ఈ ఘటనపై సీఐ ఉమామహేశ్వరరావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించడం వల్ల మీ కుటుంబాలకు... మిమ్మల్ని దూరం కాకుండా రక్షిస్తుందని సీపీ రాజశేఖర్ బాబు తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఈ సందర్భంగా సీపీ రాజశేఖర్ బాబు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్న నగర ప్రజలకు సీపీ రాజశేఖర్ బాబు హెచ్చరించారు.

**అక్కడ మతం మారారా.. జైలు శిక్షతోపాటు భారీ జరిమానా**

మరోవైపు.. హెల్మెట్ లేకుంటే నగరంలో వాహనదారులకు భారీగా చలాన్లు విధిస్తున్నారు. అలాగే హెల్మెట్ పెట్టుకోవడం వల్ల కలిగే లాభాలను సైతం వారికి వివరిస్తున్నారు. అందులోభాగంగా బైక్‌ను టిప్పర్ ఢీ కొట్టినా.. ప్రాణాలతో బయట పడిన మధుసూధన్ రావుతో వీడియో చేయించి.. సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అలాగే వాహన ప్రమాదాల బారిన పడి.. విగత జీవులుగా మారిన వారి జీవితాలకు సంబంధించిన వీడియోలను సైతం పోలీసులు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేస్తున్నారు. ఈ వీడియోల వల్ల వాహనదారుల్లో హెల్మెట్ పెట్టుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తున్నారు.

# నా పోరాటం ఆగదు.. వారిని వదలను.. రఘురామ మాస్ వార్నింగ్



**అమరావతి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) :** కస్టోడియల్ టార్చర్ కేసుపై ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు కీలక విషయాలు మీడియాకు వెల్లడించారు. తన కస్టోడియల్ టార్చర్‌లో పీవీ సునీల్ పాత్రపై రఘురామ స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని నమ్ముతున్నానని చెప్పారు. దోషులకు శిక్ష పడుతుందనే సంపూర్ణ విశ్వాసం ఉందని అన్నారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వచ్చి తన మనోభావాలు చెప్పాలని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు అన్నారు. ప్రతిపక్ష హోదా స్పీకర్, సీఎం ఇస్తారా ప్రజలు ఇవ్వాలని చెప్పారు. ఎమ్మెల్యే ఎవరైనా 60 రోజులపాటు లీవ్ అడగకుండా సభకు రాకుంటే.. అనర్హత పడుతుందని అన్నారు. తన కస్టోడియల్ టార్చర్‌లో పీవీ సునీల్ పాత్రపై రఘురామ స్పష్టంచేశారు. ప్రజా ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని నమ్ముతున్నానని చెప్పారు. దోషులకు శిక్ష పడుతుందనే సంపూర్ణ విశ్వాసం ఉందని అన్నారు. ప్రభుత్వానికి తాను ఒక బాధితుడిగా పిర్యాదు చేశానని రఘురామ తెలిపారు. శాసన సభ్యుడు ఎవరైనా 60 రోజుల పాటు సరైన కారణం చెప్పకుండా అసెంబ్లీకి రాకపోతే అనార్హత వర్తిస్తుందని... అప్పుడు పులివెందులకు ఉపఎన్నికలు వస్తాయని రఘురామ కృష్ణరాజు చెప్పారు.

## తిరుమలలో రథసప్తమి శోభ

- సుందరంగా తిరుమల ఆలయం
- స్వామి దర్శనం కోసం విస్తృతంగా ఏర్పాట్లు

**తిరుమల, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) :** రథసప్తమి వేడుకలకు తిరుమల సుందరంగా ముస్తాబైంది. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు సప్తవాహనాలపై శ్రీనివాసుని దర్శనానికి వచ్చే భక్తుల కోసం తితిదే విస్తృత ఏర్పాట్లు చేసింది. మలయప్ప స్వామి ఊరేగింపు కోసం తిరుమాడ వీధులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మాడ వీధుల్లో ఏర్పాట్లను సోమవారం తితిదే ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తదితరులు పరిశీలించారు. గ్యాలరీల్లో అన్న ప్రసాదం పంపిణీ, తాగునీరు, మరుగుదొడ్లు, షెడ్లు వంటి సౌకర్యాలను తనిఖీ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు, విజిలెన్స్ సమన్వయంతో మాడ వీధుల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. అనంతరం ఈవో శ్యామలరావు మీడియాతో మాట్లాడుతూ.. రథసప్తమికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు చెప్పారు. 2 నుంచి 3 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. భక్తులకు ఎండ వేడి తగలకుండా షెడ్లు ఏర్పాటు చేశామని, మాడ వీధుల్లో ఉన్న భక్తులకు నిరంతరాయంగా అన్న ప్రసాదం పంపిణీ చేస్తామన్నారు. మంగళవారం రాత్రి చంద్రప్రభ వాహన సేవ వరకు అన్న ప్రసాదాల పంపిణీ నిరంతరాయంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంచనున్నట్టు తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఈ సారి రెండు రెట్లు అధిక భద్రత కల్పిస్తున్నట్టు వివరించారు.

## అమరావతి మీదుగా కొత్త రైల్వే లైన్

- నాలుగేళ్లలో నిర్మాణం పూర్తి చేస్తాం
- విజయవాడ డివిజనల్ మేనేజర్ నరేంద్ర

**విజయవాడ, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) :** ఎర్రుపాలెం – నంబూరు మధ్య అమరావతి మీదుగా కొత్త రైల్వే లైన్ నిర్మాణాన్ని నాలుగేళ్లలో పూర్తి చేయనున్నట్టు విజయవాడ డివిజనల్ మేనేజర్ నరేంద్ర ఎ. పాటిల్ తెలిపారు. ప్రస్తుతం ట్రాక్ నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన పక్రియ కొనసాగుతోందన్నారు. రూ.2,545 కోట్లతో అమరావతికి కొత్త రైల్వే లైన్‌ను గతేడాది అక్టోబర్‌లో కేంద్ర క్యాబినెట్ ఇప్పటికే ఆమోదించినట్టు గుర్తు చేశారు. ఈ లైన్ అమరావతి నుంచి గుంటూ రు, విజయవాడ, హైదరాబాద్, చెన్నై సహా పలు ప్రాంతాలతో కలుపుతుందన్నారు.ఈ ఏడాది జనవరి నాటికి విజయ వాడ డివిజన్ రూ.4,865 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసిందని, ఇది గతేడాది కంటే 3.62శాతం ఎక్కువని తెలిపారు. ఈ ఏడాది విజయ వాడ డివిజన్ నుంచి రూ.5వేల కోట్లకు పైగా ఆదాయం రాబట్టా లన్నదే లక్ష్యమన్నారు. విజయవాడ రైల్వే స్టేషన్ ఏడాదికి రూ.500 కోట్ల ఆదాయాన్ని పొందే స్టేషన్‌గా గుర్తింపు పొందిందని డీఆర్ఎం తెలిపారు. రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల కోసం రూ.271కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. విజయవాడ – విశాఖ డివిజన్ మధ్య 128 కిలోమీటర్ల ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను పూర్తి చేశామన్న డీఆర్ఎం.. సంక్రాంతి పండుగ సీజన్‌లో విజయవాడ డివిజన్ 86 శాతం పంక్చువాలిటీతో రైళ్లు నడిపినట్లు తెలిపారు.

## టీటీడీ కీలక నిర్ణయం..

**- ఆ కేసు నుంచి సుబ్రహ్మణ్యస్వామి తొలగింపు..**



**తిరుపతి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) :** వైసీపీ ప్రభుత్వంలో తిరుమల తిరుపతి దేవస్థానం ముద్రణలో అన్యమత ప్రచారం జరుగుతున్న అంశంపై సోషల్ మీడియాతోపాటు మెయిన్ స్ట్రీమ్ మీడియాలోనూ విస్తృతంగా కథనాలు ప్రసారం అయ్యాయి. ఈ కథనాలు అన్నీ మీడియాల్లో వచ్చినప్పటికీ ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపైనే అప్పటి జగన్ సర్కార్ కక్షగట్టి పరువు నష్టం దావా వేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ హయాంలో అరాచకాలకు అంతే లేకుండా పోయింది. టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన పలువురు నేతలను వేధించడమే పనిగా పెట్టుకుంది. అలాగే నిజాన్ని నిర్భయంగా రాసే పత్రికలు, టీవీ ఛానళ్లపైనా అక్కసు వెళ్లగక్కింది. ప్రశ్నించే వారిపై లేనిపోని కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నం చేసింది. అయితే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తిరుమల తిరుపతి దేవస్థానం ముద్రణలో అన్యమత ప్రచారం జరుగుతున్న అంశంపై సోషల్ మీడియాతోపాటు మెయిన్ స్ట్రీమ్ మీడియాలోనూ విస్తృతంగా కథనాలు ప్రసారం అయ్యాయి. ఈ కథనాలు అన్నీ మీడియాల్లో వచ్చినప్పటికీ ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపైనే అప్పటి జగన్ సర్కార్ కక్షగట్టి పరువు నష్టం దావా వేసింది. టీటీడీ తరఫున సుబ్రహ్మణ్యస్వామిని న్యాయవాదిగా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే అప్పట్నుంచీ ప్రతి వాయిదాకు టీటీడీ నిధులు భారీగా ఖర్చు అవుతున్నట్లు ప్రస్తుత పాలకవర్గం గుర్తించింది. సుబ్రహ్మణ్యస్వామి ప్రత్యేక విమానంలో వచ్చివెళ్లేందుకు లక్షలాది రూపాయలు వ్యయం అవుతోందని భావించారు. ఈ మేరకు పరువునష్టం కేసు నుంచి సుబ్రహ్మణ్యస్వామిని తొలగిస్తూ టీటీడీ తాజాగా నిర్ణయం తీసుకుంది.

### వెయిట్ లిఫ్టర్‌కు అభినందనలు తెలిపిన

## సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్..



**అమరావతి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) :** ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న 38వ జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. ముఖ్యంగా వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఏపీకి మెడల్స్ క్యూ కడుతున్నాయి. పురుషుల 67 కిలోల విభాగంలో నీలం రాజు, 71 కేజీల మహిళల విభాగంలో పల్లవి ఇప్పటికే స్వర్ణ పతకాలు గెలుపొందారు. తాజాగా 87 ప్లస్ కిలోల కేటగిరీలో విజయనగరం జిల్లాకు చెందిన టి.సత్యజ్యోతి విజయ ఢంకా మోగించారు. కాంస్యం పథకం సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. కాగా, ఇప్పుడు సత్యజ్యో తికి ప్రశంసలు వెల్లువలా వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ యువ క్రీడాకారి ణిని అభినందించారు. ఎక్స్ వేదికగా ట్వీట్లు చేశారు.

**సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు..**

ఉత్తరాఖండ్ వేదికగా 38వ జాతీయ క్రీడల్లో 87o కిలోల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో కాంస్య పతకం గెలుచుకున్న విజయనగరానికి చెందిన టి.సత్యజ్యోతికి అభినందనలు. అమ్మా.. దేవుడు నీకు మరింత శక్తిని ఇవ్వాలని, నిరంతరం నువ్వు విజయాలు సాధించాలని కోరుకుంటున్నా" అంటూ ట్వీట్ చేశారు.

# జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**● కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు**



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) :** జిల్లా స్థాయి అధికారులు అందరూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో సమన్వయంగా ఉంటూ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారినీ , జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ,వివిధ సంక్షేమ శాఖల జిల్లా స్థాయి అధికారులు అందరూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో సమన్వయంగా ఉంటూ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంను ఫిబ్రవరి 10వ తేదీన జిల్లా వ్యాప్తంగా 1-19 సంవత్సరాల పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన కొరకు అల్బెన్డజోల్ మాత్రలు వేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలల్లో, సోషల్ వెల్ఫేర్ , బి.సి వెల్ఫేర్ , మైనారిటీ వెల్ఫేర్, కేజీబీవీ, మోడల్ పాఠశాలలు, కళాశాలల్లో మరియు హాస్టల్స్ లో మతపరమైన పాఠశాలలు మరియు కళాశాలల్లో ఈ అల్బెన్డజోల్ మాత్రలు అందించబడుతుంది అని తెలియ జేశారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు అన్ని ప్రైవేటు విద్యా సంస్థలు ,కళాశాలల్లో కూడా ఈ అల్బెన్డజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలని, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజేశ్రీ మాట్లాడుతూ అల్బెన్డజోల్ మాత్రలు పట్ల ఎలాంటి అపోహలు అవసరం లేదని, ఈ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లల ఆరోగ్యానికి మంచిదని, ఈ మాత్ర వల్ల నులిపురుగులను, రక్తహీనతను నిర్మూలించి ,పోషకాహార గ్రాహ్యతను, ఏకాగ్రతను, హాజరు శాతాన్ని పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి పాఠశాలలోని ఉపాధ్యాయులు తమ వంతు బాధ్యతగా వంద శాతం విద్యార్థులు ఆల్బెండజోళ్ళు మాత్రలు తీసుకునేలా బాధ్యత తీసుకోవాలని, అంగన్వాడి టీచర్లు వారి వద్ద ఉన్న రిజిస్టర్డ్, అన్ రిజిస్టర్డ్ పాఠశాల ,కళాశాలకు వెళ్లని విద్యార్థుల జాబితా ఆధారంగా ఆల్బెండజోల్ మాత్రను అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు అంకిత, రెవిన్యూ కిరణ్ కుమార్, డి ఆర్ డి ఓ సాయ గౌడ్, ఆర్డీవో రాజేంద్రకుమార్, మెప్మా పీడీ రాజేందర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ లు డాక్టర్ రమేష్, డాక్టర్ రాజు , డీఎస్ఓ డాక్టర్ నాగరాజు, పిఓ డాక్టర్ వినీత్, జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి బి నాగోరావు, విద్యాశాఖ నుండి విజయభాస్కర్,ఆర్.బి. స్.కె మేనేజర్ సచిన్, డి హెచ్ ఈ ఘన్ పూర్ వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్ వెంకటేశం, ఆర్.బి. స్.కె సిబ్బంది, పాల్గొన్నారు.

## రెక్కల రామక్క దేవుడి జాతర పోస్టర్ ఆవిష్కరణ



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 3 నినాదం న్యూస్ :** మండల పరిధిలోని మర్కోడు గ్రామంలోని పెద్దూరు కొమరం వారి ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క దేవుడి జాతర పోస్టర్లను సోమవారం జాతర సన్నిధి ప్రాంగణంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి లక్ష్మి ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతు, కొమరం సత్యనారాయణ, రైతు సమన్వ సమితి అధ్యక్షులు కొమరం వెంకన్న, కొమరం రాంబాబు జాతర నిర్వహణ కమిటీ సభ్యులతో జాతర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనెల 18 నుండి మంగళవారం జాతర ప్రారంభోత్సవం కలదని, ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల స్థాయి వాలీబాల్ పోటీలు జరగనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిమిగూడెం మాజీ సర్పంచ్ నరసింహారావు, జగన్, జాతర నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్నదానం



**మహేశ్వరం, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్)** సీబీఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ ఆధ్వర్యంలో సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో ప్రభుత్వ బాలురు మరియు బాలికల జూనియర్ కళాశాలలో వేసవి వార్షిక సంవత్సరంలో విద్యార్థులు, విద్యార్థినిలకు, పరీక్షలు దృష్టిలో పెట్టుకొని ట్రస్టు ఆధ్వర్యంలో పేద విద్యార్థిని, విద్యార్థులకు, ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉజ్వల భవిష్యత్తును విద్యతోనే సాధ్యమన్నారు. విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో మంచి జ్ఞానం సాధించి అత్యధిక మార్కులతో ప్రభుత్వ కళాశాలకు విద్యార్థులు మంచి పేరు నిలబెట్టి ఉన్నత స్థానంలో నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ఎస్‌పి ఆర్ గ్లబర్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** గాజులరామారం డివిజన్ శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ దంపతులు సరస్వతీ దేవికి ప్రత్యేక హెూమం నిర్వహించారు. వసంత పంచమి వేడుకల్లో పాల్గొన్న చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపయో గించుకున్న తల్లిదండ్రులకు సొంటి రెడ్డి పున్నారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ వైస్ చైర్మన్ సొంటి రెడ్డి చైతన్య, ప్రిన్సిపల్ గ్లోరీ, వైస్ ప్రిన్సిపల్ ఆకాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణపై విషం చిమ్ముతున్న బీజేపి సర్కార్

**ఆళ్లపల్లి ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** కేంద్ర బడ్జెట్ లో బిజెపి ప్రభుత్వం ప్రజల నోళ్ళల్లో మట్టి కొట్టిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామ నరసయ్య, కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ విమర్శించారు. మండల కేంద్రంలోని సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... పేద ప్రజల జేబు నింపే బడ్జెట్ అన్ని గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఎటువంటి ప్రయోజనం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. కార్పొరేట్లకు తప్ప బీదవానికి ఈ బడ్జెట్ వల్ల ఎవరికి ఉపయోగమని నిలదీశారు. తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులో బిజెపి పార్టీ వివక్షతో వ్యవహరించిందని దీని ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ అన్యాయం జరిగిందని తెలంగాణలో ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు వ్యవహరిస్తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి నిధులు తేలేక అసమర్థులుగా ప్రజల ముందు నిలబడ్డారు. కాంగ్రెస్ పాలిట రాష్ట్రాలకు మొండి చెయ్ చూపిన బీజేపీకి భవిష్యత్తులో ప్రజలే గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, సీనియర్ నాయకులు హతహర్, బుర్ర వెంకన్న, తులం ముతి లింగం, మోకల శేఖర్, పూనెం కృష్ణ, పోతయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నులకతాటి శ్రీను, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు

**దమ్మపేట, ఫిబ్రవరి 3(నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో వాసవి క్లబ్ మరియు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధారా యుగంధర్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థి దశలోనే భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులను గౌరవించి విద్యాబుద్ధులు అలవర్చుకోవాలన్నారు. గీతాంజలి స్కూల్లో చదివిన విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని, మీరు కూడా అదే స్థాయిలో ఉన్నత శిఖరాలు చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మేడిది వెంకటరత్నం, పట్టణ అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, దారా ప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్,



అత్తులూరి పోసి, ప్రదీప్, వినోద్, జగదీష్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు-వేల గొంతుకలు వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**ఆళ్లపల్లి ఫిబ్రవరి 3, నినాదం న్యూస్ :** లక్ష డబ్బులు వేల గొంతుకలు కార్యక్రమంలో భాగంగా ఈనెల 7న జరిగే చలో హైదరాబాదును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రమణయ్య పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మర్కోడు అంబేద్కర్ ఎస్సీ కాలనీలో రాత్రి జరిగిన సమావేశంలో ఆళ్లపల్లి మండల నూతన కమిటీ అధ్యక్షులు కండే రాంబాబు, ఉపాధ్యక్షులు దొడ్డి రాము, ప్రధాన కార్యదర్శి బొమ్మెర ముసలయ్య, సహాయ కార్యదర్శి వానపాకుల నాయుడు, ప్రచార కార్యదర్శి ఇనుముల ఇందుకుమార్, ఎన్నుకున్నారు. తదనంతరం వేల గొంతుకలు చలో బహిరంగ సభను విజయవంతం చేయాలని పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రమణయ్య మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణకై మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల శాంతియుత పోరాటంలో విజయం సాధించారని, దానికి మద్దతుగా ఆళ్లపల్లి మండల మాదిగ జాతి బిడ్డలు ప్రతి ఇంటి నుండి డప్పు చేత పట్టుకొని ఫిబ్రవరి 7న హైదరాబాద్ వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.



## ప్రజలంతా సంతోషంగా ఉండాలి





**● ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట 126 డివిజన్ కొండపై భక్తులచే నిత్య పూజలందుకుంటున్న కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలి. అనంతరం గరుడ వాహనంపై నిర్వహించిన స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు బాబుగౌడ్, శశిధర్, జైహింద్, మెట్ల శీను, బండ మహేందర్, అంజనేయులు యాదవ్, వెంకటేష్, దాసు, సుధాకర్, జయకృష్ణ, మహేష్, విఠల్, పాపిరెడ్డి, అజం తదితరులు పాల్గొన్నారు.

## సాయి సన్నిధిలో వసంత పంచమి వేడుకలు

**అల్వాల్, జనవరి 3(నినాదం న్యూస్):** మల్కాజిగిరి ఆనంద్‌బాగ్ సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలోని సాయిబాబా ఆలయము నందు సోమవారం వసంత పంచమి (శ్రీ పంచమి ) సందర్భంగా సరస్వతి దేవికి అభిషేకం, పుష్పార్చన ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ పూజారి సత్య పండిత్. ఈ సందర్భంగా భక్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారని ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ సందర్భంగా సాయిబాబా ట్రస్ట్ ఆనంద్ బాగ్ కమిటీ చైర్మన్ సుభాష్, ఉప ప్రధాన అధ్యక్షులు మనోహర్, కార్యదర్శి సమ్మా రావు, ట్రెజరీ రామకృష్ణ, ఆర్ఎస్.మూర్తి, మల్లికార్జున్, కమిటీ సభ్యులు నాగమురళి భక్తులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

**● ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్**



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) :** తహఫ్రజ్ ఖత్ మేనబువత్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ అన్నారు. సోమవారం నగరంలోని ఖిల్లా రోడ్డులోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సిటీ మల్టీ స్పెషాలిటీకి చెందిన పిడియాట్రిక్, గైనకాలజిస్టు, ఎండి ఫిజిషియన్ వైద్యులు పాల్గొని మహిళలు, పిల్లలకు దాదాపు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. తహఫ్రజ్ ఖత్ మేనబువత్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని కులాలకు, మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు సయ్యద్ అక్బర్, తదితరులున్నారు.

## సింగరేణిలో భారీ క్రేన్‌ను ప్రారంభించిన జీఎం




**మణుగూరు, ఫిబ్రవరి 3( నినాదం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సింగరేణి కాలరీస్ సంస్థలో జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ భారీ క్రేన్ ని సోమవారం ప్రారంభించారు. టాక్టర్స్ ఇండియా టిల్ కంపెనీకి చెందిన 40 టన్నుల కెపాసిటీ గల టైర్ మౌంటెడ్ రఫ్ టెర్రి ఇన్ చెందిన భారీ క్రేన్ ని సింగరేణి సంస్థ కోటి 74 లక్ష రూపాయలు తో కొనుగోలు చేసి నా క్రేన్ ని ప్రారంభించారు. ఇప్పుడు వరకు సింగరేణి కాలరీస్ సంస్థలో ఇంత అతిపెద్ద క్రేన్లు రావడం మణుగూరుకే గర్వకారణంగా మారింది. ఈ సందర్భంగా జీఎం రామచంద్ర మాట్లాడుతూ.... సింగరేణి సంస్థలో వృత్తిపరంగా అదనపు శక్తి చేకూరే విధంగా అతిపెద్ద క్రేన్లను వినియోగంలోకి తెస్తున్నట్లు ఆయన తెలిపారు. భారీ క్రేన్ వినియోగంలో అనుభవజ్ఞులైన వృత్తి నైపుణ్యతను జోడించి ఎలాంటి ప్రమాదాలకు అవకాశం ఇవ్వకుండా పూర్తి రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో ఏజీఎం వెంకటేశ్వరావు ఏరియా ఇంజనీర్ శ్రీనివాస్ ఏరియా రక్షణ అధికారి వెంకటరామారావు మిగతా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో జైలులో వివింగ్ యూనిట్‌ను ప్రారంభించిన డీజీ డా.సౌమ్యమిశ్రా



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా కేంద్ర కారాగారంలో వివింగ్ యూనిట్ ను జైళ్ళ శాఖ డీజీ సౌమ్యమిశ్రా సోమవారం ప్రారంభించారు. జిల్లా జైలును డీజీ సౌమ్యమిశ్రా, ఐజి సంపత్, జిల్లా ఇంచార్జి పోలీసు కమిషనర్ సింధూశర్మలు సందర్శించారు. ఈ సందర్భంగా వరంగల్ కేంద్ర కారాగారంలో ఉన్న వివింగ్ యూనిట్‌ను జిల్లా జైలుకు తరలించగా దానిని డీజీ సౌమ్యమిశ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జైలులో ఖైదీలు తయారుచేసిన బట్టలు, టవల్స్,న్యాపికిన్, బెడ్ షీట్స్ లాంటివి ఉత్పత్తికి కావాల్సిన 13 మిషన్లు ఉన్నాయని తెలిపారు. గతంలో వరంగల్ లో ఖైదీలు విజయవంతంగా తయారు చేసి అమ్మకాలు చేశారని గుర్తు చేశారు. ఖైదీలలో మార్పు తేవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సాయికిరణ్, సూపరింటెండెంట్ ఆనంద్ రావు ఉన్నారు.

## బిజెపి మొండి వైఖరికి నిరసనగా మణుగూరులో ఎమ్మెల్యే నిరసన



**మణుగూరు, ఫిబ్రవరి 3( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంపై కేంద్రంలో బిజెపి పార్టీ అనుసరిస్తున్న మొండి వైఖరిలో నిరసిస్తూ పినపాక నియోజకవర్గంలో మణుగూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తూ బిజెపి పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 10 సంవత్సరాల నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో సవితి తల్లి ప్రేమ చూపుతుందని ఎమ్మెల్యే ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రధానమంత్రిని కలిసి నివేదిక కూడా అందించడం జరిగిందని అయినా తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. శనివారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకి మూలకు కూడా సరిపో నీ బడ్జెట్ ఇవ్వటం జరిగిందని ఇది చాలా అన్యాయమని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చేయాల్సిన పనులు కోసం ముందుగానే సీఎం రేవంత్ రెడ్డి ముందుగానే నివేదిక ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు అందించిన తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. ఎన్నికలు జరగబోవు రాష్ట్రాలకు అత్యధికంగా నిధులు ఇచ్చి ఎన్నికలు ముగిసిన రాష్ట్రాల్లో మొండి చేయి చూపించారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న బీజేపీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా సిగ్గుతో తలదించుకొని రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ రాష్ట్రాల పట్ల బిజెపి పార్టీ అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరికి రానున్న కాలంలో ప్రజలే బిజెపి పార్టీకి బుద్ధి చెప్పే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో బిజెపి పార్టీకి చెందిన ఎంపీ లు నియోజకవర్గాల్లో వారిని తిరగనివ్వకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్త లు ఘోరాలు చేయాలని చేయాలనిపిలుపునిచ్చారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన నరేంద్ర మోడీ మరోసారి దేశాన్ని సర్వనాశనం చేసే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కూడా నీరు కార్చేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తూ అంకెలు గారడితో బడ్జెట్ లెక్కలను చూపిస్తూ కాగితాలకే పరిమితం చేసిందని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

## సుదర్శన్ గౌడ్ జన్మదినం సందర్బంగా పండ్ల పంపిణీ



**నర్సంపేట, ఫిబ్రవరి 3(నినాదం ):** స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అధ్యక్షుడు, ప్రతిభ,వినియోగ దారుల జిల్లా అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ డాక్టర్ కిషన్, ఆర్ ఎం ఓ డాక్టర్ వీరీన్, స్వచ్ఛంద సంస్థలు మహిళా సంఘాల నాయకులతో కలిసి ఆసుపత్రి సోమవారం పేషెంట్లకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిషన్ డాక్టర్ వీరిన్ లు మాట్లాడుతూ సుదర్శన్ గారు గత 30 సంవత్సరాల నుండి విద్య వైద్యం రైతు మహిళా సంఘాలను చైతన్య పరుస్తూ ఉచితంగా ఎన్నో సేవలు అందిస్తున్నారని ఇకముందు కూడా అలాగే కొనసాగాలని కోరారు. తర్వాత సంజీవిని అనాధ ఆశ్రమంలో ఆ సంస్థ నిర్వాహకులు డాక్టర్ మోహన్ రావు వినోద గారలతో కలిసి విద్యార్థులకు కూడా పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, జిల్లా వినియోగదారుల విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగిల్లి సారంగం, పి డి నాడెం సాంబయ్య, యన్ ప్రమోద్ వెంకట్ రామ్ నర్సయ్య,నైపుణ్య శిక్షకురాలు నాడెం లక్ష్మి ,పి అన్నపూర్ణ, గిరగాని శ్వేత, షరీఫా సి హెచ్ జయ మరియు ఆస్పత్రి సిబ్బంది అనాధాశ్రమం సిబ్బంది పాల్గొన్నారు

## నాటుసారా స్థావరాలపై దాడులు

### - ఎనిమిది మందిపై కేసు నమోదు

### - 46 లీటర్ల నాటుసారా 150 కేజీల పంచదార స్వాధీనం



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ములుగు,వెంకటాపురం మండలాల్లో పోలీస్, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా నాటుసారా తయారీ స్థావరాలపై మూకుమ్మడి దాడులు నిర్వహించారు. నాలుగు ఎక్సైజ్ టీంలు, సివిల్ పోలీస్‌లు కలిసి సంయుక్తంగా సోమవారం ములుగు మండలం మల్లంపల్లి, జకారం, అబ్బాపూర్, శ్రీరాములపల్లి, వెంకటపురం మండలం ఎంచన్ చర్లపల్లి, మల్లయ్యపల్లి, నల్లగుంట గ్రామాల్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 46 లీటర్ల నాటుసారా, 150 కేజీల పంచదార, 4 కేజీల యేస్టు, 1300 లీటర్ల బెల్లం పానకం, మూడు మొబైయిల్స్‌ను స్వాధీనం చేసుకుని, ఎనిమిది కేసులు నమోదు చేసి ఎనిమిది మందిని తహశీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో హైదరాబాద్ ఎస్టిఎఫ్ బి టీమ్ లీడర్ ప్రదీప్‌రావు, ఎస్సై బాలరాజు, ములుగు ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ సుధీర్ బృందం, డిటిఎఫ్ భూపాల్‌పల్లి రాజ సమ్మయ్య, లింగయ్య బృందం, ఎసీ ఎన్ ఫోర్స్‌మెంట్ సీఐ రజిత బృందం, వెంకటపురం ఎస్సై బృందం నాటుసారా బట్టీలపై దాడులు నిర్వహించారు. నాటుసారా బట్టిలపై దాడులు నిర్వహించడం పట్ల ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి సిబ్బందిని అభినందించారు.

## జిల్లా టీజీవో డైరీ ఆవిష్కరించిన కలెక్టర్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీజీవో సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా అభివృద్ధిలో గొప్ప పాత్ర పోషిస్తున్నారని అధికారులను ప్రశంసించారు. రాబోయే ఎలక్షన్లలో ఎలాంటి లోపాలు లేకుండా మరింత కష్టపడి పని చేయాలని రాష్ట్రంలోనే ములుగు జిల్లాకు ప్రత్యేక పేరు తీసుకురావాలన్నారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు, ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, టీజీవో జిల్లా అధ్యక్షులు ఏం సంపత్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల జీవన్ కుమార్, సహాధ్యక్షులు ఆర్ రామకృష్ణ, కోశాధికారి ప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కే కొమురయ్య, బి శ్రీనివాస్, కె శిరీష, ఎం రాజు, ఎస్ వెంకటరమణ, దేవరాజ్, జితేందర్ రెడ్డి, శైలజ, యశ్వంత్, శంకర్, శ్రీకాంత్, బాలయ్య, నరసింహ, సారంగపాణి, రఫీక్, రహీం, రాజ్ కుమార్, రాజేశ్వరరావు, రహీం అహ్మద్, రంజిత్, దేవేందర్ రావు, రాజు, మాధవి శీతల్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కేంద్ర బృందం పర్యటన




**మంగపేట, ఫిబ్రవరి 3 ( నినాదం న్యూస్ ) :** మండల కేంద్రంలోని మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మండలంలోని చెరుపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ బృందం ( కేంద్ర బృందం) డాక్టర్ మురుగేషన్ , డాక్టర్ సెంథిల్ కుమార్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలు, మందులు, కల్పిస్తున్న వసతులపై, గర్భిణీలు, బాలింతలు వారికి అందే సేవలు గురించి మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.అఖిలను, చెరుపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంకు సంబందించిన విషయాలను డాక్టర్ తరుణ్, డాక్టర్ మనోజ్ కుమార్ లను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉపకేంద్రంలపై తాము చేసిన అధ్యాయాన్ని కేంద్రానికి సమర్పిస్తామని పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ బృందం ( కేంద్ర బృందం) డాక్టర్ మురుగేషన్ , డాక్టర్ సెంథిల్ కుమార్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కలకలలాడిన కాళేశ్వరం



**భూపాల్‌పల్లి, ఫిబ్రవరి 3, (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం సోమవారం భక్తులతో కళకళలాడింది. వసంత పంచమి( సరస్వతి అమ్మవారి జన్మదినం )ని పురస్కరించుకొని ఉదయం నుండే మహారాష్ట్ర చత్తీస్గడ్ తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు కాలేశ్వరం క్షేత్రానికి చేరుకొని గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. శ్రీ కాలేశ్వరం ముక్తేశ్వర స్వామికి అభిషేకం అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న శ్రీ మహా సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, పిల్లలకుఅక్షరభ్యాస కార్యక్రమాలునిర్వహించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు పలు జాగ్రత్తలు తీసుకున్నారు.

## బస్సులో సీట్ల కోసం కుమ్ములాట

**మహాదేవపూర్ ఫిబ్రవరి 3, ( నినాదం న్యూస్):** ఆర్టీసీ బస్సులో సీటు కోసం మహిళల కొట్లాట సంచలనం అవుతుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో ని బస్టాండ్ లో ఆర్టీసీ బస్సులో సీటు కోసం మహిళ లు బస్టాండ్ లోనే జుట్లు పట్టుకొని కొట్లాడిన తీరు పలువురిని నివ్వెరపరిచింది. చాల సేపటి వరకు ఫ్రీ బస్సు రాకపోవడంతో ఫ్రీ బస్ కోసం చాలామంది ప్రయాణికులు బస్టాండులో వేచి చూస్తున్నారు చాలాసేపటి తర్వాత ఒక బస్సు రావడంతో ఆ బస్సులో సీటు కోసం ఒకేసారి ప్రయాణికులు ఎగబడి సీట్ల కోసం ప్రయత్నించి జుట్లు పట్టుకుని కొట్టుకున్నారు. కాలేశ్వరం క్షేత్రంలో జరిగిన ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

# క్రీడలు మానసిక ఒత్తిడిని దూరం చేస్తాయి

### -భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే




**భూపాలపల్లి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** పోలీసు ఉద్యోగం శారీరక శ్రమతో పాటు మానసిక ఒత్తిడితో కూడుకుందని దానిని అధిగమించేందుకు క్రీడలు దోహదం చేస్తాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. అనునిత్యం పోలీసు విధులలో నిరంతరం పనిలో నిమగ్నమైన జిల్లా పోలీసులకు ఆటవిడుపుగా జిల్లా పోలీసు వార్షిక క్రీడలు నిర్వహించడంతో పాటు, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లాలోని వివిధ శాఖలకు, యువతకు క్రికెట్ పోటీలను ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా అటవీ శాఖ అధికారి, నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి పాల్గొని పోలీసు క్రీడలను ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ మైదానంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ రత్నం ఆధ్వర్యంలో 4 బృందాలు పరేడ్ ను నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనాన్ని అందజేశారు. స్పోర్ట్స్ ప్రారంభమైనట్లు తెలియజేస్తున్నటువంటి శాంతి కపోతాలను, బెలూన్లను గాలిలోకి వదిలి, జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు, పోలీసు క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ క్రీడల ద్వారా ఐకమత్యం, టీమ్స్ స్పిరిట్, క్రమశిక్షణ అలవడుతాయని, ఇలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనడం వివిధ శాఖలు, ఉద్యోగుల మధ్య సఖ్యత పెరిగి, విధులలో కలిసిమెలిసి పనిచేస్తూ ఉండడం జరుగుతుందని తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో పోటీలలో ఆడాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా క్రీడల నిర్వహణ జరుగుతుందని ఎస్పి గారు తెలిపారు. మరో మూడు రోజులు ఈ క్రీడలు కొనసాగుతాయని అన్నారు. అనంతరం నవీన్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు శాఖ క్రీడలు నిర్వహించడం సంతోషమని, ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. ఇలాంటి క్రీడా పోటీల లోనే ప్రతి ఒక్కరి ప్రతిభ కనబడుతుందని తెలియజేశారు. అనంతరం వాలీబాల్, క్రికెట్, క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్ భూపాలపల్లి, చిట్యాల, మాహదేవ్ పూర్, సిఐలు నరేష్ కుమార్, మల్లేష్ రామచంద్రరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, రత్నం, కిరణ్, శ్రీకాంత్ జిల్లా పరిధిలోని ఇన్స్పెక్టర్లు ఎస్సైలు, వివిధ శాఖల క్రీడాకారులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడిని పరామర్శించిన మోకు దెబ్బ రమేష్ గౌడ్



**నర్సంపేట, ఫిబ్రవరి 3(నినాదం న్యూస్):** నర్సంపేట డివిజన్ చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మంద నరేందర్ గౌడ్ వృత్తి రీత్యా తాటి చెట్టు ఎక్కి దిగుతుండండగ ప్రమాదవషాత్తు సోమవారం కింద పడటం జరిగింది. గింతో నరేందర్ గౌడ్ నడుము విరగడంతో పాటు వెన్నముఖ ప్రమాదం జరిగింది. నరేందర్ గౌడ్ తాటి చెట్టు పై నుంచి కింద పడగానే సమీపంలోని తోటి గీత కార్మికులు, కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది.నరేందర్ గౌడ్ ను పరీక్షించిన హాస్పిటల్ వైద్యులు అతని పరిస్థితి విషమంగా ఉన్నదనంతో హైదరాబాద్ కు తరలించడం జరిగింది. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నరేందర్ గౌడ్ ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పరామర్శించడం జరిగింది. ప్రభుత్వం వెంటనే గాయపడిన నరేందర్ గౌడ్ కు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం వెంటనే లక్ష రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నెక్కొండ మండలం మోకు దెబ్బ అధ్యక్షులు లింగాల వెంకన్న గౌడ్, బీరబోయిన శ్రీనివాస్ గౌడ్, మంద ప్రశాంత్ గౌడ్,దూపాటి ప్రకాష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,బీరబోయిన గోపి గౌడ్, మంద యాకయ్య గౌడ్, కలాం ఫౌండేషన్ అధ్యక్షులు బాషామియా, మంద యాకయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** మారుతున్న జీవన శైలి, అలవాట్లు క్యాన్సర్ వ్యాధికి కారణం అవుతున్నాయని, క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం కాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన, పొగాకు సిగరెట్లు తాగడం వలన కాన్సర్ వస్తుందన్నారు. కొన్ని క్యాన్సర్లలో లక్షణాలను కూడా గుర్తించడం వీలుకాదని తెలిపారు. ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ రోహిణి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పేషెంట్లు తదితరులు పాల్గొన్నారు.

**రాయినిగూడెం పీహెచ్‌సీలో...**

ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ క్యాన్సర్స్ డే సందర్భంగా మండలంలోని రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుల్లో పాల్గొన్న చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ మాట్లాడుతూ పొగాకు, గుట్కాలు, సిగరెట్లు, గంజాయి తీసుకోవడం వలన క్యాన్సర్ వస్తుందని, వీటికి దూరంగా ఉండాలన్నారు. క్యాన్సర్ ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే వ్యాధి నుండి బయట పడవచ్చని, ఆరోగ్యవంతమైన ఆహారపు అలవాట్లతో పాటు ప్రతి రోజు వ్యాయామంతో ఎటువంటి జబ్బులు రాకుండా చూసుకోవచ్చన్నారు. అనంతరం ఉచిత న్యాయం ఎలా పొందాలో వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డా. డి. ప్రసాద్, వి. సత్యకుమారి, సిహెచ్ అన్నపూర్ణ, వి సుజాత, టీ. నిర్మల మేరీ, తదితరులు పాల్గొన్నారు.

# వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



**మంగపేట, ఫిబ్రవరి 3 ( నినాదం న్యూస్ ) :** లక్షలాది డప్పులు, వేలాది గొంతుల గోడ పత్రాలను, కరపత్రాలను మండల కేంద్రమైన మంగపేటలో ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల సురేష్ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా నాయకులు మండల ఇంచార్జి వెంపెల్లి శంకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ నడి బొడ్డున రాష్ట్ర ప్రభుత్వం మాదిగల వైపు చూసే విదంగా చిర్రలు, చిటికెలు, పుల్లలతో, డప్పులతో హైదరాబాద్ రాజధానిలో ఎన్నడూ జరగని రీతిలో మంద కృష్ణ మాదిగ పిలుపుకు మాదిగ, మాదిగ ఉపకులాలను ఏకం చేసి ఎర్రని ఎండలో గుండెమీద డప్పు పెట్టి కొట్టడానికి మాదిగలు సిద్ధం అవుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయాలని, లేకుంటే రాబోయే రోజులల్లో తగిన గుణపాఠం చెప్పుతామని, మంద కృష్ణ మాదిగ మాటకు లోబడి మాదిగలం కట్టుబడి ఉంటామన్నారు. సమాజంలో గిరిజన సంఘాలు, మేధావులు, విద్యార్థి సంఘాలు ప్రతి ఒక్కరు ఎస్సి వర్గీకరణ అమలు చేయాలని మద్దతుగా పలుకుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంపెల్లి సమ్మయ్య మాదిగ, లంజపెల్లి ముత్యాలు మాదిగ, సీనియర్ నాయకులు నైనారపు కేశవులు మాదిగ, ఎల్పీ.శ్రీను మాదిగ, జర్నలిస్ట్ ఫోరమ్ మండల అధ్యక్షులు యాసం హరీష్, ఎల్పీ.రవి కుమార్, ఎల్పీ.సారయ్య, ఎల్పీ.ఆదినారాయణ, గోనె కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# వేల గొంతులు, లక్ష డప్పుల పోస్టర్ విడుదల



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం న్యూస్):** ఎస్సీ వర్గీకరణ సాధనకై ఫిబ్రవరి 7న తలపెట్టిన వేల గొంతులు లక్ష డప్పుల మహాసభను విజయవంతం చేయాలని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో లక్ష డప్పులు మహా ప్రదర్శన పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంతెన చిరంజీవి మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటానికి హైదరాబాదులో ఈనెల 7వ తేదీన ఏర్పాటుచేసిన సభకు మండలం నుంచి పెద్ద ఎత్తున మాదిగలు, ఉప కులాలు, డప్పు కళాకారులు తరలిరావాలని కోరారు. ప్రతి ఇంటి నుంచి ఒక డప్పు తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్యక్షులు చిట్యాల సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల మహేష్, ఉపాధ్యక్షులు చిపెల్లి చిన్ని, గద్దల రమేష్, నీలాల రాజు, నీలాల సమ్మయ్య, సతీష్, రాఖీ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాపై స్పెషల్ డ్రైవ్




**మహాముత్తారం, ఫిబ్రవరి 03 (నినాదంన్యూస్):** రానున్న వేసవిలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యల్లోబాగంగా అధికారులు గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఇందులోబాగంగా సోమవారం మహాముత్తారం గ్రామపంచాయతీ పరిధిలో ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ అధికారులు నీటి సరఫరాను పరిశీలన చేశారు. గ్రామపంచాయతీ పరిధిలోని ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకులు, చేతిపంపులు, బోర్‌వెల్ మోటారు, మంచినీటి బావులను పరిశీలించారు. అలాగే మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా అయ్యే నీటి సామర్థ్యాలను తనిఖీ చేశారు. రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని, గ్రామాల్లో పరిశీలన చేసిన నివేదికను జిల్లా అదికారులకు అందజేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రమేష్, పంచాయతీ కార్యదర్శి వేణుతో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షులు రవికుమార్ ను సన్మానించిన రాణా



**నర్సంపేట, ఫిబ్రవరి 3(నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ సంఘటనా పర్వ్ 2024 ఎన్నికల నియామావళి ఆధారంగా రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ వరంగల్ జిల్లా అధ్యక్షునిగా శ గంట రవికుమార్ సోమవారం నియమించడం జరిగింది. వరంగల్ జిల్లా అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన గంట రవికుమార్ గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బీజేపీ అధ్యక్షులు, బీజేపీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, యువమోర్చా నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## వేల గొంతులు - లక్ష డప్పుల ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**నర్సంపేట, ఫిబ్రవరి 3(నినాదం ):** నర్సంపేట డివిజన్ లోని ఖానాపురం మండల కేంద్రంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించబోయే "లక్షల డప్పులు - వేల గొంతుల" వాల్ పోస్టర్ ను సోమవారం ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం ఎమ్మార్పిస్ మండల కన్వీనర్ గాదె సందీప్ మాదిగ,ప్రస్తుత మండల ఇంచార్జి నేలమారి నాగరాజు గారి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ఎంఎస్పీ పార్టీ అధ్యక్షులు కల్లేపల్లి ఇన్చార్జి,రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ మాదిగ హాజరై ప్రశాంగించారు.ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 07 న హైదరాబాద్ లో జరుగు లక్షల డప్పులు - వేల గొంతుల మాదిగల భారీ సాంస్కృతిక మహా ప్రదర్శనకు మండలంలో ఉన్న ప్రతి మాదిగ బిడ్డలు పార్టీలకు అతీతంగా తరలిరావాలన్నారు.ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ సామాజిక న్యాయమని, సబ్బండ వర్గాల ప్రజలు,ప్రజాస్వామిక వాదులు మద్దతు తెలుపుతున్నారన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై ప్రతి మాదిగ డప్పును భుజాన వేసుకొని సిద్ధపడి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అందె రవి మాదిగ,యాసారపు సోమయ్య మాదిగ, మాజీ సర్పంచ్ కొడారి రవి మాదిగ,జోరుపోతుల వెంకటేశ్వర్లు, బత్తిని నరసయ్య, సొసైటీ డైరెక్టర్ చిన్న పెల్లి సుధాకర్,వేల్పుల యాకయ్య,సోమారపు రవి మాదిగ, బొల్లం వీరస్వామి, బత్తిని రుద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌ను స్పోర్ట్స్ హబ్‌గా మారుస్తాం

● ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 - జీడిమెట్ల డివిజన్లోని సెయింట్ మోసెస్ హై స్కూల్ వేదికగా కుత్బుల్లాపూర్ మండలం స్కూల్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లిటరరీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ - 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, సీనియర్ వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మారెడ్డ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మానసిక పరిపక్వతతో పాటు శారీరక దృఢత్వం పెంపొందుతుందన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో మరిన్ని క్రీడా మైదానాలను ఏర్పాటు చేసి క్రీడా హబ్ గా మార్చుటకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభ సూచికగా బెలూన్లను గాలిలోకి వదలడంతో పాటు జెండాను ఆవిష్కరించారు. ఈ



కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారి జెమిని కుమారి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, అసిస్టెంట్ ఎంఈవో రమేష్, స్టేట్ ప్రెసిడెంట్ ఎస్. ఎన్.రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు సిహెచ్.మల్లేశం,



వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ ముంతాజ్ అలీ, గిరి, రాజు, కుత్బుల్లాపూర్ రికగ్నైజ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ చైర్మన్ శివయ్య, ప్రెసిడెంట్ సీహెచ్.మహేష్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన



**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి3(నినాదం న్యూస్):** తెలంగాణపై వివక్ష చూపి నిధుల కేటాయింపులు అన్యాయం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాపితంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. టిపిసిసి ఆదేశాల మేరకు మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్ బాగ్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో భారీగా నాయకులు, కార్యకర్తలు హాజరై నినాదాలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెలంగాణకు సరైన విధంగా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్ జితేంద్రనాథ్ నాయకులు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సతీష్ కుమార్, బి కే శ్రీనివాస్ లక్ష్మీకాంత్ రెడ్డి గుండా నిరంజన్, రాందాస్ సంతోష్ ముదిరాజ్ డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్ వైనాల ప్రవీణ్ వినోద్ యాదవ్ ఉమేష్ సింగ్ పంజాబ్ శ్రీనివాస్ యాదవ్ సయ్యద్ మబ్బు బాబు సత్యనారాయణ శ్రీరామ్ కన్నా ఇస్త్రారీ, చెన్నారెడ్డి కన్నెమల్ల నాగరాజు ప్రభ, శారద,ఆశా, అర్వరాజు, ప్రసాద్ యాదవ్, వెంకటేశ్వరరావు బాలరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామి దేవస్థానం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద గాజులరామారం 125 డివిజన్ మెట్కానిగూడ రాజీవ్ గాంధీ నగర్ లోని శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాజులరామారం ప్రజల ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్న శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ఆలయ కమిటీ సభ్యులకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుస శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు పాండు యాదవ్, మల్లేష్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, గోపాల్ యాదవ్, నాగేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, ఎస్. గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణికి 61 ఫిర్యాదులు



**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి 3(నినాదం న్యూస్):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలు స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (61) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గార్వి వేడుకల్లో పాల్గొన్న విజయ్ రామ్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ "ఏ" లో నిర్వహించిన గ్యార్వి వేడుకలకు 125 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి. విజయ్ రామ్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు హాజరై ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో సుంకరి శివ ముదిరాజ్, చందు గౌడ్, పుల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకట్ ముదిరాజ్, నిర్వాహకులు హాజీ ఖయ్యాం బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్పీని కలిసిన నర్మద కిష్టప్ప

**కొడంగల్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** బిఆర్ ఎస్ పార్టీ నేత డా" ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ను కొడంగల్ నియోజకవర్గ బిఆర్ ఎస్ నాయకురాలు నర్మదకిష్టప్ప సోమవారం హైదరాబాద్ లో కలిశారు. బిఎస్పి పార్టీ నుండి గత కొన్ని మాసాల క్రితం బిఆర్ ఎస్ పార్టీలో



చేరిన అనంతరం మొదటిసారి ఆర్ ఎస్పీ ప్రవీణ్ కుమార్ ను కలవడం జరిగినట్లు ఆమె తెలిపారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి నాయకత్వం లో పార్టీ బలోపేతానికి కృషిచేయనున్నట్లు ఆమె ఆరెస్పీతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్ళాలని ఆరెస్పీ సూచించినట్లు ఆమె అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించేందుకు నరేందర్ రెడ్డి తో కలిసి పనిచేయాలని ఆరెస్పీ సూచించినట్లు నర్మదకిష్టప్ప పేర్కొన్నారు.

## తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఎందుకు?

● కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష చూపి నిధుల కేటాయింపు లో మోడీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేశారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి కేంద్ర ప్రభుత్వ విధానాలను తప్పుపట్టారు. బడ్జెట్ కి టైపులో తెలంగాణకు చేసిన అన్యాయానికి నిరసనగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణపై ఉన్న వివక్ష స్పష్టంగా కనిపిస్తుందని ఆయన విమర్శించారు. తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించక నిర్లక్ష్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ వల్ల సామాన్యులకు లబ్ధి చేకూర పోగా రాష్ట్రం అడిగిన నిధులకే ఎలాంటి కేటాయింపులు జరగలేదని మండిపడ్డారు. రాష్ట్రం నుంచి



గెలిచిన 8 మంది బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ కేంద్రం నుంచి తెచ్చింది ఏమీ లేదని ఆరోపించారు. ఈ కార్యాక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మీ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ యువజన నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, జీహెచ్ఎంసీ 8 డివిజన్ల అధ్యక్షులు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా షేక్ రఫియా బేగం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిరా, మరియు నియోజకవర్గ సీనియర్ నాయకులు, సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ చీఫ్ విప్ బిర్లా ఐలయ్యకు ఘన సన్మానం



**మహేశ్వరం ఫిబ్రవరి 3(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ అండ్ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆయన కు చీఫ్ విప్ ఐలయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్దలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతి దేవి పూజలు



**మహేశ్వరం, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో చదువుల తల్లి సరస్వతీ దేవి పుట్టినరోజు సందర్భంగా వసంత పంచమి వేడుకలను స్థానిక శ్రీ కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి. ప్రవీణ్, యాజమాన్య బృందం, అధ్యాపకులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



**కొడంగల్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** బొంరాస్ పేట్ మండల కేంద్రంలోని రెయిన్ బో పాఠశాలలో,దుద్యాల మండల కేంద్రంలోని నేతాజీ విద్యానికేతన్ పాఠశాలలో, పలు పాఠశాలలలో వసంత పంచమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతీ దేవి ఫోటోకు పూలమాలలు వేసి,ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి రాఘవేందర్ యాదవ్ మాట్లాడుతూ, విద్యతోనే ప్రగతి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘు, అన్వర్,పార్వతి,స్వరూప కవిత,శ్వేత,పద్మ,జయశ్రీ, యాదమ్మ,నవనీత,శ్రీవాణి, అపర్ణ,శ్రీలత,సన,అర్చన, అనూష తదితరులు పాల్గొన్నారు.

**నవీన ఆదర్శ హైస్కూల్లో..**

పంచమి సరస్వతి దేవి జయంతి పురస్కరించుకొని నవీన ఆదర్శ హైస్కూల్లో విద్యార్థులకు ఉచిత అక్షరభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతి దేవి పూజ నిర్వహించి విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ డి వెంకటయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ ,వైస్ ప్రిన్సిపల్ సంతోష, ఉపాధ్యాయల బృందం , విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొని ఘనంగా సరస్వతి దేవి జయంతిని నిర్వహించారు. ఈరోజు అక్షరాభ్యాసం నిర్వహించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుంది అని ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ తెలిపారు.

## పారిశ్రామిక పార్కుకు భూములు ఇచ్చే రైతులకు

# నష్టపరిహారంతో పాటు ఇంటి స్థలం

**కొడంగల్, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** పారిశ్రామిక పార్క్‌కు భూములను ఇచ్చేందుకు సమ్మతి ఇచ్చిన రైతులకు నష్ట పరిహారం తో పాటు అప్రూవ్ లేఅవుట్ ప్రకారం ఇంటి స్థలాలను ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో పారిశ్రామిక పార్క్ కోసం అసైన్డ్ భూములకు సంబంధించి దుద్యాల్ మండలం హకీమ్ పేట్ గ్రామ రైతులతో కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఫారమ్-సి నోటిఫికేషన్ జారీచేసిన 60 రోజులకు సమ్మతి అవార్డు కోసం జారీ చేయబడిందన్నారు. పేర్కొన్న వ్యవధిలో భూసేకరణలో ఏవైనా అభ్యంతరాలు తదితర అంశాలపై జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశంలో కూలంకుశంగా చర్చించడం జరిగిందని, 218 మంది రైతులకు సంబంధించి హకీం పేట గ్రామంలో మొత్తం 351 ఎకరాల భూమి ఉందని దీనిపై రైతులతో చర్చ నిర్వహించి రైతుల సమ్మతాన్ని పొందినట్లు కలెక్టర్ తెలిపారు. సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఒకే దఫాలో చెక్కుల ద్వారా నష్ట పరిహారాన్ని చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎలాంటి అపోహలకు తావునివ్వకూడదని ఆయన అన్నారు.



ఎకరానికి 20 లక్షలు, 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, అర్హతల మేరకు ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్. తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్. అసిస్టెంట్ కలెక్టర్ ట్రైనీ ఉమా హారతి. టిజిఐఐసి జోనల్ మేనేజర్ ఓ.వి.టీ. శారద. అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమ సుల్తానా. దుద్యాల తహసిల్దార్ కిషన్, హకీంపేట రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 10న నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

● కలెక్టర్ నారాయణ రెడ్డి

**రంగారెడ్డి, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** ఈనెల 10న నిర్వహించే నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బదీగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికి తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు చేయించాలన్నారు. ఈ మేరకు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో అల్బెన్ డజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కరపత్రాలు, గోడప్రతులను కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నులి పురుగుల వల్ల పిల్లలలో ఎదుగుదల లోపించడం, మందబుద్ధి, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి



రుగ్మతలకు వారు లోనవుతారని అన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతియేటా రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 10వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని వసతి గృహాలు, విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, కిశోర బాలబాలికల సంఖ్యకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి అల్బెన్ డజోల్ మాత్రలు పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన 8 లక్షల 60 వేల 696 మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం నూటికి నూరు శాతం విజయవంతమయ్యేలా వైద్య, విద్యాశాఖతోపాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సంగీత, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వేంకటేశ్వర రావు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహరాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

● మాజీ ఎంపీ మాజీ మంత్రి కాంగ్రెస్ రవీందర్ నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్

**మహేశ్వరం, ఫిబ్రవరి 3 ( నినాదం న్యూస్) :** సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని మాజీ ఎంపీ మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ డిమాండ్ చేశారు. సోమవారం యాకుత్ పురా నియోజకవర్గం సైదాబాద్ మండలం ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని వినయ్ నగర్ తన నివాసం నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ మాట్లాడుతూ... భారతదేశంలో 15 కోట్లు జనాభా గల బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 న దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బంజారా జాతి వారు 29 రాష్ట్రాలలో లంబాడ భాషలో మాట్లాడగా



వారిని ఏకం చేసి బంజారాల సమాజాభివృద్ధికి కృషిచేసిన సేవాలాల్ మహారాజ్ సేవలు మరువలేనివన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా దేశంలోని అన్ని తండాల్లో భవాని మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాల వద్ద సాంప్రదాయాలతో పెద్ద ఎత్తున మహా బోగ్ బండార్ పూజలను నిర్వహించుకుంటారని, అట్టి రోజును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు తమిళనాడు బంజారా సంఘం అధ్యక్షులు రామావత్ రవి నాయక్, జోజి నాయక్, కార్యకర్తలు అభిమానులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల అభివృద్ధి సీఎంతోనే సాధ్యం

● ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**మహేశ్వరం, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** బీసీ వెల్ఫేర్ సంస్థ సమీకతంగా గీత కార్మికుల అభివృద్ధి రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ బద్యా నాద్ చౌహాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నుండి మంజూరైన కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీడీవో పద్మావతి, బీసీ వెల్ఫేర్ మాధవరెడ్డి రవీందర్ రెడ్డి పెద్దలు నాయకులతో కలిసి మాడ్గులలో గీత కార్మికులకు రెండో విడత 280 కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ చేశారు. అనంతరం సిఐ చౌహాన్ ఎమ్మెల్యే కు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే ఎక్సైజ్ సిఐ చౌహాన్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలు నాయకులు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్, రెవెన్యూ బాధిత కుటుంబాల రిలే నిరాహార దీక్ష



**జమ్మికుంట, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని సర్వేనెంబర్ 465 4 లోగల ఆరు గుంటల భూమిని రెవెన్యూ అధికారులు పోలీస్ అధికారులు కలిసి ఇతరులు కబ్జా చేసిన పట్టించుకోవడం లేదంటూ బాధిత కాటిపల్లి లక్ష్మి కుటుంబం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆ కుటుంబీకులకు సామాజిక కార్యకర్త షేక్ సాబీర్ అలీ, దళిత సంఘం నాయకులు అంబాల రాజు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాటిపల్లి లక్ష్మి కి చెందిన ఆరు గుంటల భూమిని పోలీస్ మాజీ అధికారి ఏనుగు జైపాల్ రెడ్డి అక్రమంగా కబ్జా చేసి బెదిరింపులకు పాల్పడుతున్నాడని, ఈ విషయాన్ని పోలీస్ రెవెన్యూ అధికారులకు చెప్పినప్పటికీ లంచాలకు కక్కుర్తి పడి పట్టించుకోవడంలేదని తెలిపారు. హుజురాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలో జమ్మికుంట పట్టణంలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాకు గురైన విషయాన్ని ఉన్నత అధికారులకు కలిసి ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడంలేదని షేక్ సాబీర్ అలీ పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి కోర్టు ద్వారా పూర్తి ఆధారాలు ఉన్నప్పటికీ కబ్జాదారులు విచ్చలవిడిగా రెచ్చిపోతున్నారని వీరికి న్యాయం జరిగేలా పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల బాధిత కుటుంబానికి అండగా ఉంటూ పాదయాత్ర ద్వారా ముఖ్యమంత్రిని కలిసి ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

### న్యూ మిలీనియం ప్లే స్కూల్‌లో

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



**జమ్మికుంట, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం ప్లే స్కూల్ లో వసంత పంచమి ని పురస్కరించుకొని విద్యార్థుల చేత సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ముసిపట్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, పాఠశాలకు వెళ్లాలంటే విద్యార్థులు వణికి పోతారని ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక నైపుణ్యం అభివృద్ధి చెందుతున్నందున విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యను బోధించాలని ఉద్దేశంతో మిగతా పాఠశాలలకు దీటుగా న్యూ మిలీనియం ప్లే స్కూల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థులను సర్వతో ముఖాభివృద్ధి దిశగా ప్రయాణించే విధంగా విద్యాబోధన చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. పాఠశాలను స్థాపించినప్పటి నుండి ప్రతి సంవత్సరం ప్లే స్కూల్లో వసంత పంచమిని పురస్కరించుకొని అక్షరాభ్యాస కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుందని దీనికి సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లలు తమ విద్యాభ్యాసాన్ని ప్రారంభించడమే కాకుండా భవిష్యత్తులో విజయం సాధించే మార్గంలో ముందడుగు వేయడానికి ఆస్కారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ తరహా కార్యక్రమాలు చిన్నారుల్లో విద్యపై ఆసక్తిని పెంచేందుకు నిర్వహిస్తున్న సేవలకు ప్లే స్కూల్ నిదర్శనమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లే స్కూల్ ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి హై స్కూల్ ప్రిన్సిపాల్ విశ్వనాథరెడ్డి ఉపాధ్యాయులు లావణ్య అజార్ కిరణ్ సతీష్ శివకుమార్ స్వప్న మహేశ్వరి మానస తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతీ శిశుమందిర్‌లో ఘనంగా “అక్షరాభ్యాసం”

### -వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ




**జమ్మికుంట, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** వసంత పంచమి ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ లో వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. వసంత పంచమి పురస్కరించుకొని హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి ఏడాది మాఘ మాసంలో శుద్ధ పంచమి రోజున వసంత పంచమిని జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున సంగీతం, కళలకు దేవత అయిన సరస్వతీ దేవిని ప్రత్యేకంగా పూజిస్తారు. ఈ పవిత్రమైన రోజే సరస్వతీ దేవి జన్మించినట్లు పురాణాల ద్వారా తెలుస్తుంది. ఈ పండుగ పర్వదినాన ప్రతి ఒక్క పాఠశాల, కళాశాలతో పాటు ప్రముఖ బాసరలోని సరస్వతీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈరోజున సరస్వతీ దేవిని పూజించిన వారికి ఎంతో పుణ్యం లభిస్తుందని నమ్ముతారు. అంతేకాదు పిల్లలకు ఈరోజున అక్షరాభ్యాసం చేయించడం వల్ల వారు త్వరగా పురోగమిస్తారని, ఇంట్లో కూడా సానుకూల శక్తి ప్రవాహం పెరుగుతుందని, మనసు ఏకాగ్రతతో ఉంటుందని నమ్ముతారు.వసంత పంచమి రోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేసి వారి విద్యాభ్యాసం మొదలుపెడితే వారు ఉన్నత విద్యావంతులు అవుతారనే నమ్మకంతో ఈ రోజున చిన్న పిల్లలకు ఆ సరస్వతి దేవి సమక్షంలో అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహిస్తారు.వసంత పంచమి ని పురస్కరించుకుని జమ్మికుంట స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిర్ స్కూలులో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పలకలు స్వీట్లు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ అధ్యక్షుడు అయితు రమేష్, ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్, కోశాధికారి రేణికుంట రాజు, ఐపిసి తంగళ్ళపల్లి రాజ భాస్కర్, జిల్లా బాధ్యులు ఆకినపల్లి శ్రీనివాస్, రావికంటి నీలకంఠం, ఆర్ సి అయిత రమాదేవి, జెర్సీ సుద్దాల శ్రీనివాస్, పాస్ట్ ప్రెసిడెంట్ అయిత సుధాకర్, వాసవి క్లబ్ సభ్యులు, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి, తదితర మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణపై వివక్ష చూపిన కేంద్రం

### -డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ,

### -నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఫిబ్రవరి 3(నినాదం న్యూస్ ):** రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా నిధుల కేటాయింపులో దక్కింది గుండు సున్నా. డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఎన్నికల స్టంట్ లో భాగంగానే బీహార్ కు బడ్జెట్లో అధిక నిధులుతెలుగు బిడ్డ అయిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తెలంగాణ పై వివక్ష చూపినారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణపై వివక్ష చూపి అన్యాయం చేయడం పట్ల పీసీసీ పిలుపుమేరకు నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని కోర్టు అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి , నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, పీసీసీ ఎస్సీ సెల్ సీనియర్ కన్వీనర్ వెన్న రాజమల్లయ్య, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎండి తాజుద్దీన్, శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, పులి ఆంజనేయులు గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కామిడి రామిరెడ్డి, పంజాల స్వామి గౌడ్, తెలంగాణపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ తమ అభిప్రాయాలను తెలియజేస్తూ..కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం చేసింది కేంద్రానికి తెలంగాణ రాష్ట్రం పన్నుల రూపంలో సంవత్సరానికి 26 వేల కోట్ల రూపాయలు చెల్లిస్తుంటే తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో చిల్లు దెబ్బ కూడా ఇవ్వకపోవడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం. తెలంగాణ రాష్ట్రంపై బిజెపి ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపు స్పష్టంగా కనిపిస్తుంది..దేశంలోని బిజెపి పాలిత రాష్ట్రాలతో పాటు ఏ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నాయో అక్కడ అధిక నిధులు కేటాయించి తెలంగాణపై వివక్ష చుపినారు. ఈ వైఖరిని జిల్లా కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**జమ్మికుంట, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలో కేంద్ర బడ్జట్ లో తెలంగాణ పై వివక్షకు నిరసనగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ ఒంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి చూపించారని బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి కూడా తెలంగాణకు రూపాయి కూడా తేకపోవడం సిగ్గు చేటని అన్నారు.ఆర్ఎస్ఎస్ డైరెక్షన్ లో రూపొందిన కేంద్ర బడ్జెట్ ప్రధాని మోడీ సమక్షంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చదివి వినిపించారని ఇదీ పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు.నిర్మలా సీతారామన్ తెలుగు కవి అయినా గురజాడ అప్పారావు గారి కవిత్వం దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని బడ్జెట్ మొదలు పెట్టి ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు నిధుల కేటాయింపుతో ముగించారని ధ్వజమెత్తారు.దేశమంటే మట్టి కాదోయ్ దేశం అంటే మనుషులోయ్ అని గొప్ప కవిత్వాన్ని మాటల్లో చెప్పి బీజేపీ ప్రభుత్వం చేతల్లో మాత్రం దేశమంటే ఎన్నికలున్న రాష్ట్రాలు, దేశమంటే బీజేపీ పాలిత రాష్ట్రాలు అన్న చందంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఇది పూర్తిగా తెలంగాణ వ్యతిరేక బడ్జెట్ అని ఆయన తెలిపారు.కేంద్రం బడ్జెట్ పేదరికాన్ని కాదు..పేదల్ని నిర్మూలించే బడ్జెట్ ఇది ముమ్మాటికీ అర్.ఎస్.ఎస్ డైరెక్షన్‌లో నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంబానీ, అదానీ, కార్పొరేట్ల కోసమే అన్నట్టుగా ఉందన్నారు. నాగపూర్‌లో ఉన్నటువంటి ఆర్.ఎస్.ఎస్ డైరెక్షన్ చేస్తే నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో చదివి వినిపించారని అన్నారు.తెలంగాణపై అత్యంత నిర్లక్ష్యంగా ఉన్న కేంద్ర బడ్జెట్ పై ఇక్కడి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ తెలంగాణ రాష్ట్రమే మీ అభివృద్ధి అజెండా అయితే ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకొని బడ్జెట్ పై ప్రధానిని కేంద్ర ఆర్థిక మంత్రిని పునరాలోచింప చేయాలని తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను వెంటనే కేటాయించాలని యువజన కాంగ్రెస్ గా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.కరీంనగర్ ప్రజలు ఎంపీగా గెలిపించి, కేంద్ర మంత్రిగా బండి సంజయ్ కి అవకాశం కల్పిస్తే కనీసం కరీంనగర్ జిల్లాకు ఒక్క రూపాయి, ఒక్క నూతన ప్రాజెక్ట్ తేలేని అసమర్థుడు ఈ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహించడం కరీంనగర్ ప్రజల దురదృష్టం అని శ్రీకాంత్ అన్నారు.ఇప్పటికైనా కళ్ళు తెరిచి కరీంనగర్ కు ఎయిమ్స్ తరహా వైద్య కళాశాల హాస్పిటల్ ఏర్పాటు చేయాలీ, కరీంనగర్ జిల్లాలో నవోదయా విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి, కరీంనగర్ జిల్లా కేంద్రంలో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి, కరీంనగర్ రైల్వే ప్రాజెక్టును వేగవంతం చేయాలి, ఎక్స్ ప్రెస్ హైవేలు అభివృద్ధి చేయాలి., నీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలీ తదితర అంశాలపై దృష్టి సారించి నిధులు కేటాయించేలా తెలంగాణ కేంద్ర మంత్రులు బాధ్యత వహించాలని కోరారు.బడ్జెట్ పై కేంద్రం తెలంగాణ రాష్ట్రం పట్ల పునరాలోచించకపోతే యువజన కాంగ్రెస్ పక్షాన పోరాటాలు తీవ్రతరం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజ కొమురయ్య, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేభూషి అజయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజ్ కుమార్, శ్రీకర్, ఆకాష్, అరుణ్, సందీప్, రణదీర్, సంతోష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలలో వసంత పంచమి వేడుకలు





**జమ్మికుంట, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని కాకతీయ హై స్కూల్ లో వసంత పంచమి వేడుకలను పాఠశాల నిర్వాహకులు అంగరంగ వైభవంగా ర్వహించారు. చదువుల తల్లి సరస్వతి దేవి పుట్టినరోజు సందర్భంగా అతి శ్రేష్టమైన ఈ రోజున పిల్లలకు విద్యాభ్యాసం చేయించినట్టయితే ఉన్నత విద్యా అవకాశాలు రావడంతో పాటు మంచి పౌరులుగా ఎదుగుతారని ఆలోచనతో పాఠశాల ప్రాంగణంలో సామూహిక అక్షరాభ్యాసం ఏర్పాటు చేసినట్లు పాఠశాల నిర్వహకులు అవిరినేని సుధాకర్ రావు తెలిపారు.జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ హై స్కూల్ లో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత చిత్రపటానికి పూలమాల సమర్పించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. వసంత పంచమి రోజున చిన్నారులకు అక్షరాభ్యాసం చేసినట్లయితే మంచి ఉన్నత చదువులు చదువుకుంటారని నమ్మకంతో అత్యంత భక్తిశ్రద్ధలతో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సరస్వతీ మాత విగ్రహానికి పూలమాల సమర్పించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం పాఠశాలలో కొలువుతీరిన సరస్వతీ మాత విగ్రహం ఎదుట చిన్నారుల చేత సామూహిక అక్షరాభ్యాసం చేశారు. భవిష్యత్తులో చిన్నారులు ఉన్నతమైనటువంటి లక్ష్యాలను సాధించాలని తల్లిదండ్రులతో పాటు వేద పండితులు ఆశీర్వదించారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం



వెల్గటూర్,ఫిబ్రవరి03(నినాదం న్యూస్):మండల ప్రజల, అయ్యప్ప భక్తుల చిరకాల వాంఛ వెల్గటూర్ మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి.కొద్ది రోజుల క్రితమే ధర్మపురి శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్థానికులు అయ్యప్ప భక్తులచే భూమి పూజ చేసిన విషయం విధితమే. దీనిలో భాగంగా వసంత పంచమని పురస్కరించుకొని సోమవారం రోజున అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆలయ నిర్మాణానికి ప్రత్యేక పూజలు,వేదమంత్రాల మధ్య ముగ్గు పోసి శ్రీకారం చుట్టారు.ఎన్నో ఏళ్ల కల కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్న మండల వాసులు,అయ్యప్ప భక్తులు ఆలయ నిర్మాణం ప్రారంభం కావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. వెల్గటూర్ మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయం నిర్మాణం కావడం సంతోషంగా ఉందని నిర్మాణానికి కావలసిన తన వంతు సహాయాన్ని ఎల్లవేళలా అందిస్తానని అన్నారు.ఆలయ నిర్మాణానికి తన వంతుగా లక్షా పదహారు రూపాయలను(1,00,016/-) ఆలయం నిర్వాహకులకు అందజేశారు.స్థానికులు ప్రముఖులువ్యాపారవేత్తలు,ప్రజాప్రతినిధులు,అయ్యప్ప భక్తులు గురు స్వాములు అందరి సహకారంతో గుడి నిర్మాణం చేపడతామని,అందరూ తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ సభ్యులు విన్నవించారు. కార్యక్రమంలో గురు స్వాములు,అయ్యప్ప భక్తులు,ప్రజలు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి అధిక ధరలు పొందాలి



**జమ్మికుంట, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** జమ్మికుంట మార్కెట్ పరిదిలోని రైతులు పండించిన పత్తిని నాణ్యతా ప్రమాణాలతో నేరుగా మార్కెట్ కు తీసుకువచ్చి అధిక ధరలు పొందాలని మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా మార్కెట్ లో తమ ఉత్పత్తులను అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని సూచించారు.సీసీఐ వారికి అమ్ముకొనే రైతులు మీ వెంట ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, తీసుకొని వచ్చి జమ్మికుంట పరిధిలో వున్నా సీసీఐ కి కేటాయించిన (08) జిన్నింగ్ మిల్లు లో అమ్ముకోవాలని తెలిపారు.రైతులకు మార్కెట్ యార్డ్ లో ఏ ధర పలికిందో మిల్లుల వద్ద కూడ అదే ధరలు ఉండేలా చూడాలని తేడా వచ్చినచో మా ద్రుష్టికి తీసుకొని వస్తే మిల్లుల పై చర్యలు తీసుకుంటామని అన్నారు.రైతులు మీరు పండించిన పత్తిని నీళ్లు చల్లకుండా తేమ శాతం తక్కువ వచ్చేల తీసుకొని వస్తే మంచి ధర లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, డైరెక్టర్ లు, కార్యదర్శి మల్లేశం మార్కెట్ సిబ్బంది, ఆడ్తిదారులు ఖరీదు దారులు, గుమస్తాలు, హమాలి, దాడువై కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం వెల్లడించిన

## బీసీ సర్వేలో పది శాతం దూదేకుల కులస్తులు



**జమ్మికుంట, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన కుల బీసీ కుల గణన సర్వే ఫలితాలను ఆదివారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారిక లెక్కలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో 56% బీసీలు ఉంటే అందులో 10.08 శాతం బీసీ ముస్లింలు ఉన్నారని అధికారిక లెక్కలు చెప్పడం జరుగుతుంది. దీని ఆధారంగా జమ్మికుంట కొత్తపల్లిలో ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. విలేకరుల సమావేశంలో మహమ్మద్ అంకూస్ మాట్లాడుతూ బీసీ దూదేకులమైన మేము రాష్ట్రంలో 10% ఉన్నామని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కడు దారిద్రంలో బ్యాండ్ మేళాలు వాయిస్తూ, పరుపులు కుడుతూ, పాత ఇనుప సామాన్ పనులు చేస్తూ, చికెన్ సెంటర్లు నిర్వహిస్తూ చాలీచాలని బ్రతుకులతో దూదేకుల కులస్తులు జీవనం కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. పేరుకే ముస్లింలు కానీ ఇప్పటివరకు ముస్లిం కార్పొరేషన్ ద్వారా వీరికి ఎటువంటి లబ్ధి జరగలేదని ఎవరైతే ఫార్వర్డ్ ముస్లింలుగా ఉన్నటువంటి ప్రభుత్వం ప్రకటించిన 2.48 శాతం ముస్లింలు ఎవరైతే ఉన్నారో వీరికి మాత్రమే కార్పొరేషన్ సౌకర్యాలు అందుతున్నాయని జనాభా పరంగా మాత్రమే 10% దూదేకుల వారు కౌంటుకు వస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మాత్రము వెనుకబడి పోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే ద్వారా ఇప్పటికీ మా బలం మా బలగం ఎంతో తెలిసిపోయిందని తెలిపారు. దీనినే ప్రభుత్వాలు గుర్తించి దృష్టిలో పెట్టుకొని దూదేకుల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వీరిని ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందేరకంగా ప్రయత్నం చేయాలని లేనియెడల ప్రభుత్వాలకు మా 10% బిసి ముస్లింలు ఎవరైతే ఉన్నారో వారికి భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ ముస్లిం నాయకులు మహమ్మద్ రియాజ్, మహమ్మద్ ఇలియాజ్, మహమ్మద్ మహమూద్, మహమ్మద్ ఖాదర్ లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

- గ్రాడ్యుయేట్ స్థానానికి ఆరుగురు
- టీచర్స్ స్థానానికి ముగ్గురు..మొత్తం 13సెట్ల నామినేషన్లు దాఖలు..నామినేషన్లు స్వీకరించిన జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి పమేలా సత్పతి



కరీంనగర్, ఫిబ్రవరి 3(నినాదం న్యూస్ ) మెదక్ నిజామాబాద్ కరీంనగర్ అదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పర్వం సోమవారం ప్రారంభమైంది. కరీంనగర్ కలెక్టరేట్లో ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి 9 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో గ్రాడ్యుయేట్ స్థానానికి ఆరుగురు, టీచర్ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇందులో ఇద్దరు అభ్యర్థులు గ్రాడ్యుయేట్, టీచర్స్ స్థానానికి రెండిట్లోనూ నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 13సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థుల నుంచి ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన ఛాంబర్లో నామినేషన్లను స్వీకరించారు. సోమవారం నాడు రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ నామినేషన్ల స్వీకరణ అనంతరం మాట్లాడుతూ గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు తాను రిటర్నింగ్ అధికారిగా, వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ నెల 3 నుండి 10 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని పేర్కొన్నారు. 8, 9 తేదీల్లో ప్రభుత్వ సెలవులు ఉండడం వల్ల నామినేషన్లు స్వీకరణ జరగదని, ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు చెప్పారు. ఈనెల 11న నామినేషన్ల పరిశీలన,13 న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. మార్చి 3 న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సందేహాలను నివృత్తి చేసేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేశామని చెప్పారు.

**గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానానికి..**

కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన సిలివేరు శ్రీకాంత్ అనే అభ్యర్థి ఇటు గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు రెండు రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. అదేవిధంగా జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన దూడ మహిపాల్, మంచిర్యాల జిల్లా జన్నారం మండలం దేవునిగూడెంకు చెందిన గవ్వల లక్ష్మి, మేడ్చల్ కు చెందిన కంటే సాయన్న గ్రాడ్యుయేట్ స్థానానికి ఒక్కొక్క సెట్ నామినేషన్ వేశారు. హైదరాబాద్ కు చెందిన చాలిక చంద్రశేఖర్ గ్రాడ్యుయేట్ స్థానానికి రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. అలాగే అదిలాబాద్ కు చెందిన మంచికట్ల ఆశమ్మ ఒక సెట్టు నామినేషన్ దాఖలు చేశారు.

**టీచర్స్ ఎమ్మెల్సీ కి ముగ్గురు..**

టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. కూర రఘోత్తంరెడ్డి, చాలిక చంద్రశేఖర్ టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి ఒక్కొక్క సెట్టు నామినేషన్, సిలివేరు శ్రీకాంత్ రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. ఆయా అభ్యర్థుల నుంచి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి పమేలా సత్పతి నామినేషన్లను స్వీకరించారు.

## జీతం కోసం కాదు పట్టభద్రుల జీవితాలు బాగు కోసం వస్తున్నా



**కరీంనగర్, ఫిబ్రవరి 3(నినాదం న్యూస్ ):** జీతం కోసం రావడం లేదు పట్టభద్రుల జీవితాలు బాగు చేయడానికి వస్తున్న ఆగం కాకండి ఆలోచించండి ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా ఈరోజు మంచిర్యాల బెల్లంపల్లిలో ప్రచారం నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించి తనకు మద్దతు ఇవ్వాలని కోరిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సింగరేణి క్యాలరిస్ ఉన్నత పాఠశాల సంబంధించిన సుమారు 120 మంది ఉపాధ్యాయులు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు గారిని కలిసి వారి యొక్క సమస్యలను విన్నవించుకున్నారు



## పరగడుపునే కొత్తిమీర ఆకుల నీళ్లను తాగితే..

# అద్భుతమైన లాభాలు

**మనం కొత్తిమీరను రోజూ అనేక రకాల వంటల్లో వేస్తుంటాం. కొత్తిమీర ఆకులను అనేక కూరల్లో వేస్తుంటారు. కానీ కూరల్లో వేసే కొత్తిమీర ఆకులను తినేందుకు చాలా మంది అంత ఆసక్తిని చూపించరు. అయితే కొత్తిమీర ఆకులను తినకపోతే అనేక లాభాలను కోల్పోయినట్లే అవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొత్తిమీర ఆకుల్లో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. ఈ ఆకులను తినడం వల్ల అనేక విటమిన్లు, మినరల్స్ లభిస్తాయి.**

ఇవి మనల్ని అనేక రోగాల నుంచి సురక్షితంగా ఉంచుతాయి. అయితే కొత్తిమీర ఆకులను తినలేని వారు వీటితో నీళ్లను తయారు చేసి రోజూ ఉదయం పరగడుపున తాగవచ్చు. కొత్తిమీర ఆకులను నీటిలో వేసి మరిగించాలి. అనంతరం గోరు వెచ్చగా ఉండగానే ఒక గ్లాస్ మోతాదులో తాగేయాలి. దీంతో అనేక లాభాలను పొందవచ్చు.

**సమృద్ధిగా పోషకాలు..**

కొత్తిమీర ఆకుల్లో విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. అలాగే ఫైబర్, ఐరన్, మాంగనీస్, క్యాల్షియం, విటమిన్ కె, ఫాస్ఫరస్ కూడా ఈ ఆకుల్లో అధికంగానే ఉంటాయి. కొత్తిమీర ఆకుల్లో 11 రకాల ఎసెన్షియల్ ఆయిల్స్ ఉంటాయి. శాచురేటెడ్ కొవ్వు చాలా స్వల్ప మోతాదులో ఉంటుంది. లినోలిక్ యాసిడ్ కూడా అధిక మొత్తంలోనే లభిస్తుంది. నిపుణులు చెబుతున్న ప్రకారం 100 గ్రాముల కొత్తిమీర ఆకులను తినడం వల్ల సుమారుగా 31 క్యాలరీలు లభి స్తాయి. 2 గ్రాముల పిండి పదార్థాలు, 4 గ్రాముల ప్రోటీన్లు, 0.7 గ్రాముల కొవ్వు, 146 మిల్లీగ్రాముల క్యాల్షియం, 5.3 మిల్లీగ్రాముల ఐరన్, 4.7 గ్రాముల ఫైబర్, 24 మిల్లీగ్రాముల విటమిన్ సి, 635 మిల్లీగ్రాముల విటమిన్ ఎ లభిస్తాయి.



**కంటి చూపు, కొలెస్ట్రాల్ సమస్యలకు..**

కొత్తిమీర ఆకుల్లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లలోని రెటీనాను సంరక్షిస్తుంది. దీంతో కళ్లలో తేమ ఉంటుంది. కళ్లు పొడిబారకుండా, దురద పెట్టకుండా ఉంటాయి. కొత్తిమీర ఆకుల్లో విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. ఈ ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కొత్తిమీర ఆకులను తినడం వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. కొత్తిమీర ఆకుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఎల్‌డీఎల్ (చెడు కొలెస్ట్రాల్)ను తగ్గిస్తాయి. హెచ్‌డీఎల్ (మంచి కొలెస్ట్రాల్)ను పెంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**ఎముకలు, గుండె ఆరోగ్యానికి..**

కొత్తిమీర ఆకుల నీళ్లను తాగితే క్యాల్షియం, మాంగనీస్, మెగ్నిషియం, ఫాస్ఫరస్ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. ఆస్టియోపోరోసిస్, ఆర్థరైటిస్ వంటి వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీర ఆకులు మన చర్మానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతాయి. కణాలను రక్షిస్తాయి. దీంతో చర్మం సురక్షితంగా ఉంటుంది. కొత్తిమీర ఆకులను తినడం వల్ల లేదా నీళ్లను తాగడం వల్ల గుండె సైతం ఆరోగ్యంగా ఉంటుంది. బీపీ నియంత్రణలోకి వస్తుంది. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. అయితే ఉదయం పరగడుపున ఈ నీళ్లను తాగలేకపోతే భోజనానికి 45 నిమిషాల ముందు లేదా భోజనం చేశాక 45 నిమిషాల తరువాత అయినా తాగవచ్చు. దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## పొద్దు తిరుగుడు విత్తనాలను తినండి..

# ఎన్నో లాభాలు కలుగుతాయి..!

అవని



నిత్యం ఉరుకుల పరుగుల బిజీ యుగం కావడంతో చాలా మంది ఆరోగ్యకరమైన ఆహారాలను తినడం లేదు. ఎంత సేపు బయట లభించే జంక్ ఫుడ్‌ను లేదా ఇతర తినుబండారాలను తినేందుకే ఆసక్తిని చూపిస్తున్నారు. కానీ ఇవి మన ఆరోగ్యానికి చేటు చేస్తాయి. వీటిని తింటే అప్పటికప్పుడు ఏమీ కాకపోయినా దీర్ఘకాలంలో మాత్రం అనేక అనారోగ్య సమస్యలను తెచ్చి పెడతాయి. కనుక ఆరోగ్యవంతమైన ఆహారాలను తినాల్సి ఉంటుంది. మీకు ఆకలిగా అనిపించినప్పుడు జంక్ ఫుడ్‌ను తినే బదులు విత్తనాలను తినవచ్చు. మరీ ముఖ్యంగా పొద్దు తిరుగుడు విత్తనాలను తినడం వల్ల ఎన్నో లాభాలను పొందవచ్చు. వీటిని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో జంక్ ఫుడ్ జోలికి పోకుండా ఉంటారు. పొద్దు తిరుగుడు విత్తనాలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**పోషకాలకు నెలవు..**

పొద్దు తిరుగుడు విత్తనాలను తినడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. మెదడు ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయి. రోజూ గుప్పెడు మోతాదులో ఈ విత్తనాలను తినాలి. 1 టీస్పూన్ మోతాదులో ఈ విత్తనాలను తింటేనే మనకు 25 క్యాలరీల శక్తి లభిస్తుంది. 1 గ్రాము ప్రోటీన్లు, 1 గ్రాము కార్బొహైడ్రేట్లు, 0.5 గ్రాముల ఫైబర్, 2 గ్రాముల కొవ్వులు, 1.2 మిల్లీగ్రాముల విటమిన్ ఇ, 4 మిల్లీగ్రాముల మెగ్నిషియం, 0.2 మిల్లీగ్రాముల జింక్, 2 మైక్రోగ్రాముల సెలీనియం, 0.2 మిల్లీగ్రాముల ఐరన్ లభిస్తాయి. పొద్దు తిరుగుడు విత్తనాలను తినడం వల్ల విటమిన్ ఇ, మెగ్నిషియం, సెలీనియం, ఆరోగ్యకరమైన కొవ్వులు తదితర పోషకాలను సమృద్ధిగా పొందవచ్చు. ఇవన్నీ మనల్ని అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాల నుంచి రక్షిస్తాయి.

**కొలెస్ట్రాల్ తగ్గుతుంది..**

పొద్దు తిరుగుడు విత్తనాలలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఎల్‌డీఎల్ (చెడు కొలెస్ట్రాల్)ను తగ్గిస్తాయి. హెచ్‌డీఎల్ (మంచి కొలెస్ట్రాల్)ను పెంచుతాయి. దీంతో రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. పొద్దు తిరుగుడు విత్తనాల్లో ఉండే విటమిన్ బి6, మెగ్నిషియం జ్ఞాపకశక్తిని పెంచుతాయి. ఏకాగ్రతను కలిగిస్తాయి. దీంతో ఏ విషయంపై అయినా సరిగ్గా దృష్టి పెట్టగలుగుతారు. అలాగే ఒత్తిడి, ఆందోళన నుంచి విముక్తి లభిస్తుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మైండ్ రిలాక్స్ అయి రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే నిద్రలోకి జారుకుంటారు.

## ఎల్లప్పుడూ యంగ్‌గానే కనిపించాలా.. ఈ డైట్‌ను ఫాలో అయిపోండి..!

సినిమా తారలను చూస్తే ఎల్లప్పుడూ వారు యంగ్‌గానే కనిపిస్తారు. 50 సంవత్సరాల వయస్సులోనూ యవ్వనంగానే కనిపిస్తారు. అయితే వారు అలా కనిపించేందుకు ఎంతో కష్టపడతారన్న విషయం మాత్రం చాలా మందికి తెలియదు. వారు సినిమాల్లో నటించాలి కనుక యంగ్‌గా ఉంటేనే బాగుంటుంది. కనుక ఆ ఫిజిక్‌ను మెయింటెయిన్ చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తుంటారు. వ్యాయామం చేయడంతోపాటు స్ట్రిక్ట్ డైట్‌ను కూడా పాటిస్తుంటారు. అయితే మన శరీరాన్ని యవ్వనంగా ఉంచడంలో ఆహారం ముఖ్య పాత్ర పోషిస్తుందని చెప్పవచ్చు. మనం తీసుకునే ఆహారాలే మన శరీనాన్ని యవ్వనంగా ఉంచుతాయి. అనారోగ్యాల బారిన పడకుండా చూస్తాయి. ఈ క్రమంలోనే నిత్యం పలు ఆహారాలను తినడం వల్ల ఎల్లప్పుడూ యంగ్‌గా ఉండేలా చూసుకోవచ్చు. దీంతో అందరి దృష్టి మీపైనే పడుతుంది. ఇక అందుకు ఏయే ఆహారాలను తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.



**గ్రీన్ టీ..**

రోజూ 2 నుంచి 3 కప్పుల గ్రీన్ టీని సేవిస్తుండడం వల్ల ఎల్లప్పుడూ చర్మాన్ని యవ్వనంగా ఉంచుకోవచ్చు. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఇందులో పాలిఫినాల్స్ ఉంటాయి. ఇవి వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తాయి. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోయేలా చేస్తాయి. దీంతోపాటు తీవ్రమైన వ్యాధులు రాకుండా చూస్తాయి. కనుక గ్రీన్ టీని రోజూ తాగుతుంటే ఆరోగ్య ప్రయోజనాలు కలగడమే కాకుండా శరీరాన్ని ఎల్లప్పుడూ యవ్వనంగా ఉంచుకోవచ్చు. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. అలాగే వారంలో కనీసం 2 నుంచి 3 సార్లు చేపలను ఆహారంలో భాగం చేసుకోవాలి. సాల్మన్ వంటి చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, సెలీనియం, అస్టాజాంతిన్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన శరీరంలో కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేసేందుకు దోహదపడతాయి. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక చేపలను తరచూ తింటుండాలి.

నినాదం మార్కెట్ NINADAM MARKET



# గ్లోబల్ వార్మింగ్

- రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- ఫిబ్రవరిలోనే 35 డిగ్రీలు
- పగలు ఉక్కపోత...రాత్రి చలి
- భిన్న వాతావరణంపై ఆందోళనలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** రాష్ట్రంలో వాతావరణ మార్పులు మొదలయ్యాయి. వాయు కాలుష్యంకు తోడు గ్లోబల్ వార్మింగ్‌తో భూమి వేడెక్కుతోంది. భానుడి ప్రతాపం రోజు రోజుకు పెరిగి పోతుంది. శీతాకాలం ముగియక ముందే వేసవి కాలాన్ని తలపిస్తోంది. పగటి ఉష్ణోగ్రతలు ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి చేస్తుంటే సాయంత్రం నుంచి తెల్లవారు జాము వరకు చల్లని గాలులు వీస్తున్నాయి. భిన్నమైన వాతావరణంపై ప్రజల్లో గందరగోళం నెలకొంది. ఇప్పటి నుంచే ఉష్ణోగ్రతలు పెరిగితే రాబోయే వేసవికాలం ఎలా ఉంటుందనే ఆందోళనలు వ్యక్తమవున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకు చేరుకోవడంతో రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజలు ఇప్పటి నుంచే ఉపశమనం కోసం ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

**పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రత**

శీతాకాలం మార్చి చివరివరకు ఉంటుంది. మహాశివరాత్రిలో చలి శివ శివ అంటూ వెళ్లిపోతుందని పెద్దలు చెబుతుంటారు. సంక్రాంతి నుంచి మహాశివరాత్రి వరకు చలి తీవ్రత పెరుగుతూనే ఉంటుంది. అయితే ఈసారి మాత్రం అందుకు భిన్నంగానే కన్పిస్తోంది. ఫిబ్రవరి మొదటి వారంలోనే 35డిగ్రీలకు ఉష్ణోగ్రలు చేరాయి. దీంతో రాబోయే రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంటుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**పగలు ఉక్కపోత...రాత్రి చల్లని గాలులు**

రాష్ట్రంలో ప్రస్తుతం విభిన్నమైన వాతావరణం నెలకొంది. సాదారణంగా ఈ వాతావరణం మార్చి చివరి, ఏప్రిల్ మొదటి వారంలో కన్పిస్తుంది. కానీ ముందుగానే విభిన్నమైన వాతావరణం చూసి ప్రజలు ఆశ్చర్య పోతున్నారు. పగటిపూట ఉక్కపోతతో ఉక్కిరి అవుతున్న జనాలు రాత్రి సమయంలో చలికి దుప్పట్లు కప్పుకునే పరిస్థితులు ఉన్నాయి. దీంతో ఇలాంటి వాతావరణం ఈ మాసంలో ఎప్పుడూ రాలేదనే అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

**2024లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రత నమోదు**

2024వ సంవత్సరంలో అత్యంత వేడి సంవత్సరంగా రికార్డు సృష్టించింది. గత ఏడాదిలో సుమారు 50డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదు కావడం రికార్డు స్థాయికి చేరింది. అయితే గతేడాది జనవరి నుంచి ఫిబ్రవరి మధ్యలో సాధారణం కన్నా 0.37 డిగ్రీలు పెరిగగా ఈ ఏడాది జనవరిలో సగటు ఉష్ణోగ్రత 0.94 డిగ్రీలు ఎక్కువగా నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారుల ద్వారా తెలిసింది. ఈ క్రమంలో ఈ ఏడాది వేసవికాలంలో ఉష్ణోగ్రతలు 50డిగ్రీలు దాటే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు.

**వాతావరణ మార్పులతో ప్రమాదమే**

వాతావరణంలో ఏర్పడుతున్న మార్పులతో అనారోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం దేశంలో శీతాకాలం సీజన్ ఉన్నా వాతావరణం భిన్నంగా మారుతోందని, ఈ క్రమంలో వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జనవరి చివరి వారం నుంచే క్రమంగా ఉష్ణోగ్రతలు పెరుగుతూ వస్తున్నాయి. 30 డిగ్రీలకుపైగా నమోదైన ఉష్ణోగ్రతలు ఫిబ్రవరి 1వ తేదీన 34 డిగ్రీలు దాటింది. దీంతో వేసవి ముందే వచ్చిందా అనే భావన కలుగుతోంది. ఈసారి ఫిబ్రవరిలోనే ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకు చేరువగా నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది.

## ప్రయాణికుల నుంచి రూ.80 వేల కోట్లు సంపాదించిన రైల్వే.. ఎలాగో తెలుసా?

భారత రైల్వే ఆదాయం పెరిగిపోతోంది. వివిధ మార్గాల ద్వారా రైల్వే ఆదాయం రికార్డు స్థాయిలో వస్తోంది. ప్రయాణికుల నుంచి లక్షల కోట్ల రూపాయల వరకు మన రైల్వేకు వస్తోంది. భారతదేశంలో వందే భారత్ వంటి ప్రీమియం రైళ్ల సంఖ్య గత కొన్ని సంవత్సరాలుగా పెరిగింది.. భారతదేశంలో వందే భారత్ వంటి ప్రీమియం రైళ్ల సంఖ్య గత కొన్ని సంవత్సరాలుగా పెరిగింది. ఈ పెంపుతో రైల్వేలే అత్యధికంగా లబ్ధి పొందుతున్నాయి. గత కొన్నేళ్లుగా రైల్వే ఆదాయాలు పెరిగాయి. అందులో ప్యాసింజర్ రైళ్ల సహకారం కూడా పెరిగింది. ఇది కాకుండా ప్రీమియం తత్కాల్ వంటి సేవల వల్ల రైల్వే ఆదాయాలు పెరిగాయి. 2022లో 80 రైళ్లకు ప్రీమియం తత్కాల్ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. దీని ద్వారా రైల్వే రూ. 500 కోట్లు ఆర్జించింది. వందే భారత్ వంటి ప్రీమియం రైళ్లకు డిమాండ్ పెరగడం వల్ల 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్యాసింజర్ రైళ్ల ఆదాయం సుమారు రూ.92,800 కోట్లకు పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. దీంతో పాటు రైల్వేల నికర ఆదాయం కూడా పెరగనుందని అంచనా. 2018-19 నుంచి 2022-23 వరకు ఫ్లెక్సీ ఛార్జీలు, తత్కాల్, ప్రీమియం తత్కాల్ టిక్కెట్ల ద్వారా రైల్వే తన మొత్తం ఆదాయంలో 5 శాతం పొందిందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. తత్కాల్ టిక్కెట్లపై ఛార్జీలు కూడా మారుతూ ఉంటాయి. స్లీపర్ క్లాస్ కోసం ఇది రూ. 100-200 వరకు ఉంటుంది. అదే సమయంలో ఏసీ చైర్‌కార్‌కు రూ.125 నుంచి రూ.225, ఏసీ 3 టైర్‌కు రూ.300-400, ఏసీ 2 టైర్‌కు రూ.400-500, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌కు రూ.400 నుంచి రూ.500 వరకు ఉండవచ్చు.



**నికర ఆదాయాలు రెట్టింపు అవుతాయని అంచనా:**

2025-26లో రైల్వే నికర ఆదాయం రెండింతలు పెరిగి రూ.3,041.3 కోట్లకు చేరుతుందని అంచనా వేస్తోంది. రానున్న రోజుల్లో ప్రయాణికులు, సరుకు రవాణా రద్దీ పెరగడమే ఈ పెరుగుదల వెనుక కారణం. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది బడ్జెట్‌లో రైల్వే నిధులను ప్రభుత్వం ఉంచింది. అయితే మొదటిసారిగా రూ.3 లక్షల కోట్లకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉందని, దీనివల్ల రైల్వే ఆదాయాలు మెరుగుపడతాయని అంచనా.

**200 వందే భారత్ రైళ్లు**

100 కొత్త అమృత్ భారత్ రైళ్లు, 50 నమో భారత్ రైళ్లు, స్లీపర్, చైర్ కార్ వెర్షన్‌లతో సహా దాదాపు 200 వందే భారత్ రైళ్లు తయారు చేయనున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ బడ్జెట్‌లో రూ. 4.6 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను చేర్చామని చెప్పారు. చాలా చోట్ల కొత్త లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్, నాలుగింతలు ట్రాక్‌ల అవసరం ఉన్నందున ఇది చాలా పెద్ద విషయమని ఆయన అన్నారు.

# మధ్యతరగతికి అందుబాటులో మరో కారు..

**- ప్రత్యేకతలు, ధరల వివరాలు ఇవే..!**

ఇటీవల మన దేశంలో కార్ల వినియోగం బాగా పెరిగింది. వివిధ అవసరాల కోసం మధ్య తరగతి కుటుంబాలు సైతం వీటిని వినియోగిస్తున్నాయి. ప్రయాణం సౌకర్యం, తొందరగా గమ్యస్థానాలకు చేరుకునే వీలు, అత్యవసర పనుల కోసం కార్లను కొనుగోలు చేస్తున్నారు. వివిధ కంపెనీలు సైతం సామాన్యులకు అందుబాటులో ధరలలో కార్లను ఉత్పత్తి చేసి, మార్కెట్ లోకి విడుదల చేస్తున్నాయి. ప్రస్తుతం కియా ఇండియా నుంచి విడుదలైన సిరోస్ కారు ఎంతో ఆకట్టుకుంటోంది. ఎస్ యూవీ విభాగంలో విడుదలైన ఈ కారు ధర, ఇతర ప్రత్యేకతలను తెలుసుకుందాం. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో సిరోస్ ను కియా ఇండియా కంపెనీ ప్రజలకు పరిచయం చేసింది. మిడ్ మరియు కాంపాక్ట్ ఎస్ యూవీ సెగ్మంట్ల మధ్య దీన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ కారు ధర రూ.8.99 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ఓవర్ ది ఎయిర్ సాఫ్ట్ వేర్ అప్ డేట్ లు, లెవెల్ 2 అడ్వాన్స్ డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఏడీఏఎస్) తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. కియా సిరోస్ కారును రెండు రకాల ఇంజిన్ ఎంపికలతో అందుబాటులోకి తీసుకువచ్చారు. 1.0 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ నుంచి 118 హెచ్ పీ, 172 ఎన్ ఎం గరిష్ట టార్కును విడుదల అవుతుంది. 1.5 డీజిల్ ఇంజిన్ 113 హెచ్ పీ , 113 ఎన్ ఎం శక్తి ని ఉత్పత్తి చేస్తుంది. రెండు ఇంజిన్లూ 6 స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్ ను కలిగి ఉన్నాయి. పెట్రోలు 7 స్పీడ్ డీసీటీ ఎంపికలో, డీజిల్ 6 స్పీడ్ టార్క్ కనర్వర్టర్ ఆటోమేటిక్ విధానంలో అందుబాటులో ఉంది. కియా సోనెట్, సెల్టోస్ మధ్య విభాగంలో కొత్త సిరోస్ కారును తీసుకువచ్చారు. ధర విషయంలో కూడా ఆ రెండు కార్లకు మధ్యస్తంగా ఉంటుంది. సోనెట్ బేస్ ధర రూ.7.99 లక్షలు, సెల్టోస్ ధర రూ.11.12 లక్షలు కాగా, సిరోస్ కారు ప్రారంభ ధర రూ.8.99 లక్షల నుంచి మొదలవుతుంది. ఇవన్నీ ఎక్స్ షోరూమ్ ధరలు కావడం విశేషం. సిరోస్ కారు ఐదు రకాల ట్రిమ్ లలో విడుదల అవుతుంది. వీటిలో హెచ్ టీకే రూ.8.99 లక్షలు, హెచ్ టీకే (ఓ) రూ.9.99 లక్షలు, హెచ్ టీకే ప్లస్ రూ.11.49 లక్షలు, హెచ్ టీఎక్స్ రూ.13.29 లక్షలు, హెచ్ టీఎక్స్ ప్లస్ రూ.15.99 లక్షలుగా నిర్ణయించారు. కొత్త కారులో కియా కనెక్ట్ 2.0 సిస్టమ్, 80 కన్నా ఎక్కువ ఫీచర్లు, రియోట్ డయోగ్నోస్టిక్ సామర్థ్యాలు ఉన్నాయి. అలాగే 76.2 సీఎం ట్రినిటీ పరోరమిక్ డిస్ ప్లే, డ్యూయల్ పేన్ పనోరమిక్ సన్ రూఫ్, వెంటిలేడెట్ సీట్లు, భద్రత కోసం స్మార్ట్ క్రూయిజీ కంట్రోల్, ఫ్రంట్ కొలిషన్ వార్నింగ్, 360 డిగ్రీ కెమెరా సిస్టమ్ తదితర వాటిని ఏర్పాటు చేశారు. మన దేశంలో ఎస్ యూవీ మార్కెట్ ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగింది. వినియోగదారుల ప్రాధాన్యతలకు అనుగుణంగా తయారు దారులు తమ పోర్టు పోలియోలను విస్తరించారు. కియా 2019 లో సెల్టోస్ ఎస్ యూవీతో భారతీయ మార్కెట్ లోకి ప్రవేశించింది. అప్పటి నుంచి ప్రీమియం సెగ్మెంట్ లో కీలకంగా మారింది.



## నా భూమిని నాకు ఇప్పించండి
### -కలెక్టరుకు బాధితుడి ఫిర్యాదు



**పెద్దపల్లి,ఫిబ్రవరి03 (నినాదం):** తమకు వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమిని ఆక్రమించుకోవాలని చూస్తున్న వారినుండి తమ భూమిని తనకు ఇప్పిం చాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ముత్తె సంపత్ కుమార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో సంపత్ మాట్లాడుతూ, రామగిరి మండలం బేగంపేట శివారులోని సర్వే నం.32లో తమకు 6ఎకరాల 28 గుంటల వ్యవసాయ భూమి ఉన్నట్లు పేర్కొన్న సంపత్, తమ పక్క పొలానికి చెందిన యజమానులు గొర్ల రాజయ్య,గొర్ల కొమురయ్య,ఎర్ర కనుకమ్మ, కానుగంటి మొగిళి 32గుంటల వ్యవసాయ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నరని ఆరోపించారు. నకిలీ పాసుపుస్తకాలను సృష్టించి, ధన,రాజకీయ బలంతో కొంతమంది అధికారుల అండతో తమను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని ఫిర్యాదులో సంపత్ పేర్కొన్నారు.

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి
### - కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఫిబ్రవరి-03(నినాదం న్యూస్):** వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రి లోకి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని, రంగంపల్లి లోని మైనారిటీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆసుపత్రి లోని ఆయుష్మాన్ భారత్ ఓ.పి. రిజిస్ట్రేషన్,నూతనంగా నిర్మించే ఆసుపత్రి భవనాన్ని,కూల్చివేతకు సిద్ధంగా ఉన్న మూడు వార్డులను, డయాలసిస్ రుగుతున్న మిషనరీలను, స్కానింగ్ ఓపి రూములను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ ఆప్తల్ ఓ.పి. సర్జరీలు బాగానే జరుగుతున్నాయని ఇవి కాకుండా ఇంకా సర్జరీలు పెరగాలని,కొత్తగా నిర్మించే ఆసుపత్రి బిల్డింగ్ పూర్తి అయ్యే లోపు ప్రస్తుతం ఉన్న వార్డులను తీసివేసే క్రమంలో వాటిని ఎక్కడికి మార్చాలో వాటిపై వెంటనే సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులతో మాట్లాడి సాయంత్రం సమావేశం ఏర్పాటు చేయాలని ,వాటిలో బిల్డింగ్ కు సంబంధించిన వివరాలు మరియు కూల్చి వేతకు సిద్ధంగా ఉన్న వార్డుల సంబంధిత సమాచారం తీసుకు రావాలని కలెక్టర్ తెలిపారు. మాతా శిశు ఆసుపత్రిలోని ఓపి ఛాంబర్ ఆపరేషన్ థియేటర్ ,జనరల్ వార్డు ఆర్తో,ఆప్టల్,తదితర వార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు.అనంతరం రంగంపల్లిలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వసతులపై సానుకూలంగా స్పందించారు.విద్యార్థులతో చిట్-చాట్ చేశారు.గ్రేడ్ విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు.మరియు 40 మంది విద్యార్థులు 9o %+ూా% కంటే ఎక్కువ గ్రేడ్‌లను పొందాలని, అన్ని తరగతుల వసతి గృహాలను తనిఖీ చేశారు . మరియు మెడిసిన్ %ఄ% సోర్స్ ఆఫ్ మెడిసిన్ గురించి అడిగి తెలుసుకున్నారు.స్టోర్ వస్తువులను కూడా తనిఖీ చేసారు. వంటగది సిబ్బందిని విచారించారు.జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



**మంథని ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** మంథని పట్టణంలోని కాకతీయ హైస్కూల్లో సోమవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సరస్వతి మాత పూజ ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన తల్లిదండ్రులు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ చదువుల తల్లి అయిన సరస్వతి మాత కటాక్షం పిల్లల అందరి పైన ఉండాలి అని కోరుకుంటూ తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, విద్యార్థులు ఉపాధ్యయు లు పాల్గొన్నారు.

## వసంత పంచమి వేడుకలు...
### సరస్వతి ఆలయాల్లో భక్తుల రద్దీ



వసంత పంచమి సందర్భంగా మంథని గోదావరి నది తీరం ,అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలోని సరస్వతి ఆలయం వద్ద భక్తులు తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించేందుకు భక్తులు సరస్వతీ ఆలయాలకు తమ చిన్నారులతో తరలివచ్చారు. వేకువజాము నుంచే గోదావరి నదీతీరంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి, సరస్వతీ అమ్మవారిని దర్శించుకుని చిన్నారులకు అక్షరాభ్యాస పూజలు జరిపించారు. సరస్వతి మాత ఆలయంలో అమ్మవారికి మామిడి పూత సమర్పిస్తే అమ్మవారు ఎంతో సంతృప్తి చెందుతుందని, ఆలయ పూజారి గట్టు రాము తెలిపారు.

## సింగరేణి సమస్య పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం



**పెద్దపల్లి, ఫిబ్రవరి 03(నినాదం న్యూస్):** జిల్లాకు రావల్సిన సింగరేణి నిధులకు అయన స్వంత నియోజక వర్గంలోని కొడంగల్ కు మళ్లించుకున్నారని ఎం ఎల్ సి కవిత ఆరోపించారు.సోమవారం బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి యాడాది గడిచిపోయిందని, సింగరేణి సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు బొనస్ ఇస్తామని చెప్పి అదికారంలోకి రాగానే 16శాతం మాత్రమే చెల్లించినట్లు చెప్పారు.మేడిగడ్డలో సాంకేతిక సమస్యను సాకుగా చూపి,సుందిళ్ళ బ్యారెజీని ఎండబెడుతున్నారని మండిపడ్డారు.బ్యారేజీలో వాటర్ లేక ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయని, రైతులు ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రచారం తప్పా ప్రజా సంక్షేమం పట్టవని ఆరోపించారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు హైదారాబాద్ లోని పరిశ్రమలకు నీటి అవసరాలు తీర్చడానికి మాత్రమే వినియోగిస్తున్నారని ఆరోపించారు.జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి శ్రీధర్ బాబు బాధ్యత వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతరేక విధానాలకు ప్రజలు విసిగిపోయారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ కే కట్టబెట్టాలని,దీని కోసం కార్యకర్తలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు తెలంగాణ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈసమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బి ఆర్ ఎస్ జిల్లా అద్యక్షుడు కోరుకంటి చందర్, బి ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గోన్నారు.

# నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి

- ఫిబ్రవరి 10న మిస్ అయ్యే పిల్లలకు ఫిబ్రవరి 17న మాత్రలు వేయాలి
- 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి మాత్రలు వేయించాలి
- అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ



**పెద్దపల్లి,ఫిబ్రవరి 03(నినాదం న్యూస్):** నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ.సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నులి పురుగుల నివారణకు చేపట్టే మందుల పంపిణీ కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,ఫిబ్రవరి 10 జాతీయ నులిపురుగుల నివారణ దినొత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు అందించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.నులి పురుగులు చాలా ప్రమాదకరమని,వీటి వల్ల రక్త హీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని,వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు. జిల్లాలోని 706 అంగన్ వాడి కేంద్రాల్లోని పిల్లలకు,695 ప్రభుత్వ,ఎయిడెడ్ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలోని పిల్లలు,53 జూనియర్ కళాశాలలో యువకులు మొత్తం 2,27,251 మంది 1-19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణి చేయాలని అన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం,ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాలలకు నులి పురుగుల మాత్రలు ఏ.పి.హెచ్.సి నుంచి వెళ్ళాలో మ్యాప్ చేసి పెట్టుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.వైద్య అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు,అంగన్ వాడి టీచర్లకు,ఆశ కార్యకర్తలు,ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల టీచర్లకు అవసరమైన శిక్షణ,అవగాహన కల్పించాలని కోరారు.

జిల్లాలో అవసరమైన మేర నులిపురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నామని అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు.495 మంది ఆశావర్కర్లు, అంగన్ వాడి టీచర్లు,వైద్య సిబ్బంది నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గోంటున్నారని అధికారులు తెలిపారు.ఫిబ్రవరి 10తేదిన మాత్రలు అందించని విద్యార్థులకు తప్పనిసరిగా ఫిబ్రవరి 17తేదీ నాడు అందించాలని,జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఆ రోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.గ్రామాలలో స్థానిక నాయకులు,పంచాయతి కార్యదర్శులు సైతం తమ గ్రామాలో పూర్తి స్థాయిలో విద్యార్థులకు మాత్రలు అందేలా పర్యవేక్షించాలని, కార్యక్రమం గురించి గ్రామంలో డప్పు చాటింపు వేయించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు,ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి పిల్ల వాడికి తప్పనిసరిగా మాత్రలు అందే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని,పాఠశాలలకు జాతీయ నూలిపురుగుల నివారణ దినొత్సవ నిర్వహణ,మాత్రల పంపిణీ పై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.నులిపురుగుల నివారణ మాత్రల కార్యక్రమం విజయవంతంగా చేస్తే అనేమియా వంటి వ్యాధి విస్తరణ తగ్గిపోతుందని అన్నారు.ఈ కార్యక్రమం అమలుపట్ల ప్రత్యేక దృష్టి సారించాలని,ఏ ఒక విద్యార్థి మిగలకుండా ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా మాత్రలు అందజేయాలని అన్నారు.

## హత్య కేసులో నిందితులను పట్టుకున్న పోలీస్‌లు



**కరీంనగర్, ఫిబ్రవరి 3(నినాదం న్యూస్ )** కరీంనగర్ కమీషనరేట్ గంగాధర పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండన్నపల్లి గ్రామ శివారులో గత నెల 27 వ తేదీన గుర్తుతెలియని హత్యగావించబడిన మహిళా మృతదేహం కలదని సమాచారం మేరకు, ఆ గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగెల్లి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు. విచారణలో భాగంగా మృతదేహం గురుంచి మీడియా ద్వారా ప్రకటన తెలపగా మృతురాలు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఖాసీంపేట కు చెందిన మమత (25) అని గుర్తించిన పోలీసులు, భర్త భరత్ అతని బంధువులు మృతదేహాన్ని గత నెల 29వ తేదీ స్వాధీనం చేసుకుని అంత్యక్రియలు నిర్వహించు కున్నారు. ఇదిలా ఉండగా మృతురాలు ఆమె భర్త అయిన భరత్ ఆరు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారని, వారికి నాలుగు సంవత్సరాల బాలుడు సంతానం కలదని తెలిసింది. అయితే భార్యభర్తల ఇరువురికి మనస్పర్థాల కారణంగా ఇరువురు గత 4 నెలల నుండి వేరు వేరుగా జీవిస్తున్నారని, అయితే మృతురాలు తన కొడుకు (4) తో కలిసి మంచిర్యాల లోని ఆమె బంధువుల ఇంటిలో నివసిస్తున్నదని తేలింది. గత నెల 25 న మంచిర్యాలలోని బంధువుల ఇంటి నుండి బయటకెళ్ళాస్థానని బాలుడితో సహా బయటకు వెళ్లిన మమత హత్య గావించబడి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్నపల్లి గ్రామ శివారులో శవమై తేలింది. ఈ ఘటనలో మృతురాలైన మమత తల్లి వెంట వున్న బాలుడు అదృశ్యమయ్యాడు. విషయం తెలుసుకున్న గంగధార పోలీసులు చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ ఆర్ ప్రకాష్ గౌడ్, గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మరికొంత సిబ్బంది తో కలిసి ప్రత్యేక బృందంగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. దాదాపు ఐదు రోజులపాటు శ్రమించి తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై లో ఒక హొటల్ లో నిందితులు తలదాచు కున్నారని , వారితో పాటే బాలుడు కూడా ఉన్నాడని గుర్తించి ఆదివారంనాడు పథకం ప్రకారం వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా, అది గ్రహించి అప్రమత్తమైన నిందితులు బాలుడు అక్కడే హొటల్ రూమ్ లో వదిలేసి పారిపోయారు. బాలుడుని జాగ్రత్తగా అదుపులోకి తీసుకుని కరీంనగర్ తీసుకువచ్చామని చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ తెలిపారు. ఆ బాలుడిని సోమవారం నాడు కరీంనగర్ రూరల్ ఏసీపీ ఏఎస్పీ శు భం ప్రకాష్ ఆధ్వర్యంలో బాలుడి నానమ్మ, తాతయ్య లయిన మేడ రాంచందర్ (49)మేడ లక్ష్మీ.(44) లకు రూరల్ ఏసీపీ కార్యాలయంలో అందించారు. ఈ కేసు కు సంబందించిన విచారణ ఇంకా కొనసాగుతున్నదని ఈ హత్యకు కారణమైన నిందితులని అతి త్వరలో పట్టుకుంటామని, ఘటనకు సంబందించిన పూర్తి వివరాలు మీడియా ద్వారా ప్రజలకు తెలుపుతామని సిఐ ఆర్ ప్రకాష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా గాయత్రి విద్యానికేతన్ లో సామూహిక అక్షరాభ్యాసం



**పెద్దపల్లి,ఫిబ్రవరి 03(నినాదం న్యూస్):** సరస్వతీ దేవి ఆశీస్సులు ఉన్నవారందరికీ జ్ఞానం సిద్ధిస్తుందని గాయత్రి విద్యా సంస్థల అధినేత శ్రీనివాస్ అన్నారు.సోమవారం వసంత పంచమిని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.బాల బాలికలకు ఈ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని వేద పండితులు,ప్రవీణ్ సిద్ధాంతి వేద మంత్రోచ్చారణల చేత పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, సరస్వతీ దేవి ఆశీస్సులు ఉన్న వారి జీవితాల్లో అజ్ఞానమనే చీకట్లు తొలగిపోయి జ్ఞానమనే వెలుగులు నిండుతాయని నమ్మకం.అందుకే వసంత పంచమి రోజున సంగీతం, కళల దేవత, విద్యా దేవత అయిన సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని అన్నారు. సర్వవిద్యలకూ ఆధారం వాగ్దేవే కనుక చిన్నపెద్ద తేడాల్లేకుండా పుస్తకాలు, కలాలు అమ్మవారి దగ్గర పెట్టి ఆరాధిస్తారు.అమ్మ దగ్గర అక్షరాభ్యాసం చేయిస్తే పిల్లలు జ్ఞాన రాశులు అవుతారు.సరస్వతి ఆరాధన వల్ల వాక్శుద్ధి కలుగుతుంది.అమ్మ కరుణతో సద్బుద్ధినీ పొందుతారు. అందుకే ఈ పవిత్రమైన రోజున అక్షర శ్రీకారం చేస్తే పిల్లల జీవితాల్లో సరస్వతీ దేవి ఆశీస్సులు ఉంటాయనే నమ్మకంతో ఈ రోజున మా పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస మహొత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 60 మంది పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ మాత ఆశీర్వచనం తీసుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను సవరించాలి



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 03 (నినాదం న్యూస్ ):** కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను సవరించాలని సీఐటీ యూ జిల్లా కార్యదర్శి ఎర్రబెల్లి ముత్యంరావు డి మాండ్ చేశారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ కె నాల్ వద్ద ప్లే కార్డ్స్ తో నిరసన వ్యక్తం చేశారు. అ నంతరం ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025, 26 వార్షిక బడ్జెట్ కార్పోరేట్లకు అనుకూలంగా కార్మిక వర్గానికి వ్య తిరేకంగా ఉన్నదని ఆయన అన్నారు.50 లక్షల 65 వేల 345 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతులు పండించిన పంటకు మద్దతు ధర, కార్మికులకు కనీ స వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించే ప్రస్తా వన లేదన్నారు.ఇన్సూరెన్స్ రంగంలో వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టం,ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు అమ్మడానికి 25 వేల కోట్లు కేటాయి స్తూ ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం దు ర్మార్గం, విద్యుత్తు, బొగ్గు గనులు తదితర మౌలిక రంగాల్లో సంస్కరణలుచేపడితేనే రాష్ట్ర ప్రభుత్వా లకు ప్రత్యేక ఆర్థిక సహకారం అందిస్తామని తెలి పారు, విభజన హామీల ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక నిధులు ఏవి కేటాయించకపోవడం తె లంగాణ ప్రజలను మోసం చేయడమే అని తెలి పారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల సిఐటియుకన్వీనర్ తాండ్ర అంజయ్య, రైస్ మిల్లు గుమస్తాల సంఘం అధ్యక్షుడు మాతంగి రాజ మ ల్లు,అబ్బాస్,కొమురయ్య, రాజేశం,అన్నపూర్ణ, శో భ,రమ,విజయ,సుధా గంగ,సునీత, పోచమ్మ, ఛా యా,మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి : ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 03(నినాదం న్యూస్):** ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జె ఎ స్ ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులకు సూచించారు. సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో పూసల రోడ్డులో మాజీ సర్పంచ్ జెడ్పి టి సి, ఎంపీపీ ఐలరమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జె ఎస్ ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను పెద్దప ల్లి గ్రంథాలయ ఛైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతటి అన్న య్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ మిని పా ల ప్రకాష్ రావు,పిఎసి ఎ స్ ఛైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, కాం గ్రెస్ శ్రేణులు సాయిరి మహేందర్, సారయ్య గౌడ్, పన్నాల రాములు,పెద్దన్న,అమిరిశెట్టి రాజలింగు, తో పాటు రైస్ మిల్లర్స్ ,సుల్తానాబాద్ వాకర్స్ తది తరులు పాల్గొన్నారు.

## వస్త్ర వ్యాపారంలో రాణించాలి
### భద్రకాళి టెక్స్ టైల్స్ ప్రారంభం



**కోదాడ, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్):** వస్త్ర వ్యాపారంలో రాణించాలి అని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు అన్నారు. సోమ వారం పట్టణంలోని ప్రధాన రహదారిపై శాంసంగ్ ప్లాజా పక్కన ఏర్పాటు చేసిన భద్రకాళి టెక్స్ టైల్స్ ను ప్రారంభించి మాట్లాడారు. ప్రొప్రైటర్లు రామదుగు శ్రీనివాసరావు, రామినేని భాస్కరరావు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో సరసమైన ధరలకే బ్రాండెడ్ వస్త్రాలను అమ్ముతున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వెంపటి మధు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో సామూహిక అక్షరాభ్యాసం



**చౌటుప్పల్ ఫిబ్రవరి 3(నినాదం న్యూస్ ):** మండలంలోని మల్కాపూర్ గ్రామంలోని 4వ అంగన్వాడీ సెంటర్ లో వసంత పంచమి సందర్భంగా 3 సంవత్సరాలు పూర్తి అయినా పిల్లలకీ అంగన్వాడీ టీచర్ సోనీ అధ్వర్యంలో సామూహిక అక్షరభ్యసం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులకు జాతీయ విద్య విధానం గురించి వివరించడం ప్రతి రోజు పిల్లలు చేసే కార్యక్రమాల గురించి చెప్పడం, ప్రైవేట్ స్కూల్స్ కి దీటుగా అంగన్వాడీ సెంటర్ లు ఉన్నాయి అని తల్లులకు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ సోనీ, స్వప్న, విజయలక్ష్మి, శైలజ ,ఆయా,పిల్లల తల్లిదండ్రులు , గర్భిణీ, బాలింతలు హాజరైనారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి
### -అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి,ఫిబ్రవరి 03(నినాదం న్యూస్):** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన వినతులను సత్వరమే పరిష్కరించాలని సంబధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**మంథని టౌన్ ఫిబ్రవరి 03 (నినాదం న్యూస్ ) :** చదువుల తల్లిగా పిలువబడే శ్రీ సరస్వతి దేవి ఆవిర్భావ దినోత్సవం పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం మంథని గోదావరి నది తీరంలో గల శ్రీ బాల సరస్వతి ఆలయంలోని అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ రోజున అమ్మవారికి మామిడి పువ్వులు సమర్పించుకుంటే అమ్మవారి కృపా కటాక్షాలు సిద్ధిస్తాయని శాస్త్రాలలో చెప్పబడింది. చదువుల తల్లి పుట్టిన రోజు సందర్భంగా వందలాదిమంది భక్తులు తమ పిల్లలకు ఆలయంలో అక్షరాభ్యాసం తొలి పలుకులు రాయించారు. శ్రీ సరస్వతి దేవి అంటే అందరికీ ఇష్ట దైవం. ఈరోజు వసంత ఋతువుప్రారంభమవుతుంది. అలాగే ఈ తొమ్మిది రోజులు వసంత నవరాత్రులు జరుపుకుంటారు. ప్రకృతి స్వరూపిణి అయిన శ్రీ సరస్వతీ మాతను పూజిస్తే జీవితంలోని అన్ని కష్టాలు తొలగిపోతాయని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం.

# కొమురంభీం పోరాటం దేశానికే స్ఫూర్తి

- తెలంగాణ ఉద్యమంలో కొమురంభీం పేరు లేని రోజు లేదు
- కొమురం భీం విగ్రహావిష్కరణలో పాల్గొనడం నా అదృష్టం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం) :** ఆనాడు అనేక జాతులను మనుషులుగా చూడలేని పరిస్థితుల్లో జాతులు, మనుషులు వారి హక్కుల కోసం బ్రిటిష్ వాళ్లతో కొమురం భీం చేసిన పోరాటం దేశానికి స్ఫూర్తిగా నిలిచిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గిరిజనుల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విగ్రహావిష్కరణకు వచ్చిన మాజీ ఎమ్మెల్యేకు ఆదివాసీ గిరిజన సంఘ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ ఆదివాసీ హక్కుల కోసం జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో కొమురంభీం పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు. తమ దేవుడిని ప్రతి రోజు చూడాలనే తపన, ఆలోచనతో గిరిజనులు కన్నాయిగూడెంలో కొమురంభీం ఆవిష్కరణకు శ్రీకారం చుట్టడం గొప్ప విషయమన్నారు. గొప్ప యోధుడిగా కీర్తిఘడించిన కొమురంభీం పేరు లేకుండా తెలంగాణ ఉద్యమం ముందుకు నడువలేదని అన్నారు. కొమురంభీం, చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అనుసరించి కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా సిద్దించారని ఆయన గుర్తు చేశారు. కొమురంభీం ఉద్యమ స్ఫూర్తిని ఏనాడు మరిచిపోలేనిదని, ఆయన స్ఫూర్తి మనకు భవిష్యత్ తరాలకు ముందుచూపుగా నిలుస్తుందని, దశ దిశా నిర్దేశం చేస్తుందన్నారు. మహనీయుడి విగ్రహావిష్కరణలో పాల్గొనడం తన అదృష్టమని ఆయన అన్నారు.



# బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్



కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ

**కోదాడ, ఫిబ్రవరి 3 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర జనాభాలో ఇటీవల నిర్వహించిన కుల గణన సర్వే ప్రకారం రాష్ట్ర జనాభాలో 50శాతం పైగా ఉన్న బీసీలకు చట్టసభల్లో విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో 50శాతం రిజర్వేషన్లు కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ... జనాభా దామాషా ప్రకారం దేశ రాష్ట్ర జనాభాలో 50శాతం పైగా ఉన్న ఓబీసీలకు పెద్దపేట వేయాల్సిన అవసరం ప్రభుత్వాల మీద ఉందని అన్నారు ఆర్థికంగా వెనుకబాటుకు గురి అయిన బీసీ కులాలను ఇప్పటికైనా గుర్తించి రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వ పథకాలలో కూడా పెద్దపీట వేయాలని ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కులగనన నివేదికను అసెంబ్లీలో ఆమోదించి తీర్మానం చేసి రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కూడా రిజర్వేషన్ ఆమోదించి కేంద్ర ప్రభుత్వంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన ప్రక్రియను ప్రారంభించడం హర్షనీయమని ఆ కుల గణన నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేస్తేనే బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు

## స్విమ్మింగ్ క్రీడాకారులను అభినందించిన

# వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ , ఫిబ్రవరి3 (నినాదం న్యూస్ ) :** పోలీస్ హెడ్ క్వార్టర్స్ హనుమకొండ లో 3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలలో పతకాలు సాధించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రీడాకారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఐ.పి.ఎస్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 28 జనవరి నుండి 01 ఫిబ్రవరి వరకు 3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2025 కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన స్విమ్మింగ్ 100 మీటర్స్ బటర్ ఫ్లై , 4ఐ100 మీటర్స్ ఫ్రీ స్టైల్ రిలే విభాగంలో కాంస్య పతకం (బ్రాంజ్ మెడల్) సాధించిన స్విమ్మింగ్ క్రీడాకారులు ఆర్.ఐ (ఎం.టి.ఓ) టీ.శ్రీధర్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గొర్రె శంకర్, పోలీస్ కానిస్టేబుల్స్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), రాపంగి వీరన్న, మహేష్ కర్ణాకర్, భీమగోని ప్రశాంత్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా (ఐపిఎస్) అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా (ఐపిఎస్), వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ జట్టు మేనేజర్ ఏ.సి.పి నాగయ్య, స్విమ్మింగ్ ఇంచార్జ్ ఆర్.ఐ (ఎం.టి.ఓ) టీ.శ్రీధర్, పోలీస్ ఉన్నతాధికారులు ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.



# లక్ష డప్పులు వేలాది గొంతులు ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొంటాం

- తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ఈనెల 7న రాష్ట్ర రాజధాని హైదరబాద్ లో జరగబోవు లక్షల డప్పులు వేలాది గొంతులు సాంస్కృతిక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసి, ఆదివాసి ఉప తెగలు తుడుం దెబ్బ నేతృత్వంలో ప్రత్యక్షంగా పాల్గొంటామని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం పసర చౌరస్తా లో కుమ్రం భీం విగ్రహం వద్ద తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత కృష్ణ సభాధ్యక్షతలో జరిగినకార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో అత్యంత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీ వర్గీకరించండని ఆదేశాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ల పేర్ల కాలయాపన చేస్తుందని అన్నారు. ప్రభుత్వ జాప్యంపై షెడ్యూలు కులాలలోని షెడ్యూలు తెగలలోని అణగారిన బిడ్డలకు అన్యాయం జరుగుతుందని ఈ విషయాన్ని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పోరాటాలకు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వాలు కమిషన్ల ప్రకారంగా వర్గీకరణ న్యాయ సమ్మతం తేల్చి చెప్పినప్పటికీ కాలయాపన, కల్లి బొల్లి మాటలతో కాలం వెళ్లదియాలని చూస్తుందని ఆయన అన్నారు. ఇలాంటి చౌక బారు వేషాలను ప్రభుత్వం మానుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్, తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రామణాల లక్ష్మయ్య, ఎమ్మార్పీఎస్ ఆదివాసి సంఘాల రాష్ట్ర సమన్వయ కర్త పుట్ట రవి మాదిగ, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బక శ్రావణ్ కుమార్, నాయక పోడ్ దెబ్బ ములుగు నియోజక వర్గ అధ్యక్షులు ఎర్నే ధనుంజయ్ నాయక పోడ్, తుడుం దెబ్బ అనుబంధ సంఘం ఆదివాసీ మహిళ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమురం లక్ష్మి కాంత, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఆదివాసి కో ఆర్డినేషన్ నాయకులు నెమలి నర్సయ్యమాదిగ, ములుగు జిల్లా ప్రజా సంఘాల జెఏసి అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకులు ఇరుగు పైడిమాదిగ, ఆదివాసీ మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ముర్రం ఈశ్వరమ్మ, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పూనెమ్ బాల కృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దుగ్గరపు వీరభద్రమ్ మాహుబాద్ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకట రత్నం మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాం మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పూల్లూరి కర్ణాకర్ మాదిగ తుడుం దెబ్బ జిల్లా ముఖ్య నాయకులు ఈక జగ్గారావు, పెండగట్ల బాలరాజు, వట్ట%శీ% తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీ అవార్డులో సత్తాచాటిన భారత సంతతి మహిళ




సంగీత రంగంలో ప్రతిష్ఠాత్మకంగా అందించే 67వ 'గ్రామీ అవార్డుల' ప్రదానోత్సవం అమెరికాలోని లాస్ఏంజిల్స్‌లో ఆదివారం అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకకు దిగ్గజ సంగీత దర్శకులతో పాటు సింగర్స్ హాజరై సందడి చేశారు. ఇక ఈ అవార్డు వేడుకలలో భారత సంతతికి చెందిన ఇండో-అమెరికన్ సింగర్, వ్యాపారవేత్త చంద్రికా టాండన్ అవార్డు అందుకుంది. చంద్రిక రూపొందించిన 'త్రివేణి' అనే ఆల్బమ్ బెస్ట్ న్యూ ఏజ్ యాంబియంట్ ఆర్ చాంట్ ఆల్బమ్‌గా అవార్డును దక్కించుకుంది. ఉత్తమ లాటిన్ పాప్ ఆల్బమ్‌కి గాను పాప్ సింగర్ షకీరా అవార్డును అందుకోగా.. ఉత్తమ డ్యాన్స్ పాప్ రికార్డింగ్ విభాగంలో చార్లీ అవార్డును దక్కించుకుంది. గ్రామీ అవార్డుల అందుకున్న వారి లిస్ట్ చూసుకుంటే..

# గోవా ఆత్మహత్య చేసుకున్న కబాలి నిర్మాత కేపీ చౌదరి



ప్రముఖ నిర్మాత కేపీ చౌదరి (కృష్ణప్రసాద్) ఆత్మహత్య చేసుకున్నారు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కేపీ చౌదరి గోవాలో బలవన్మరణానికి పాల్పడ్డారు. సోమవారం ఉదయం పోలీసులు వెళ్లి చూసేసరికి ఆయన నిర్జీవంగా కనిపించారు. దీంతో పోలీసులు ఆత్మహత్య కేసు నమోదు చేసుకున్నారు. కేపీ చౌదరి పూర్తి పేరు కృష్ణప్రసాద్ చౌదరి. 2016లో సినీ రంగంలోకి ప్రవేశించాడు. సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన కబాలి సినిమా తెలుగు వర్షన్‌కు ఆయన నిర్మాతగా వ్యవహరించారు. పలు తెలుగు, తమిళ సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశారు. సర్దార్ గబ్బర్ సింగ్, అర్జున్ సురవరం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు వంటి పలు సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశారు. అయితే నిర్మాతగా మారిన తర్వాత కేపీ చౌదరికి కలిసి రాకపోవడంతో గోవాలో ఓమ్ పబ్‌ను స్టార్ట్ చేశాడు. అక్కడ కూడా లాస్ రావడంతో తనకు ఉన్న పరిచయాలతో సెలబ్రెటీలకు డ్రగ్స్ విక్రయాలు చేయడం మొదలుపెట్టారని అప్పట్లో వార్తలు వచ్చాయి. హైదరాబాద్‌లోని వరలక్ష్మీ టిఫిన్స్ డ్రగ్స్ కేసులోనూ కేపీ చౌదరి నిందితుడిగా ఉన్నారు.

# ప్రళయ కాల రుద్రుడిగా ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు కుటుంబం నుంచి వస్తున్న ఈ మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ని ప్రకటించింది. ఈ మూవీ నుంచి ప్రభాస్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో రుద్రుడిగా ప్రభాస్ నటించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్ విడుదల చేసింది. ప్రళయ కాల రుద్రుడు.. త్రికాల మార్గదర్శకుడు, శివాజ్ఞ పరిపాలకుడు అంటూ ప్రభాస్ పోస్టర్‌ని పంచుకుంది. హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ అందుకుంది.




## ఇప్పుడు పోస్టర్‌తో బయట,

## త్వరలో పోస్టర్‌లో లోపట..

**ఆసక్తికరంగా మోనాలిసా పోస్టు**



మహా కుంభ మేళాలో వైరల్ అయిన పూసలమ్ముకునే 16 ఏళ్ల అమ్మాయి మోనాలిసా భోస్లే బాలీవుడ్ ఛాన్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. హిందీ సినిమా 'ది డైరీ ఆఫ్ మణిపూర్'తో తెరంగేట్రం చేసేందుకు సిద్ధమైంది. ఈ సినిమాలో నటించేందుకు మోనాలిసా నుంచి రచయిత, దర్శకుడు సనోజ్ మిశ్రా సంతకం కూడా తీసుకున్నారు. చిత్రీకరణ సైతం ఈ నెలలోనే ప్రారంభం కాబోతోంది. ఈ క్రమంలో తన సినీ ప్రయాణంపై మోనాలిసా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. థియేటర్ బయట అల్లు అర్జున్ పుష్ప-2 పోస్టర్ పక్కన నిలబడిన ఫొటోను మోనాలిసా ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఇప్పుడు పోస్టర్ బయట నిలబడ్డానని, త్వరలోనే పోస్టర్‌లో కనిపిస్తానంటూ తెలిపింది. 'ఈ రోజు పోస్టర్ బయట. రేపు పోస్టర్ లోపల. కాలచక్రం అంటే ఇదే. త్వరలోనే ముంబైలో కలుద్దాం. అల్లు అర్జున్ పుష్ప-2' అంటూ' ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు ఆమెకు ఆల్‌ది బెస్ట్ చెబుతూ కామెంట్స్ చేస్తున్నారు.

## నేను సినిమాల్లోకి రావటానికి

# కారణం ఆమె : నిధి అగర్వాల్


అందాల భామ నిధి అగర్వాల్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చిన ఈ చిన్నది ఇప్పుడు తెలుగులో క్రేజీ ఆఫర్స్ ఆ అందుకుంటుంది. యంగ్ హీరోలతో మొదలు పెట్టి ఇప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసే రేంజ్ కు ఎదిగింది ఈ వయ్యారి భామ. నాగ చైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.తొలి సినిమా ఫ్లాప్ అయినా కూడా ఈ అమ్మడు మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత అక్కినేని హీరో అఖిల్ సరసన సినిమా చేసింది. అఖిల్ నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేదు. వరుస ఫ్లాప్స్ పలకరిస్తున్న సమయంలోనే పూరి సినిమాలో ఛాన్స్ అందుకుంది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఈ సినిమా లో నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ వయ్యారి. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను కవ్వించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత క్రేజీ ఆఫర్స్ అందుకుంది. ఇక ఇప్పుడు ప్రభాస్ రాజా సాబ్, పవన్ కళ్యాణ్ హరిహరవీరమల్లు సినిమాలో నటిస్తుంది. ఈ రెండు సినిమాల షూటింగ్స్ శరవేగంగా జరుగుతున్నాయి. ఈ రెండు సినిమాల షూటింగ్స్ లో బిజీగా గడుపుతున్న ఈ అమ్మడు తాజాగా చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ బీగా మారాయి. నిధి అగర్వాల్ అంత ఈజీగా హీరోయిన్ అవ్వలేదు. ఎన్నో కష్టాలు భరించింది ఈ అమ్మడు. మొదటి సినిమా సమయంలో దాదాపు రెండేళ్లు సినిమా ఆఫీసుల చుట్టూ తిరిగిందట. తన కష్టాల గురించి ఓ ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె చూసి తాను కూడా సినిమాల్లోకి రావాలనుకున్నా.. ఆమెను ఇన్స్పిరేషన్‌గాతీసుకున్నా.. మొదట్లో ఇంట్లో ఒప్పుకోలేదు. ఆతర్వాత నన్ను ఎంకరేజ్ చేశారు. దాదాపు రెండేళ్ల పాటు ఆఫీసుల చుట్టూ తిరిగాను. ఆఫీసుల చుట్టూ తిప్పించుకొని ఆతర్వాత అవకాశం లేదు అంటూ పంపించేశారు. మైఖేల్ మున్నా సినిమా ఆడిషన్‌కి వెళ్తే దాదాపు 300 మందిలో అదృష్టం బాగుండి నేను సెలక్ట్ అయ్యాను. ఆ సినిమా చూసి నాకు నాగ చైతన్య 'సవ్యసాచి'లో చాన్స్ వచ్చింది అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.





# రూ. 300 కోట్ల క్లబ్‌లో చేరిన "సంక్రాంతికి వస్తున్నాం

విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అంతేగాకుండా తెలుగులో ఈ రికార్డు సాధించిన తొలి చిత్రంగా రికార్డు నమోదు చేసింది. మరోవైపు టాలీవుడ్ నుంచి సీనియర్ నటులలో రూ.300 కోట్ల క్లబ్‌లో ఎంటర్ అయిన నటుడిగా వెంకీ మామ రికార్డు సృష్టించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అంతర్జాతీయ స్థాయిలో టాప్ కంపెనీ సీఈఓ సత్య ఆకెళ్ల (అవసరాల శ్రీనివాస్)భారత్ పర్యటనకు వస్తారు. ఈ నేపథ్యంలో తమ రాష్ట్రానికి పెట్టుబడుల కోసం ఆయనను ముఖ్యమంత్రి (నరేశ్) తెలంగాణకు ఆహ్వానిస్తారు. పార్టీ ప్రెసిడెంట్ (వీటీవీ గణేశ్) స్పెషల్ పార్టీ అని సత్య ఆకెళ్లను తన ఫాంహౌస్‌ను తీసుకెళ్లడంతో కొందరు దుండగులు సత్య ఆకెళ్లను కిడ్నాప్ చేసి.. జైల్లో ఉన్న తమ అన్న పప్పా పాండేను విడుదల చేయాలని డిమాండ్ చేస్తారు. ఇక సత్య కిడ్నాప్ అంశం బయటకు వస్తే రాష్ట్ర పరువు పోతుందని భావించిన సీఎం మాజీ పోలీసాఫీసర్ ఐడీ రాజు (వెంకటేశ్)ని తేవాలనుకుంటాడు. అయితే నిజాయితీ గల ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన వైడీ రాజు రాజమండ్రిలో తన భార్య (ఐశ్వర్యరాజేశ్) పిల్లలతో హాయిగా గడుపుతుంటాడు. దీంతో రాజును తీసుకొచ్చేందుకు సత్యకు సెక్యూరిటీ ఇచ్చిన అతని మాజీ ప్రేయసి (మీనాక్షి చౌదరి) వెళ్తుంది. ఇంతకీ రెస్క్యూ ఆపరేషన్ చేసేందుకు వైడీ రాజు ఒప్పుకున్నాడా..? మీనాక్షి, రాజు విడిపోయేందుకు కారణాలేంటి.. ప్రేయసి వచ్చాక రాజు భార్య ఎలా మారింది.. సత్య ఆకెళ్లను కిడ్నాప్ నుంచి రాజు కాపాడాడా..? అన్నదే కథ.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741